సమావేశము – IV
వాల్యూం – I
నెం. 6

వెల : రూ. 80-00
20 డిసెంబర్, 2024
శుక్రవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. ప్రభుత్వ బిల్లు : ... 01

1. 2024, తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు
(2024 సం.పు ఎల్.ఎ. బిల్లు నెం. 12) – పరిశీలన మరియు ఆమోదం

2. వాయిదా ప్రతిపాదనలు ... 58

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె. వినోద్‌కుమార్
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఆర్. రమణయ్య
		శ్రీ సిహెచ్. నాగరాజు
		శ్రీ పి. వెంకటేశం
		శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్
		శ్రీ పి.వి. సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం – ఆరవ రోజు)

శుక్రవారం, డిసెంబర్ 20, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ టి. హరీశ్‌రావు:– (మైక్ లేకుండా) సార్, ఈ–కార్ రేసింగ్ మీద చర్చ పెట్టండి. మా adjournment motion allow చేయండి సార్. మీరు మంచి స్మార్ట్‌గా ఉన్నారు. ప్లీజ్ సార్. ఈ–కార్ రేసింగ్ మీద చర్చ పెట్టండి. క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేశారు. ఈ–కార్ రేసింగ్ మీద గంటసేపు మాట్లాడదాము, దయ ఉంచండి సార్. చర్చించడానికి మీకు ఎందుకు అంత భయం సార్.

మిస్టర్ స్పీకర్:– గవర్నమెంట్ బిల్లు ఉంది.

శ్రీ టి. హరీష్ రావు:– (మైక్ లేకుండా) గవర్నమెంట్ ఎందుకు భయపడాలి? రాత్రి 12 గంటల వరకు చర్చ పెడదాం.చర్చ పెట్టండి. మీకు నిజాయితీ ఉంటే, దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే చర్చ పెట్టండి.

(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:– (మైక్ లేకుండా) సీనియర్ శాసన సభ్యుడిపై సభ జరుగుతున్న సమయంలో కేసు పెట్టారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఒక్క మాట వినండి. శ్రీనివాస్ గారు ఒక్క నిమిషం. మీరు అడుగుతున్న విషయం ఒక వ్యక్తి సంబంధించినది. వినండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– (మైక్ లేకుండా) మీ సభ్యుడు సార్.....

మిస్టర్ స్పీకర్:– ప్రశాంత్ రెడ్డి గారూ, మీరు సీనియర్ శాసన సభ్యులు, ఈ విధంగా చేయకండి. నేను రాష్ట్రానికి సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టాక ఏదైనా ఉంటే మాట్లాడుదాము. నేను మిమ్మల్ని పిలుస్తాను మాట్లాడదాము. మినిస్టర్ గారు మాట్లాడండి.

(ఈ సందర్భంగా శ్రీ టి. హరీష్ రావు గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరగా, స్పీకర్ గారు మాట్లాడేందుకు అవకాశమివ్వడం జరిగింది.)

శ్రీ టి. హరీష్ రావు:– మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు స్పీకర్ సార్. మేము అంటున్నది ఒకటే. మొన్న మిమ్మల్ని కూడా మీ ఛాంబర్‌లో కలిసి ప్రభుత్వం ఈ–కార్ రేసింగ్ విషయంలో రకరకాల లీకులిస్తూ, మా నాయకులు కేటీఆర్ గారిని అప్రతిష్టపాలు చేయాలని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మేము ఏం అడుగుతున్నాము సార్. మేము ఎలాంటి తప్పు చేయలేదు. చట్ట ప్రకారంగా, పద్ధతి ప్రకారంగా ఈ రాష్ట్ర ప్రతిష్ట పెంచడానికి, ఆదాయం పెంచడానికి కేటీఆర్ గారు అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని మేము చెబుతున్నాము. సభలో మంచి చర్చ చేద్దాము. మేము తప్పు చేశామని అంటున్నారు కదా! ఏం తప్పు చేశామో సభలోని చర్చ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పండి. మేము తప్పు చేయలేదు. మేము ఈ రాష్ట్రం కోసం చేశామని మా నాయకుడు కేటీఆర్ గారు

గాని, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ విషయాలను ప్రజల ముందు పెడదామని అంటున్నాము. మేము ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మాకు స్పష్టమైన హామీ ఇస్తే మేము సహకరిస్తాము. ఈ బిల్లు తరువాత చర్చ పెడతారా, ఈ బిల్లు ముందు చర్చ పెడతారా? ప్రభుత్వం తరఫున రెవెన్యూ మినిస్టర్ గారు ఉన్నారు. వారు లేచి.., సార్ ఒక్క మంత్రి కూడా సభలో లేరు. శాసన సభ అంటే ఎంత గౌరవం ఉందో మీరే చూడండి. I don't want to go into that. మేము అనేది ఒక్కటే ఈ-కార్ రేసింగ్ విషయంలో అసెంబ్లీ నడిచేటప్పుడు ఒక ఎమ్మెల్యే గారిపై అక్రమ కేసు పెట్టారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, మీరు పెట్టింది అక్రమ కేసు కాకపోతే, వెంటనే సభలో ఇ-కార్ రేసింగ్‌పై చర్చ జరపాలని దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. సభ్యుడిపై కేసు పెట్టేటప్పుడు అసెంబ్లీ నడిచేటప్పుడు ఒక సభ్యుడిపై అక్రమ కేసు పెట్టినప్పుడు అది తప్పా, ఒప్పా అని కేటీఆర్ గారికి అవకాశమిస్తే, వారు మాట్లాడితే మీకు, ప్రభుత్వానికి, ఈ రాష్ట్ర ప్రజలకు కూడా ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది ముమ్మాటికీ అక్రమ కేసు అని తెలుపుతున్నాను. కేవలం కేటీఆర్ గారు 420 హామీలను ప్రశ్నిస్తున్నారు. కాబట్టి, లగచర్ల రైతుల గురించి ప్రశ్నిస్తున్నారు...., (మైక్ కట్ చేయడం జరిగింది.)

(అంతరాయం)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి(గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు మాట్లాడుతూ, సభలో ఒక్క మంత్రి కూడా లేరని అన్నారు. మంత్రిగా నేను ఉన్నాను. ఎవరూ లేరని అనటం అంటే, నేను ఒక మంత్రిగా వారికి కనపడుతున్నట్లు లేదు. ఇది దురదృష్టకరం, బాధాకరం. మీరు అనుమతిస్తే...

శ్రీ టి హరీష్‌రావు:- (మైక్ లేకుండా) సార్ ఈ-కార్ రేసింగ్‌పై చర్చ పెట్టండి. టీ బ్రేక్ ఇచ్చి పిలిపించండి సార్.

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టర్ గారిని రానివ్వండి. కొంత మంది మంత్రులు శాసన మండలిలో ఉన్నారు. మరికొంతమంది ఇక్కడ ఉన్నారు. నేను ఎల్.ఏ. మినిస్టర్ గారిని పిలిపిస్తాను. వారు వచ్చాక మీ ప్రశ్నకు సమాధానం ఇస్తారు. ముందు గవర్నమెంట్ బిల్లు ముఖ్యమైనది. బిల్లు పూర్తి అయ్యాక పిలిపిస్తాను. ఈ బిల్లు రాష్ట్రప్రజల శ్రేయస్సుకు సంబంధించినది. బిల్లు పూర్తి అయ్యాక స్పీకర్ ఛాంబర్‌కు పిలిపించి నేను మీతో మాట్లాడతాను. ఇప్పుడైతే బిల్లు కానివ్వండి. ఒక సభ్యుని గురించి రాష్ట్ర శ్రేయస్సును, సభా సమయాన్ని వృధా చేయడం పొరపాటు. హరీష్‌రావు గారూ, మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు. మంత్రి పదవీ చేశారు, ఎల్.ఏ. మినిస్టర్‌గా కూడా చేశారు. మినిస్టర్ లేనప్పుడు చేయడానికి వీలు ఉండదు.

10.10 ఉ. **శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి :-** అధ్యక్షా, హరీష్‌రావు గారు సీనియర్ శాసన సభ్యులు. గవర్నరు గారు అనుమతి ఇచ్చిన తరువాత, ఏసీబీ కేసును టేకప్ చేసిన తరువాత హౌస్‌లో చర్చించే అంశమే ఉత్పన్నం కాదు సార్. కానీ, హౌస్‌లో ఇష్యూను డైవర్ట్ చేయడానికి, పబ్లిక్‌లో ఒక కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయడానికి చేసే ప్రయత్నమే కానీ, ఇది చట్టబద్ధత కాదు. ఒకసారి గవర్నరు గారు అనుమతించిన తరువాత, కేసును ఏసీబీ టేకప్ చేసిన తరువాత ఆ అంశాన్ని శాసన సభలో చర్చించే అవకాశమే లేదని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులను నేను రిక్వెస్టు చేస్తున్నాను సార్. ఇది కరెక్ట్ కాదు,

MR. SPEAKER:- Government Bill.. Now I will take up Telangana Bhu Bharathi (Record of Rights in Land) Bill, 2024.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు 'ఫార్ములా ఈ-రేసు కేసు కక్షసాధింపు కేసు' 'ఈ-ఫార్ములా పై అసెంబ్లీలో వెంటనే చర్చించాలి' '420 హామీల అమలు చేయమంటే అక్రమ కేసులా' 'అక్రమ కేసుల పై వెంటనే చర్చ పెట్టాలి' అని వ్రాసివున్న ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు.)

Telangana Bhu Bharathi (Record of Rights in Land) Bill, 2024

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖామాత్యులు) :- అధ్యక్షా, ఏదైతే 18.12.2024 నాడు ఈ సభలో రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది రైతన్నలకి, భూములున్న రైతులకు ఒక భరోసా కల్పించడంలో భాగంగా, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వంలో ధరణి ద్వారా కానీ 2020 చట్టం ద్వారా కానీ ఏదైతే రైతులకు ఇబ్బంది కలిగిందో, ఏదైతే నష్టం కలిగిందో దాన్ని 2024 - భూ భారతి తెలంగాణ చట్టం ద్వారా సవరించే అంశాన్ని తమరి అనుమతితో ఈ నెల 18వ తేదీన ఇదే సభలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజు కొన్ని అంశాలు మీ ద్వారా ఈ సభలోని సభ్యులతో పాటు రాష్ట్రంలో ఉండే లక్షలాది మంది భూములున్న రైతులన్నలకు అభద్రతతో ఏదైతే ఉన్నారో వారికి భరోసా కల్పించే ఈ కొత్త చట్టాన్ని ఈ దేశానికే ఒక రోల్ మోడల్‌గా ఉండే చట్టాన్ని తేవడం జరిగింది. దానిలో మొన్న కొన్ని అంశాలు తమ ముందు ఉంచలేకపోయాను అధ్యక్షా.

نہیں چلے گا نہیں چلے گا، تانا شاہی نہیں چلے گا۔

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తున్నారు.)

ఈ దేశానికి కానీ, మన రాష్ట్రానికి కానీ సంబంధించి ఒకసారి గత చరిత్రని పరిశీలిస్తే భూమి కోసం భుక్తి కోసం వేలాది పీడిత రైతులు, కూలీలు పాల్గొన్న సాయుధ పోరాట చరిత్రలో చారిత్రాత్మక ఘట్టం అధ్యక్షా. అదే రకంగా ఈ ఘట్టానికి, ఈ ఉద్యమానికి ప్రధానమైన కారణం నిజాం కాలం నాటి భూ సమస్యలు, నిజాం సంస్థానంలోని ఉద్యోగులు, జాగిర్దారులు, దేశ్‌ముఖ్‌లు,దేశ్‌పాండేలు, భూస్వాములంతా అధికార దర్పంతో, ఆనాటి ప్రభుత్వం ఏదైతే అధికార దర్పంతో ధరణిని, 2020 చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దిందో అటువంటి చట్టం గతంలో నిజాం నవాబు కంటే ముందు కూడా అదే పద్ధతి ఉండేది అధ్యక్షా. అదే రకంగా ఈ ధరణి సమస్యలు పరిష్కరించలేకపోవడం, క్షేత్ర స్థాయిలో బాధితుల బాధలు అర్థం చేసుకోకపోవడం, ధరణిలో ఎలాంటి సమస్యలు కూడా లేవని బుకాయించడమనేది ఆనాటి ప్రభుత్వం మనం ప్రత్యక్షంగా చూశాము. తప్పు ఒకరిది, శిక్ష మరొకరిది. తప్పు చేసింది దొరవారు, శిక్ష అనుభవించింది మాత్రం అమాయక ప్రజలు అధ్యక్షా. తప్పు ఒకరిది, శిక్ష మరొకరిది అన్నట్లుగా అనాలోచితంగా రాత్రికి రాత్రి గడీల మధ్య చట్టం చేసి తప్పు చేసింది ఆ దొరవారు. కానీ శిక్ష అనుభవించింది మాత్రం గ్రామీణ ప్రాంతంలో ఉండే సామాన్య భూములున్న పేద రైతులు అధ్యక్షా. అదే రకంగా, వారు ఎలా ఇబ్బంది పడ్డారో ఈ వేదిక ద్వారా మీ పర్మిషన్‌తో ఒక ఉదాహరణ ద్వారా వివరిస్తాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం, లూఠీ రాజ్యం' అని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు)

సిద్ధిపేట జిల్లా, మిర్‌దొడ్డి మండల కేంద్రానికి చెందిన మద్దెల కృష్ణయ్య అనే 73 సంవత్సరాల దళిత రైతు ఇదే గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద 35 సంవత్సరాల క్రితం 1452 సర్వే నెంబర్‌లో 7 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ధరణి వచ్చిన తరువాత 35 సంవత్సరాల క్రితం కొన్న భూమి పొజిషన్‌లో ఎవరైతే ఉన్నారో ఈ ధరణి కారణంగా ఆ భూమిలో ఉన్న రికార్డులన్ని తారుమారయ్యాయి. ఆ కారణం చేత 22.1.2023 నాడు మద్దెల కృష్ణయ్య గారు 73 సంవత్సరాల వయసున్న దళిత రైతు ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు అధ్యక్షా. ఇటువంటి కృష్ణయ్య లాంటి వారు కొన్ని వేల మంది బాధితులు ఆనాటి చట్టం ద్వారా ప్రత్యక్షంగా నష్టం కలిగిందని తమరికి ఈ వేదిక ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం, లూఠీ రాజ్యం' అని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూనే ఉన్నారు.)

మన చిన్నప్పుడు చదువుకున్న పిట్ట కథను చెప్పాల్సిన అవసరం ఉంది అధ్యక్షా. రెండు పిల్లుల మధ్య రొట్టె కథ ఈ ధరణిలో ఉంది. రెండు పిల్లుల మధ్య రొట్టె కథ గ్రామీణ ప్రాంతాల్లో కథలు కథలుగా చెప్పుకుంటారు అధ్యక్షా. ఆ కథ ఏంటంటే ఒక రెండు రొట్టె ముక్కలు ఉంటాయి అధ్యక్షా. ఆ రొట్టె ముక్కలను ఆ పిల్లి ఒక ముక్క సైజ్ ఎక్కువుందని, ఇంకొక పిల్లి ఈ సైజ్ ఎక్కువుందని అంటే కోతి పంచాయితీ చేస్తుంది అధ్యక్షా. చివరికి రెండు పిల్లుల్ని కాదని ఆ రెండు రొట్టె ముక్కలని కథలో కోతి తిన్నట్లే ఈ ధరణి కాన్సెప్ట్‌ను పెట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉండే దళిత, గిరిజన, మైనారిటీ, బీసీల వేలాది ఎకరాల భూములను ఆనాటి పెద్దలు కోతి సామెత లాగానే తన్నుకుపోయారు అధ్యక్షా.

అదే రకంగా, ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో 2014 వ సంవత్సరానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, సంస్కరణలు రైతాంగానికే కాకుండా యావత్తు ప్రజానీకానికీ మేలు చేశాయని చెప్పడానికి గర్వపడుతున్నాను అధ్యక్షా. అదే నిబద్ధత, అదే ఆశ, అదే ఆశయాలతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ భూ భారతి- 2024 రెవెన్యూ చట్టం నిజమైన ప్రజల చట్టం. అక్షరాల భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇది చుట్టం అధ్యక్షా. అంతే కాదు దేశ చరిత్రని సరికొత్త సంస్కరణలతో లిఖించిన ముగ్గురు వ్యక్తుల గురించి ఇక్కడ చెప్పుకోవాలి అధ్యక్షా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం, లూఠీ రాజ్యం' అని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు.)

అదృష్టవశాత్తు ఈ సంస్కరణలన్నీ చేసింది తెలంగాణ బిడ్డలే కావడం మరొక విశేషం. భూ కమతాల చట్టం తెచ్చిన నాటి ముఖ్యమంత్రి తెలుగు ప్రధాని శ్రీ పి.వి నరసింహారావు గారు, కౌలు రైతులకు మేలు చేసే విధంగా కౌలు రక్షిత చట్టం తీసుకొచ్చిన నాటి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు, అదే విధంగా ...,

(బీఆర్ఎస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

(ఈ సందర్భంగా .. దళిత స్పీకర్‌ను అవమానించిన బీఆర్ఎస్ సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు)

MR. SPEAKER:- The House is adjourned for 15 minutes.

(Then, the House is adjourned at 10.20 AM for 15 minutes)

10.50 ఉ. **(సభ తిరిగి ఉదయం 10.58 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) చర్చకు అవకాశం ఇవ్వండి సార్.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు ఈ సభలో సీనియర్ సభ్యులు. మీరు చేస్తున్న తీరు మాత్రం ఈ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేదిగా ఉంది. మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే సభను తప్పుదోవ పట్టించే కార్యక్రమం అవుతుంది. ఈ బిల్లు చాలా ముఖ్యమైనది. ఇది ధరణికి సంబంధించి భూ భారతిగా మార్పు చేసే బిల్లు . రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర రైతులకు.. మీరు కూడా రైతులే కదా! నేను కూడా ఒక రైతునే కదా! మన గురించి పెట్టిన బిల్లును ఒక వ్యక్తి గురించి ఈవిధంగా చేయడం మంచిది కాదు. నేను నా చాంబర్‌కు పిలుస్తా అని చెప్పినా గానీ మీరు వినడం లేదంటే మీరు కావాలనే సభా సమయాన్ని వృధా చేస్తున్నరు. రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసే దిశగా మీరు ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి మీరు కూర్చోండి. ఈ బిల్లు పాసైన తరువాత నేను నా ఛాంబర్‌కు పిలుస్తాను, అప్పుడు మనం మాట్లాడి చేద్దాం.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు లేచి నిలబడి.. 420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే నాయకుల మీద అక్రమ కేసులా, ఈ-ఫార్ములా కేసు కక్ష సాధింపు, కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకుల మీద కేసులా అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినదించసాగారు.)

11.00 ఉ. **శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి** :- ఇంతకుముందు ఏదైతే సభలో జరిగిందో, అది చాలా బాధాకరం, దురదృష్టకరం అధ్యక్షా. ప్రధానంగా మీరు అధ్యక్ష స్థానంలో ఒక దళితుడిగా అక్కడ కూర్చొని ఉండంగానే ఒకపక్క సీనియర్ సభ్యులని చెప్పుకునే వారు మీమీదకు, ఇటు పక్కన ఒక మంచి చట్టాన్ని తయారు చేస్తున్న మామీదకి వచ్చి ఈ భూ భారతి-2024 చట్టం ఏదైతే ఉందో, ఈ చట్టాన్ని ఆమోదింప చేయకుండా ఏదైతే ప్రయత్నం చేస్తున్నారో, ఇది సమసమాజం సిగ్గుపడే విధంగా ఉంది, ఇది చాలా బాధాకరం.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యులు టి. హరీష్ రావు గారు '420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే నాయకుల మీద అక్రమ కేసులా' అనే ప్లకార్డు చేతిలో పట్టుకొని స్పీకర్ వైపు చూపిస్తూ పాలకపక్ష సభ్యుల సీట్ల వద్దకు వెళుతుండగా, వారిని సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు అడ్డుకొని ప్రతిపక్ష సభ్యుల సీట్ల వద్దకు తీసుకురావడం జరిగింది)

ఇటువంటి గూండాగిరి, ఇటువంటి దౌర్జన్యం, ఇటువంటి రౌడీయిజం ఈ సభలో జరగకుండా ఉండేవిధంగా మీరు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదేరకంగా వ్యక్తిగతంగా, రెవెన్యూ మంత్రిగా ఈ గడచిన సంవత్సరం నుంచి నా మనసులో ఒక పురుగు తొలుస్తోంది. ఇది నా మనసులో తొలిచే పురుగే కాదు. యావత్ తెలంగాణ రాష్ట్రంలో గుంట, రెండు గుంటలున్న పేద రైతుల మనసుల మైండ్‌లో తిరుగుతోంది. ఉదాహరణకి ఆనాడు 2020లో ఏదైతే చట్టం చేశారో....

("420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే నాయకుల మీద అక్రమ కేసులా" మరియు "ఈ-ఫార్ములా కేసు కక్ష సాధింపు" అని ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయడం జరిగింది)

ఏదైతె ధరణిని తీసుకువచ్చారో, ఆ ధరణిలో జరిగిన తప్పుల తడకలు ఆనాడు ఆ చట్టాన్ని తీసుకువచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి గారైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి తెలుసు. ప్రజలు ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదా వారికి ఇచ్చారు. నేను అనుకుంటూ ఉండేవాడిని, వారికి అపారమైన అనుభవం ఉంది. వారు ఎనభైవేల పుస్తకాలకు పైగా చదివారు. ఎప్పుడు చూసినా వారి టేబుల్ మీద ఇదిగో ఇలా పడాల రామిరెడ్డి గారి కోడ్ లా, ఏదైతే భూములకు సంబంధించిన కోడ్ వారి టేబుల్ మీద కనిపిస్తుంది అధ్యక్షా బ్లూ కలర్‌ది. ఆ కోడ్ కనిపించేది క్షుణ్ణంగా పరిశీలించి.....

('అక్రమ కేసులపై చర్చ పెట్టండి' 'అక్రమ కేసులా సిగ్గు సిగు' అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం జరిగింది)

ఆ ధరణినో, ఆ 2020 చట్టాన్నో తయారు చేస్తామని మేమందరం అనుకుంటూ ఉండేవాళ్లం. దురదృష్టవశాత్తు ఏ చట్టమైతే ఆనాడు 2020 చట్టాన్ని తయారు చేశారో ఆ చట్టానికి మూడు సంవత్సరాలకే వందేళ్లు నిండిపోయింది.

(ఈ-కార్ రేసింగ్‌పై వెంటనే చర్చ జరగాలని అంటూ బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం జరిగింది)

అంతకుముందు ఇందిరమ్మ రాజ్యంలో చేసిన చట్టం, 1971 చట్టం ఏదైతే ఉందో, అది 49 సంవత్సరాలు ప్రజలలో ఉంది. నూరేళ్లు ఉండాల్సిన చట్టం కేవలం స్వార్థపూరితంగా, వారి స్వార్థం కోసం తయారు చేసిన చట్టానికి 3 సంవత్సరాలకే నూరేళ్లు నిండటం చాలా బాధాకరం.

(ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం - లాఠీ రాజ్యం, లూటీ రాజ్యం అంటూ బిఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం జరిగింది)

ఈరోజు కూడా అనుకున్నాను. గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారు ఈ చట్టం గురించి పబ్లిక్ డొమైన్‌లో పెట్టినప్పుడు, అనేక ఫ్లాట్‌ఫామ్స్‌లో డిస్కస్ చేసినప్పుడు సుమారు ఏడు పేజీలకు సంబంధించిన అంశాలు అనుభవజ్ఞులని చెప్పుకునే హరీష్‌రావు గారు కూడా సూచనలు ఇవ్వడం జరిగింది. నిన్న ఈ బిల్లుని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తరువాత కూడా హరీష్‌రావు గారు అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. అంటే, ఇప్పటికీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఆ సీట్లో కూర్చొని.... నేను

మొదటిసారి శాసనసభ్యుడిని అధ్యక్షా. 2014 నుండి 2019 దాకా పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నాను. తరువాత వారి స్వంత పార్టీ, వారి జాగీరు పార్టీలో ఉన్న నాకు టికెట్ ఇవ్వలేదు. వారి పార్టీ కాబట్టి, వారి ఇష్టం.

('నహీ చెలేగా నహీ చెలేగా తానాషాహీ నహీ చెలేగా'.... 'నహీ చెలేగా నహీ చెలేగా తానాషాహీ నహీ చెలేగా'....... 'నహీ చెలేగా నహీ చెలేగా తానాషాహీ నహీ చెలేగా'... అంటూ బిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయడం జరిగింది)

ప్రజల దీవెనలతో, ప్రజల ఆశీస్సులతో ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల దయతో, మా నాయకుడు రాహుల్ గాంధీ గారి దయతో ఈనాడు ఈ స్థానంలో ఉండి ఒక మంచి చట్టం, దేశానికి ఒక రోల్‌మోడల్ అయిన ఈ భూ భారతి చట్టాన్ని సభలో ప్రవేశపెట్టినప్పుడు ఆ మాజీ ముఖ్యమంత్రి వర్యులు ఆ సీట్లో కూర్చొని ఆ 80వేల పుస్తకాలు చదివిన జ్ఞానాన్ని నాకు చెబుతారేమో, సూచనలిస్తారేమో అనుకొని, ఆ సూచనలన్నింటినీ తప్పకుండా మంచివి ఉంటే ఈ చట్టంలో పెట్టాలని ఆశపడ్డాను. కానీ, ఏ కారణం చేత సభకు రావడం లేదో నాకు తెలియదు. నాకు తెలిసి ఈ గడచిన సంవత్సరంలో బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు సభకి వారు కొన్ని నిమిషాలు వచ్చిపోయారు. ఎప్పుడైనా సభ జరిగేటప్పుడు సభలో ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన శాసనసభ్యులు ఎందుకు మాట్లాడుతారని అంటే, ఆ నియోజకవర్గానికి సంబంధించిన అనేక అంశాలను శాసనసభలో నేను ప్రస్తావించానని ప్రజల దృష్టికి తీసుకురావడానికి, ప్రజల పక్షాన పోరాటం చేయడం కోసం, ఆ సమస్యలను పరిష్కరించుకోవడం కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తారు.

కానీ, ఆ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు అసెంబ్లీలోకి రారు. ఈరోజు ఉదయం ఒక సంఘటన జరిగింది. పొద్దున్నే బార్బర్ నా ఇంటికి వచ్చారు. బార్బర్ ప్రశాంతంగా నా కటింగ్, ఇతరత్రా చేసే సందర్భంలో ఆనంద్ అనే పేరు గల బార్బర్ నాతో మాట్లాడుతూ, సార్, ఈరోజైనా ప్రధాన ప్రతిపక్ష నాయకులు సభకు వస్తారా? మీరు ఏదైతే అమూల్యమైన భూ భారతి బిల్ పెడుతున్నారో, ఆ బిల్లులో ఆ నాయకులు ఏమైనా మంచి సూచనలు ఇస్తారా? అని నన్ను అడగడం జరిగింది.

(బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులు... 'మీకు దమ్ముందా–చర్చ పెట్టండి' అంటూ నినాదాలు చేశారు)

అంటే, వారిని అభిమానించే వాళ్లు వందల్లోనో, పదుల్లోనో, వేలల్లోనో ఈ రాష్ట్రంలో ఉంటారు. ఈ రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఆనాటి ముఖ్యమంత్రి గారు సభకు రాకపోవడం సభను అవమానించినట్లా? లేదంటే తెలంగాణ ప్రజలను అవమానించినట్లా? ఈ దౌర్భాగ్యమైన పరిస్థితి ఏందో ఒకసారి ఆలోచించాలని యావత్ తెలంగాణ రాష్ట్రప్రజలను కోరుకుంటున్నాను.

('కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకుల మీద కేసులా' అని బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు వెల్‌లోనుండి ప్రదర్శించడం జరిగింది)

ధరణితో నష్టపోయి, ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకి ఒక వరము లాగా ఇందిరమ్మ రాజ్యంలో ఈ భూ భారతి బిల్లును ప్రవేశపెడుతుంటే, ఒక దొరకోసం, ఒక దొర మీద వారు చేసిన తప్పుల్ని విచారించే దాంట్లో భాగంగా కేసులు పెడితే ఆ కేసుల గురించి ఇక్కడ చర్చించాలని పట్టుపట్టడం చాలా దురదృష్టకరం. అదేమైనా దేశానికి సంబంధించిన అంశమా? రాష్ట్రానికి సంబంధించిన అంశమా? చివరికి ఒక నియోజకవర్గానికి సంబంధించిన అంశమా? ఈ సభలో చర్చించాల్సినంత అవసరం ఉందా? అని మీద్వారా ఆ సభ్యులని ప్రశ్నిస్తున్నాను.

ఇప్పటికైనా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఈ సభకు ఎవరైతే ఉన్నారో, వారు ఈ సభకు వస్తారని, యావత్ తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ అమూల్యమైన బిల్లు, వెరీ వెరీ ఇంపార్టెంట్ అయిన బిల్లు, ఈ భూ భారతి బిల్లులో పాలు పంచుకుంటారని, మంచి సూచనలు ఇస్తారని ఎదురుచూశాం. కానీ, వారు ఇక్కడకు రాకపోవడం దురదృష్టకరం. ఉన్నవాళ్లు ఈరకంగా గొడవలు చేయడం బాధాకరం.

ఈ తెలంగాణ ప్రజలు రెండుసార్లు కర్రు కాల్చి వారికి బుద్ధి చెబితే ఇంకా ఇంగిత జ్ఞానం లేకుండా, ఆలోచన లేకుండా చేసిన తప్పులు సరిదిద్దుకోకుండా మంచి చట్టాలు తెస్తుంటే మద్దతు తెలపకుండా వక్రబుద్ధితో, కుక్కతోక వంకరలా ఇంకా పాత తరహాలోనే ఏవైతే వారు ఈ కార్యక్రమాలు చేస్తున్నారో వాటిని తెలంగాణ ప్రజలు హర్షించరు. అందుట్లో ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ఈ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మీ ఈ చిల్లర వేశాలు క్షమించరని ఈ వేదిక ద్వారా తమరికి తెలుపుతూ నేను ముగిస్తున్నాను.

11.10 ఉ. (ఆ సమయంలో వారి స్థానాల ముందున్నటువంటి ప్రదేశంలో నిలబడి ఉన్నటువంటి ప్రతిపక్ష సభ్యులు ‘420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే నాయకుల మీద అక్రమ కేసులా’; “ఈ-ఫార్ములా కేసు కక్ష సాధింపు’; ‘కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకుల మీద కేసులా” అని ముద్రించి ఉన్న ప్లకార్డులను చేతిలో పట్టుకుని, పలు రకాలైన నినాదాలను బిగ్గరగా చేస్తూండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్:- బీఆర్ఎస్ పార్టీ నుండి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ..., పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ... పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ... పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ... మాట్లాడండి. ఇది మంచి బిల్లు. ఇది మంచి బిల్లు. అందరికీ ఉపయోగపడే బిల్లు ఇది. రైతులకు ఉపయోగపడే బిల్లు ఇది. ప్రజలకు ఉపయోగపడే బిల్లు ఇది. మీ సీట్లోకి వెళ్ళండి, మాట్లాడండి. అంటే, మీకు ఈ బిల్లు అంటే ఇష్టం లేదా? రైతులకు సహాయం చేయడం మీకు ఇష్టం లేదా? ప్లీజ్... మాట్లాడండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ‘ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం లూటీ రాజ్యం’, ‘అక్రమ కేసులపై చర్చ పెట్టండి’ వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

ఏ. మహేశ్వర్ రెడ్డి గారూ..., ఏ. మహేశ్వర్ రెడ్డి గారూ...

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, దయచేసి... ఆర్డర్‌లో పెట్టండి సార్..

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిష్టరు గారూ...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ‘ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం లూటీ రాజ్యం’, ‘అక్రమ కేసులపై చర్చ పెట్టండి’ వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు:- అధ్యక్షా, నేను బీఆర్ఎస్‌కు సంబంధించిన గౌరవ శాసన సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. ఇంతకు ముందు మా రెవిన్యూ మినిష్టరు గారు అప్పీల్ చేయడం జరిగింది. ‘భూ భారతి’కి సంబంధించిన బిల్లు, ఇది చాలా సంవత్సరాల నుంచి కూడా.... అనేక మంది సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మా ప్రభుత్వం ‘భూ భారతి’ రెవిన్యూ చట్టాన్ని తీసుకొస్తున్న సందర్భంలో మంచి సూచనలివ్వడానికి అవకాశమున్నది. దాన్ని కూడా మేము వినియోగించుము, ప్రజలకు సంబంధించిన సంక్షేమం మాకు అవసరం లేదు అనే పద్ధతిలో వారు అరుస్తున్న క్రమంలో నేను వారిని అడుగుతున్నాను అధ్యక్షా... నేను బీఆర్ఎస్‌కు సంబంధించిన హరీష్‌రావు గారిని అడుగుతున్నాను. మిమ్మల్ని బిజినెస్ అడ్వైజరీ కమిటీకి పిలిచినప్పుడు, 9 అంశాలను మీ ముందు పెట్టడం జరిగింది. హరీష్ రావుగారు, ప్రశాంత్ రెడ్డి గారు ఇద్దరూ వచ్చి ఈ 9 అంశాలపై చర్చ జరగాలని చెప్పారు. ఈ విషయం మాట్లాడారా? ఈ చట్టం గురించి వాళ్ళు మాట్లాడారా? అధ్యక్షా. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలని అమలు చేసే ప్రయత్నంలో మీరు అందరినీ కూడా సమన్వయపరచి...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ‘ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం లూటీ రాజ్యం’, ‘నహీ చెలేగా నహీ చెలేగా తానాషాహీ నహీ చెలేగా’ వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

ఈరోజు లీడర్ ఆఫ్ ది హౌస్ మీ ముందు పెట్టడం జరిగింది. దయచేసి, నేను ఇప్పటికీ కూడా కోరుతున్నాను. కొద్దిగా అయినా చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్ర ప్రజలకు సంబంధించి,

రెవిన్యూ అంశాలకు సంబంధించి, వారు ధరణి పెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు సంబంధించిన అనేక అంశాలలో అనేక ఇష్యూస్ వచ్చిన తరుణంలో మా శ్రీనివాస రెడ్డి గారు, మా అధికారులు చాలా కసరత్తు చేయడం జరిగింది. చాలా కసరత్తు చేసి చాలా మందితో సంప్రదింపులు చేసి, ఈరోజు సభ్యుల అభిప్రాయం కూడా తెలుసుకునే ప్రయత్నంలో....

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'అక్రమ కేసులు సిగ్గు సిగ్గు' వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

మేము భేషజాలకు పోకుండా, బీఆర్ఎస్‌కు సంబంధించిన శాసనసభ్యులు చేసిన సూచనలను కూడా అమలు చేయాలనే ప్రయత్నంలో, వారు సమయమడిగితే, రెవిన్యూ మంత్రిగారు బిల్లు పెట్టగానే, హరీశ్‌రావు గారుగానీ, పెద్దలు అక్బరుద్దీన్ ఓవైసీగారు గానీ... సమయం లేదు, సమయం కావాలనడిగారు. సమయమడిగినప్పుడు, మా రెవిన్యూ మంత్రిగారు శ్రీనివాస రెడ్డిగారు ఏం చెప్పారు? సమయమిద్దాం, ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. సమయమిద్దాం. వారి ఆలోచనలు కూడా తీసుకుందాం. భేషజాలకు పోము, వాళ్ళు మంచి ఆలోచనలు చెప్తే వాటిని బిల్లులో కూడా పెడతామని చెప్పారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'అక్రమ కేసులు సిగ్గు సిగ్గు' వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

ఇదేంటి అధ్యక్షా, కావాలనే ఇబ్బంది పెట్టే ప్రయత్నం. ఈరోజున ఏమి జరుగుతోంది? అందరూ కూడా సీనియర్ శాసనసభ్యులు, చాలామంది ఉన్నారు. కేవలం ఆపుజేసే ప్రయత్నమే కాదు...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఓ......' అంటూ అందరూ కలిసి బిగ్గరగా అరుస్తూండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

అధ్యక్షా, 9 బిఏసి అంశాలున్నాయి. 9 బిఏసి అంశాల విషయంలో ఏ ఒక్క విషయంలో కూడా... మొన్న వారు చెప్పగానే, వారు చెప్పిన ప్రధానమైన అంశం 'ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికసదుపాయాల కల్పన' విషయంలో ఈరోజు బీఆర్ఎస్ వారిచ్చిన అంశాన్నే మీరు సభలో చర్చించడానికి అనుమతివ్వడం జరిగింది. అనుమతివ్వడంతో వారి సబ్జెక్టుపైన చర్చించడం జరిగింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్రమైన అంతరాయం)

ఏదో మాటవరుసకు వాళ్ళేదో బిఏసిలో ఇవ్వడం జరిగింది గానీ, వీటన్నింటి విషయంలో వాళ్ళ దగ్గర సరుకు లేదు. అందుకోసమే ఈరోజు కొత్త ప్రస్తావన తీసుకొచ్చి, సభను ప్రక్కదారి పట్టించి సభను ఏవిధంగానైనా అడ్డుకోవాలనే ప్రయత్నంలో ఉన్నారు. దయచేసి 'భూ భారతి'కి సంబంధించిన విషయంలో చాలా కసరత్తు చేసిన తరువాత...,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్రమైన అంతరాయం)

ప్రజలకు ఉపయోగపడే ఒక ప్రధానమైన బిల్లు, అధ్యక్షా ఇది. దానికి సహకరించమని మరొక్కసారి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– గౌరవనీయులైన హరీష్‌రావుగారూ, ఇంతకుముందు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ, గవర్నరు గారు పర్మిషన్ ఇచ్చినంక, ఏసీబి కేసు అయిన తరువాత హౌస్‌లో చర్చించడానికి వీలు లేదని చెప్పినంక కూడా మీరు ఈ విధంగా చేసుడు అన్యాయం. దయచేసి మీ సీట్లలో మీరు కూర్చొని, ఈ చట్టానికి మద్దతు తెలపండి. మీరూ మాట్లాడండి. దయచేసి, ప్రభుత్వానికి సూచనలియ్యండి. ప్లీజ్...మహేశ్వర్ రెడ్డి గారూ...

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్):– సర్, దయచేసి ఆర్డర్‌లో పెట్టండి సార్. వాళ్ళ అరుపులకు నేను కన్‌ఫ్యూజ్ అవుతున్నాను సార్. కొంచెం ఆర్డర్‌లో పెట్టండి, చర్యలు తీసుకోండి సార్.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఓ......' అంటూ అందరూ కలిసి బిగ్గరగా అరుస్తూండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

సార్, ఇలా ఉంటే మాట్లాడడం కష్టంగా ఉంది సార్.

అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ధరణి పోర్టల్‌లో జరిగినటువంటి అవకతవకలు, అక్రమాలను 'భూ భారతి' చట్టం పూర్తిగా సవరిస్తుందా, లేదా? అనే అనుమానాలున్నాయి.

ఎందుకంటే, ధరణి పోర్టల్ తీసుకొచ్చి, భారత దేశంలోనే అతి పెద్ద కుంభకోణంగా అభివర్ణించినటువంటి ధరణి వల్ల కోట్లాది మంది నష్టపోవడం వల్ల ఈరోజు టీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రధానకారణమైనటువంటి ధరణి పోర్టల్ వల్ల, ఈరోజు వారు ఓడిపోవడం జరిగింది. నేను ఒక్కటే తెలియజేస్తున్నాను. దీనిలో ఎన్నో కుంభకోణాలున్నాయని మొన్ననే గౌరవ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు కూడా చెప్పారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'బడే భాయ్ ఛోటే భాయ్ ఏక్ హోగయా' వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

దాదాపు రూ.2 లక్షల 50 వేల కోట్ల రూపాయల కుంభకోణమని, ఈ కుంభకోణంలో టీఆర్ఎస్ నేతలంతా భాగస్వాములని భట్టి విక్రమార్కగారు చెప్పారు. మేము ఒక్కటే అడుగుతున్నాం. భారతదేశంలోనే అతి పెద్ద కుంభకోణమని అభివర్ణించినటువంటి ఈ ధరణి పోర్టల్‌ని, దీనిలో జరిగిన అవకతవకల మీద ఎందుకు సీబీఐ ఎంక్వైరీకి ఇవ్వడం లేదో గౌరవ మంత్రి శ్రీనివాసరెడ్డి గారు చెప్పవలసిన అవసరం ఉన్నది. అంతేగాదు, మీరు ఈ "భూ భారతి" చట్టాన్ని తీసుకురావడం వల్ల లబ్ధికన్నా, మీరు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని ఎందుకని తీసుకురావడంలేదో సభకు తెలియజేయాలి. భారతదేశంలోని ఎన్నో రాష్ట్రాలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కొరకు కసరత్తు చేస్తున్న తరుణంలో మీరు 'భూ భారతి' అని కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ 'భూ భారతి'ని కేవలం భూ హారతి కోసమా? లేదా నిజంగా దేని కోసం తీసుకువస్తున్నారో తెలియజేయవలసిన అవసరమున్నది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'కంచెలు లేని పాలనన్నారు అసెంబ్లీలో కంచెలొచ్చాయి' వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒకవేళ తీసుకువచ్చినట్లైతే, యజమాని చాలా స్వేచ్ఛగా, తమ ఆస్తులు కాపాడుకోవడానికి ప్రభుత్వమే గ్యారెంటీగా ఉంటుంది కాబట్టి, ఒక్కసారి ఆ యాక్టు ద్వారా వారికి టైటిల్ వచ్చినట్లైతే, ఆ టైటిల్ ద్వారా వారు పూర్తి స్వేచ్ఛగా ఉండొచ్చు, ఎందుకంటే వారికి ప్రభుత్వమే గ్యారెంటీగా ఉంటుంది కాబట్టి, అలాంటి యాక్ట్‌మీద కసరత్తు చేస్తే బాగుండేదని మేము భావిస్తున్నాం.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఓ..ఓ..ఓ..' అంటూ అందరూ కలిసి బిగ్గరగా అరుస్తూండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

అధ్యక్షా, భూదార్...., అనుభవదారు అనే కాలమ్‌లో రైతులను మళ్ళీ మీరు చేరుస్తామని చెప్పడంతో రైతుల్లో కొత్త ఆందోళన కలుగుతోంది. దేనికోసమని మీరు ఈరోజు మళ్ళీ ఇలాంటి కాలమ్స్ పెట్టి కన్ఫ్యూజ్ చేస్తున్నారు? దానిబదులు, ఏ రకంగా ఈ సమస్యను పరిష్కారం చేసి, దానికన్నా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకురావడం వలన, ప్రభుత్వమే గ్యారెంటీ ఉండే అలాంటి యాక్ట్ తీసుకువస్తే బాగుండేది. మీరు దీనిలో తీసుకొస్తున్నటువటి యాక్ట్ వలన రైతుల్లో ఆందోళన ఏర్పడేటువంటి అవకాశముంది. కాబట్టి, దానిమీద ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'కంచెలు లేని పాలనన్నారు అసెంబ్లీలో కంచెలొచ్చాయి', 'అసెంబ్లీలో కంచెలా షేమ్ షేమ్' వంటి పలు నినాదాలను పదే పదే బిగ్గరగా చేస్తుండడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

అదేకాదు, అధ్యక్షా. ధరణి పార్ట్-బి లో పెండింగులో పెట్టినటువంటి భూముల సంఖ్య దాదాపు 18 లక్షల 45 వేల ఎకరాలని మొన్ననే మీరు వేసినటువంటి సబ్‌కమిటీ ఒక రిపోర్టునిచ్చింది. ఆ నివేదికలో చాలా స్పష్టంగా వివిధ

కారణాలతో 13 లక్షల 33 వేల ఎకరాల భూమిని పార్ట్-బిలో పెట్టినట్టు, ఏ కారణం లేకుండా 5 లక్షల 7 వేల ఎకరాల భూమిని పెండింగులో పెట్టారని పేర్కొన్నారు. అంటే దాదాపుగా 18 లక్షల 45 వేల ఎకరాలు పార్ట్-బి లో పెట్టి, దానిలో పెట్టినటువంటి భూముల్లో భూదాన్ భూములు ఉన్నాయి, వక్ఫ్ బోర్డు భూములున్నాయి, దేవాదాయ భూములున్నాయి, అటవీ భూములున్నాయి, అంతర్ రాష్ట్ర వివాదాలు, మరెన్నో ఇతర వివాదాలున్న భూములు కూడా దానిలో ఉన్నాయి.

11.20 ఉ. (వెల్ వద్ద నిలుచుని పలు సందర్భాలలో 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం... ఆకలి రాజ్యం, దొంగల రాజ్యం', 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం ... లాఠీ రాజ్యం, లూఠీ రాజ్యం', 'అక్రమ కేసులపై ... చర్చ పెట్టాలి' అంటూ బీఆర్ఎస్ సభ్యులు పలు నినాదాలు పలుకుతూ సభకు తీవ్ర అంతరాయం కలిగించారు)

ఎన్నో వివాదాలున్నటువంటి భూములు దానిలో ఉన్నాయి. ముఖ్యంగా రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో అత్యధికంగా ఈ భూములున్నాయి కాబట్టి, ఎంతో విలువైన భూమి కాబట్టి వాటికి ఏ విధమైన పరిష్కారమిస్తారు? ఎప్పటి లోపల పరిష్కారం చేస్తారో తెలియజేయాల్సిన అవసరమున్నది అధ్యక్షా. లక్షల కోట్ల రూపాయల స్కాం అని చెప్పి మంత్రులంటున్నారు, ఉప ముఖ్యమంత్రిగారంటున్నారు. మరి ఏడాది దాటినా కూడా విచారణ ఎందుకు చేయట్లేదో తెలియజేయాల్సిన అవసరమున్నది. సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైనట్లుగా, భూముల మొత్తం విలువ రెండున్నర లక్షల కోట్లని చెప్పి ఈ ప్రభుత్వ ఖజానాకి గండి పడిందని, నష్టం జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు మొన్ననే మాట్లాడారు.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగుతోంది)

మరి రెండు వేల ఎకరాలు తమ బినామీ పేర్లతో మార్చుకున్నారని జీ.ఓ.59 ముసుగులో బీఆర్ఎస్ పాలకులు వందల కోట్ల విలువైన భూములు మింగేశారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగారు మాట్లాడిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగుతోంది)

మిస్టర్ స్పీకర్:- బీఆర్ఎస్ నాయకులు దయచేసి మీరు మీ సీట్లలో కూర్చోండి. ఇది ప్రభుత్వ బిల్లు. రైతులకు సంబంధించింది, ప్రజలకు సంబంధించింది, ఎన్నో ఏండ్ల నుంచి చాలా ఇబ్బందులు పడ్డ పరిస్థితి మీకు తెలుసు, మాకు తెలుసు. మళ్ళీ ఒక్కసారి మీకు అపీల్ చేస్తున్నాను.

(మైక్ ఇవ్వండంటూ సభ్యులు హరీష్ రావుగారు స్పీకర్‌గారిని కోరారు)

నేనిచ్చినప్పుడు మీరు మాట్లాడలేదు. మళ్ళీ సీరియల్‌లో వచ్చినప్పుడిస్తాను. మీరు కూర్చోండి.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- డిసెంబరు 6వ తేదీన గౌరవ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగారు మాట్లాడుతూ వందల కోట్ల విలువైనటువంటి భూములు మింగేసారన్నారు. ధరణి ముసుగులో జరిగినటువంటి భూ అక్రమాలన్నీ బయటపెడతామని, దాని వెనుక ఎంత పెద్దవాళ్ళున్నా వదిలే ప్రసక్తే లేదని ఇప్పటికే పలు సందర్భాల్లో మంత్రి శ్రీనివాస్ రెడ్డిగారన్నారు. మరి వేల ఎకరాలు అక్రమమైనటువంటి భూములు, లక్షల కోట్ల రూపాయల స్కాం, బడాబాబుల హస్తం, సీబీఐకి ఎందుకని విచారణకు ఇవ్వడం లేదో, ఒక్కసారి తెలియజేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే, ధరణి వచ్చాక భూములు ఎన్ని వేల ఎకరాలు ప్రైవేటు చేతులలోకి పోయాయో, ఆ అంశాల మీద జిల్లా కలెక్టరుగారికి ఇది వరకే నివేదికలు వచ్చాయి. బినామీల పేరుతో పెద్ద యెత్తున భూములు చేతులు మారుతున్నట్లు గుర్తించినప్పటికీ అందుకు బాధ్యులైనటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఎందుకు ప్రభుత్వం ఉపేక్షిస్తున్నది? ఆరోపణలనుబట్టి చూస్తే ధరణి ముసుగులో జరిగిన అక్రమాలు, భూ దందా భారతదేశంలోనే అతి పెద్ద ల్యాండ్ స్కాంలా అనిపిస్తా ఉంది. ఇంత పెద్ద స్కాంపై విచారణ

జరిపించకుండా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు ఉపేక్షిస్తున్నది? దాని వెనుక మతలబేమున్నది? బ్లాక్ మెయిలింగ్ సెటిల్‌మెంట్లేనా లేక ఇంకేమైనా ఉన్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:– దయచేసి అందరూ కూర్చోండి. హౌస్‌కు వ్యతిరేకంగా ప్రవర్తించవద్దు. కౌశిక్ రెడ్డిగారూ..ప్లీజ్...

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:– ఈ భూ ఆక్రమణ నిగ్గు తేల్చడానికి సిబిఐ విచారణ నిర్వహించకుంటే ఎప్పటి లోగా న్యాయ విచారణ పెడుతారు? స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీంని మీరెప్పటిలోపు అపాయింట్ చేస్తారో తెలియజేయాల్సిన అవసరముంది. మొన్ననే ముఖ్యమంత్రిగారు ORR అంశంలో అప్పటికప్పుడు SIT కి విచారణకిచ్చినట్లుగా దీనిమీద ఎందుకు విచారణ జరిగిపించడం లేదో తెలియజేయాల్సిన అవసరముంది.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

మొన్న మా పిల్లలు ఏదో సినిమా పెడితే చూశాం అధ్యక్షా. అదేదో లక్కీ భాస్కర్ అనే సినిమాంట. సినిమాలో హీరోకి ఒక సందేహం వచ్చింది. ఈలోపు ఎవరో అవసరానికి అతణ్ణి కలవడానికి వచ్చారు. ఆయనకు ఇష్టం లేక దాన్ని తన ఆఫీసర్‌కి చెబుతామనే లోపల ఆయన కొడుకుని తీసుకొని తల్లి వచ్చింది. మనోడు చాక్లెట్ ఏదో దొంగతనం చేసిండు, పక్కోడి బ్యాగులో నుంచి తీసుకుని తింటున్నాడు. ఎందుకురా సగం చాక్లెట్ తీసుకున్నావు? టీచర్‌కి చెబుతా అని అంటే..టీచర్‌కి చెబితే నాకేమొస్తుంది, ఆ చాక్లెట్ మొత్తం ఆ పిల్లవాడికి ఇప్పిస్తది, అదే మేమిద్దరం కాంప్రమైజ్ అయ్యాం కాబట్టి నాకు సగం చాక్లెట్ వచ్చిందని చెబుతాడు కొడుకు. అదే మాదిరిగా మీ ఆలోచన ఏమున్నదో ప్రజలకు చెప్పాల్సిన అవసరమున్నది. ఈ రకమైన సెటిల్మెంట్ల కోసమేమైనా ఆలోచన చేస్తున్నారా? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, దానిలో జరిగిన అవకతవకల మీద మీకు న్యాయ విచారణ జరిపించాలంటే, మీరు న్యాయ విచారణ జరిపిస్తారా, లేని పక్షంలో సీబీఐకి ఇస్తారా, SIT వేస్తారా? ఏ రకమైన నిజనిర్ధారణ చేస్తారో ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తా ఉన్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

అంతేకాదు, భూ భారతి చట్టం ద్వారా ధరణి తప్పిదాల దిద్దుబాటు ఎప్పటి లోపు చేస్తారో చెప్పాలి. మీరే చెబుతా ఉన్నారు. ఇన్ని లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందన్నారు కదా? దాని వివరాలు ఎక్కడైనా బయట పెట్టినారా? 20 లక్షల మంది రైతులకు అన్యాయం జరిగిందని చెప్పినటువంటి మంత్రిగారు 20 లక్షల మంది రైతులెవరు, వారి జాబితా ఎందుకు బయటపెట్టలేదు? ఇన్ని లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయితే, వాటి వివరాలు ఎందుకు ఈ వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ధరణి వల్ల నష్టపోయిన రైతుల వివరాలు, వారు ఏడాది కాలం జరిగినా దాని మీద న్యాయ విచారణ జరుపలేదు, దాని వివరాలు బయట పెట్టలేదంటే దీని వెనుక ఉన్న మతలబు ఏంది అధ్యక్షా? అంతేకాదు, సమగ్ర భుకుమతాల సర్వే ఆధారంగా భూ హక్కులు కోల్పోయిన అందరికీ న్యాయం చేస్తామని ఇప్పటి వరకు ఎంతమందికి న్యాయం చేశారు? మీరిచ్చినటువంటి మ్యానిఫెస్టోలో పెట్టిన అంశం కానీ, అనేక అంశాల్లో మాట్లాడిన సందర్భంలో కానీ, ఏదీ కూడా అటెండ్ చేయకుండా, కేవలం ఈ రకంగా పేర్లు మార్చి మీరు చేస్తున్న మతలబు ఏంది, దీని వల్ల రైతులకు జరుగుతున్న న్యాయం ఏందో తెలియజేయాల్సిన అవసరమున్నది. Land Commission, Land Tribunal ఎప్పటి లోపల ఏర్పాటు చేస్తారో చెప్పడం లేదు. నివేదిక జాబితాలో చెప్పిన పట్టా భూముల తొలగింపు జరగకపోవడంతో రైతులు నష్టపోతలేరా? అంతేకాదు, నిషేధిత జాబితాలో ఇప్పటివరకూ ఉన్నటువంటి ఎన్ని వేల ఎకరాల భూములున్నవో అవన్నింటికీ కూడా ఎప్పటిలోపు వాటిని సరి చేస్తారు? ఇప్పటి వరకు మీరు ఎన్ని సరి చేశారో చెప్పలేకపోతున్నారు. నిషేదిత జాబితాలో 13 లక్షల ఎకరాలున్నట్లు సమాచారముంది కదా. వాటిలో కొన్నైనా ఇప్పటి వరకు తొలగించారా, సరి చేసే ప్రయత్నం చేశారా?

ఏడాది కాలంలో కాంగ్రెస్ సర్కారు వచ్చిన తరువాత న్యాయం జరుగుతుందని ఎంతో ఆశతో చూస్తున్నటువంటి రైతులకు ఇప్పటి వరకూ ఎలాంటి లాభం జరగకపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు.

ధరణి అక్రమాల ద్వారా బీఆర్ఎస్ వారు దోచుకున్న సొమ్మును ఎందుకని కక్కించడం లేదు? ధరణి పోర్టల్ తీసుకువచ్చింది కేసీఆర్ మరియు కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ లీడర్లని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అనేక సార్లు చెప్పారు. కేవలం భూములు వారి పేర్ల మీద రాయించుకున్నారని దానితో 20 లక్షల మంది ఆసాములు నష్టపోయారని, కేసీఆర్ దోచుకున్న సొమ్మును కక్కిస్తామని ఆ సొమ్ముతోనే రాష్ట్రంలో గ్యారెంటీ స్కీములు అమలు చేస్తామని రాహుల్ గాంధీగారు 17 నవంబరు,2023లో వరంగల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన మాట వాస్తవం కాదా? రాహుల్‌గాంధీగారు మాట్లాడిన మాట చెబుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

మీరు మీ స్థానంలో ఉండి మాట్లాడండి. హరీష్‌రావు గారూ..మీకూ మాట్లాడాలని ఉంటే మాట్లాడండి. ధరణి పోర్టల్‌లో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ లీడర్ల, పేదల భూములు, వారి పేర్ల మీద రాయించుకున్నారని, దాని ద్వారా దాదాపు 20 లక్షల మంది ఆసాముల నష్టపోయినారని, కేసీఆర్ దోచుకున్న సొమ్మును కక్కిస్తామని ఆ సొమ్ముతోనే రాష్ట్రంలో గ్యారెంటీ స్కీములు అమలు చేస్తామని రాహుల్ గాంధీగారు 17 నవంబరు, 2023లో వరంగల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడలేదా, దాని సంగతి ఏమైందని నేను అడుగుతున్నాను. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములు లాక్కునటువంటి బీఆర్ఎస్ నేతలు ఎవరు? ఎందుకని వెల్లడించడం లేదు? ధరణి పోర్టల్ ఇప్పటికీ కేసీఆర్ సర్కార్ 29 నవంబరు, 2020 ప్రారంభించి, మూడేండ్ల కాలంలోనే నవంబరు, 2023 వరకల్లా లక్షల ఎకరాలు టీఆర్ఎస్ లీడర్లు పేద రైతులను బెదిరించి తన పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఆ లెక్కలేమిటో భూములు కోల్పోయిన రైతులెవరో, లాభపడిన గులాబీ నేతలెవరో కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా తెలుస్తుంది. ఇన్ని రకాలుగా లక్షలాది మంది రైతులు నష్టపోయారు, లక్షలాది ఎకరాలు బీఆర్ఎస్ లీడర్ల తన పేరు మీద రాయించుకున్నారని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులు ఇది ఎప్పటి లోపల బయటపెడుతారు. ఎప్పటి లోపల విచారణ చేస్తారు? ఎందుకని CBI ఎన్‌క్వైరీ చేయించడం లేదు అనేది ఈ సభకు చెప్పాల్సిన అవసరముంది. ధరణి పుణ్యమా అని గల్లంతైన అసైన్డ్ భూముల సంగతేమిటి అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 2014 నాటికి రాష్ట్రంలో 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములుండే. ఇప్పుడా భూములు 5 లక్షలకు ఎందుకు కుదించబడ్డాయి? అసైన్డ్ భూములను బీఆర్ఎస్ లీడర్లు పేదలను బెదిరించి వారి నుంచి కొనుగోలు చేసుకున్న వాటి వివరాలు ఎప్పటి లోపల మీరు వెల్లడిస్తారో తెలియజేయాల్సిన అవసరముంది.

11.30 ఉ. ధరణి పుణ్యమా అని గల్లంతైన అస్సైన్డ్ భూముల సంగతేంటి? 2014వ సంవత్సరం తెలంగాణ ఏర్పడిన నాటికి రాష్ట్రంలో 24 లక్షల ఎకరాల అస్సైన్డ్ భూమి ఉంది అధ్యక్షా. మరి ఇప్పుడు ఆ భూములు 5 లక్షల ఎకరాలకు ఎందుకు కుదించ బడ్డాయి? 5 లక్షల ఎకరాలకు ఎందుకు తగ్గినాయి? బి.ఆర్.ఎస్ లీడర్లు పేదలను బెదిరించి వారినుంచి అస్సైన్డ్ భూములను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటి వివరాలు ఎప్పటిలోపల మీరు వెల్లడిస్తారో తెలియజేయల్సిన అవసరం ఉంది. అంతేకాదు అధ్యక్షా, అనన్యాక్రాంతమైన రెండు లక్షల కోట్ల విలువైనటువంటి భూముల వివరాలు ఎప్పటిలోపల వెల్లడిస్తారో..

మిస్టర్ స్పీకర్:- మహేశ్వరరెడ్డిగారూ, రెండు నిమిషాలు.. ఒక్కసారి నేను అప్పీల్ చేస్తాను. హరీష్‌రావు గారూ, మీరు సీనియర్ శాసన సభ్యులు. 21 ఏళ్ళ అనుభవం ఉన్నదని మీరు చాలా సార్లు చెప్పారు. మళ్ళొకసారి నేను మీకు రిక్వెస్టు చేస్తున్నాను. మీ సీట్లల్లో మీరు కూర్చోండి. భూ భారతి బిల్లు అనేది రైతులకు, ప్రజలకు ఈ రాష్ట్రప్రజలకు

మేలు చేసే బిల్లు. మీరు మీ సీట్లల్లో కూర్చోండి. మీతోని నేను మూడు సార్లు ప్రామిస్ చేశాను. మీరు నా ఛాంబర్‌కు రండి, మీతోనేను మాట్లాడతాను అని చెప్పాను...

(అంతరాయం)

MR. SPEAKER:- Now, the House is adjourned for 10 Minutes.

(Then, the House adjourned at 11.32 a.m for 10 minutes)

1.20 మ. (విరామానంతరం సభ మధ్యాహ్నం 1.25 ని.లకి పునఃప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

(సభ ప్రారంభమవుతూనే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమకు మాట్లాడే అవకాశం కల్పించాలంటూ నిరసన పూర్వకంగా పోడియంని చుట్టుముట్టారు)

మిస్టర్ స్పీకర్:- శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డిగారూ..

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అవకాశం కల్పించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు బాధాకరమైన అంశం ఏమిటంటే నేను ఒక సబ్జెక్టు మీద భారతీయ జనతా పార్టీ తరపు నుండి మాట్లాడుతున్న సందర్భంగా ఒక సీనియర్ నాయకుడు, సీనియర్ లెజిస్లేటర్ నా వైపు వేలెత్తి చూపిస్తూ, నాకూ సమయం వస్తుందని అనడం చాలా బాధాకరం అధ్యక్షా. నిన్న నేను మాట్లాడుతున్న సందర్భంగా ఆ నాయకులే చప్పట్లు కొట్టి, బాగా మాట్లాడుతున్నానని చెప్పారు. ఎందుకంటే ఎంతసేపు అధికార పక్షాన్ని తిట్టాలంటే, గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూడా వేలెత్తి చూపాల్సి ఉంటుంది. మేము గత ప్రభుత్వం చేసినటువంటి లక్షల కోట్ల కుంభకోణం కచ్చితంగా వెలికితీయాలని మేము అడిగినాము. మేము ఎక్కడా కూడా మా స్వార్థం కోసమో, మా సొంత కోసమో మేము మాట్లాడలేదు. భారతదేశంలో అతి పెద్ద కుంభకోణం ధరణి కుంభకోణం మీద న్యాయ విచారణ మాత్రమే అడిగినాము తప్ప మేము ఎవరినీ ఉద్దేశించి మాట్లాడిన సందర్భం లేదు అధ్యక్షా.

ఈ రోజు నేను ఒకటే అడుగుతున్నాను. భూ భారతి చట్టం ద్వారా ధరణి తప్పిదాలను దిద్దుబాటు ఎప్పటిలోగా పూర్తవుతాయి? ఎందుకంటే కొత్త ప్రభుత్వం ఏర్పడినాక ఈ రోజు వరకు ధరణిలో ఉన్న పోర్టల్ చూసే బాధ్యతలు NIC కి ట్రాన్స్‌ఫర్ చేసే విధంగా చేసినట్లు మాకు తెలిసింది. మరి వారు తండ్రి పేరు, జెండర్, కులం పేరు, జీపిఏ రిజిస్ట్రేషన్‌కి అనుమతిచ్చినట్లుగా మాకు సమాచారం ఉంది. కాని నిజానికి జరగవలసిన కొన్ని పనులు పట్టేదారు పేరులో ఉన్న కొన్ని తప్పులు, భూమి రకం, కాస్తు కాలం, కౌలుదారు పేరు, నిషేధిత జాబితా నుండి తొలగించే పనులు, Part-B, డిజిటల్ సంతకాలు, ఇంకా చాలా అంశాలు కరెక్షన్ జరగాల్సిన అవసరం ఉంది. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మేము అడుగుతున్నాము. ధరణి వల్ల నష్టపోయిన రైతుల వివరాలు, వారికి ఈ ఏడాది కాలంలో ఏమన్నా న్యాయం జరిగిందా మరి సమగ్ర భూ కమతాల సర్వే ఆధారంగా భూ హక్కులు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. మరి ఇప్పటివరకు ఎంతమందికి చేశారు, నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వం సేకరించిందా, మరి ఇంతకీ సమగ్ర భూ కమతాల సర్వే జరిగిందా, జరగకపోతే ఎప్పటిలోగా జరిపిస్తారు అని అడుగుతా ఉన్నాము అధ్యక్షా.

ల్యాండ్ కమిషన్ ఎప్పటిలోగా ఏర్పాటవుతుంది, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు- ఈ ల్యాండ్ కమిషన్ ఏర్పాటుచేసి, ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని చెప్పడం జరిగింది. మరి ఇప్పటివరకు ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూములను పరిరక్షించారు, పౌరుల భూ హక్కులు కాపాడేందుకు ఇప్పుడు తెస్తున్నటువంటి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు ఎప్పటిలోగా చేస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూముల తొలగింపుతో రైతులు నష్టపోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిషేధిత జాబితాలో చేర్చిన భూములను తొలగిస్తామని చెప్పారు కదా. మరి ధరణి

పోర్టల్ పై కమిటి, ఐదుగురు సభ్యులతో 2023 డిసెంబర్ 9న వేశారు. ఈ కమిటీ వేసి ఏడాది దాటింది కదా. నిషేధిత జాబితాలో 13 లక్షల ఎకరాలున్నట్లు సమాచారం. మరి వాటిలో కొన్నిటి నైనా తొలగించారా, అంటే ఈ ఏడాది కాలంలో రైతుల నష్టపోయారు కదా. వాటిని ఎందుకు తొలగించలేకపోతున్నారో తెలుపవలసిన అవసరం ఉన్నది. ధరణి అక్రమాల ద్వారా బిఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్మును ఎందుకని కక్కించలేదు.

1.30 మ. **శ్రీ డి. శ్రీధర్ బాబు:–** బీఆర్ఎస్ శాసనసభ పక్షానికి చెందిన వారిని మరొక్కసారి మేము కోరుతున్నాము. అక్కడ సిపిఐ ఫ్లోర్ లీడర్, ఎంఐఎం ఫ్లోర్ లీడర్, అక్బరుద్దీన్ గారికి సంబంధించి, అదే విధంగా సిపిఐ ఫ్లోర్ లీడర్ వారి వారి సీట్లకు సంబంధించిన వారిని కూడా అక్కడ అడ్డుకుంటే ఎట్లా అధ్యక్షా? దయచేసి వారు దేని గురించి నిరసన చేస్తున్నారో, దానిని బయటికి వెళ్లి చెప్పమనండి అధ్యక్షా. ఈరోజు టిఆర్ఎస్ శాసనసభ పక్షానికి సంబంధించి చాలా ముఖ్యమైన బిల్లు అధ్యక్షా. ఈ బిల్లు గురించి అనేక మంది రాష్ట్రంలోని ప్రతి ఇంటా వేచి చూస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులు తమ నిరసనను ఇంకనూ కొనసాగిస్తున్నారు.)

మిస్టర్ స్పీకర్:– మహేశ్వర రెడ్డిగారు కంక్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:– అధ్యక్షా, వేల ఎకరాలను అక్రమంగా.., లక్షల కోట్ల రూపాయల స్కామ్, బడా బాబుల హస్తం, ఈ అంశాన్ని సిబిఐకి ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. ధరణి కార్యక్రమాన్ని తీసుకొచ్చిన తరువాత పార్టు–బీ లో పెట్టిన భూముల్లో వేలాది ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయనే అంశం గురించి ఎన్నోసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారు పిసిసి అధ్యక్షుడిగా మాట్లాడిన సంగతిని గుర్తు చేస్తున్నాను. రెండు లక్షల కోట్ల రూపాయల స్కామ్ జరిగిందంటే, మన భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, రెండున్నర లక్షల కోట్ల రూపాయాల స్కామ్, ఇది భారతదేశంలోనే అతి పెద్ద స్కామ్ అని అభివర్ణించారు. అలాంటి రెండు లక్షల యాభై కోట్ల స్కామ్ సంగతి మీరు ఈరోజు వరకు కూడా ఎందుకు విచారణ జరిపించడం లేదు? ఎందుకు దీని మీద సిబిఐ ఎన్క్వైరి వేయడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే ఈరోజు వరకు ఇంత పెద్ద స్కామ్‌లో సంవత్సరం దాటినా, దాని మీద సిబిఐ ఎంక్వైరీ గానీ, సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ గానీ వేయకపోవడం వల్ల పలు అనుమానాలు వస్తున్నాయి అధ్యక్షా. ఈరోజు వరకు అసైన్డ్ భూములకు సంబంధించి దాదాపు 24 లక్షల ఎకరాల భూముల్లో కేవలం 5 లక్షల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఫారెస్ట్ భూముల్లో 6 లక్షల ఎకరాలు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. వక్ఫ్ భూములు, దేవాదాయ భూములు ఇతర భూములు కూడా దాదాపు 60 శాతం అన్యాక్రాంతమయ్యాయని లెక్కలు చెబుతున్నాయి. ఇన్ని లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతమవుతూ ఉంటే రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడా స్కామ్ ఈ రాష్ట్రంలో జరిగిందంటే ఇంత స్కామ్‌లో ఇప్పటి వరకూ మీరు ఎలాంటి చర్య తీసుకోకపోవడం, దాని మీద ఎలాంటి ఎంక్వైరీ వేయకపోవడం వెనుక పలు అనుమానాలు కనిపిస్తున్నాయి. నిషేధిత జాబితాలో ఉన్న భూములు గానీ, అన్నింటి కన్నా ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్, చుట్టుప్రక్కలా జిల్లాలో ఉన్నటువంటి విలువైన భూములు కొన్ని లక్షల విలువైన భూముల మీద వెంటనే సిబిఐ ఎంక్వైరీ వేయాలి. లేని పక్షంలో ఈ ప్రభుత్వం మీద పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మేము చేసే డిమాండ్ ఏమిటంటే ఖచ్చితంగా సిబిఐ ఎన్క్వైరీ వేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని ఒకటే డిమాండ్ చేస్తున్నాము. దీని మీద సిబిఐ ఎంక్వైరీ ఎందుకు వేయడం లేదు? లక్షల కోట్ల రూపాయల కుంభకోణం ఉందని చెప్పి మరీ మరీ చెప్పినటువంటి రేవంత్ రెడ్డిగారు.....,

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ బిజేపి ఫ్లోర్ లీడర్ గారు, అనేక పర్యాయములు ఇదే సభ నుండి ధరణిలో జరిగిన అనేక అవకతవకల గురించి చెప్పారు. ధరణిలో జరిగిన అవకతవకలతోపాటు, తెలంగాణ రాష్ట్రం

ఏర్పడిన తరువాత 2020 చట్టాన్ని తెచ్చి ధరణిని ఏర్పాటు చేసి, ఈ ధరణి ద్వారా ఆనాటి పెద్దలు ఏవైతే తప్పులు చేశారో ఆ తప్పులు సైంటిఫిక్‌గా, శాస్త్రయుక్తంగా విచారించాలని, విచారించి ఎవరిమీద కక్షపూరితమైన ఉద్దేశపూర్వకంగా చర్యలు తీసుకోవద్దని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు గానీ, క్యాబినెట్ సహచర మంత్రులు గానీ, ఇందిరమ్మ రాజ్యంలో ఉన్న ప్రజా ప్రతినిధులు గానీ ఏ రోజూ అనుకోలేదు అధ్యక్షా. పదే పదే గౌరవ బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డిగారు ఈనాడు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో ఏదో మీకు లోపాయికారి ఒప్పందం ఉన్నట్లు పదే, పదే అనడం జరుగుతుంది. అంతేకాదు మిగతా ప్రతిపక్ష నాయకులు కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొమ్ముకు భద్రత కల్పించేదానిలో పేదోడికి చెందాల్సిన ఆస్తులు, పేదోడికి తిరిగి ఇప్పించే దానిలో మా నిజాయితీ, మా చిత్తశుద్ధి, మా నైతిక బాధ్యత కూడా ఉన్నది కాబట్టి, నిన్న మా గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు అదే రకంగా రాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్ గారు ఒక వేదిక మీద చెప్పారు. తప్పకుండా ధరణిని ఎన్నికలకు ముందు బంగాళా ఖాతంలో వేస్తామని, అన్న ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేశాము. అంతేకాదు, 2020 చట్టం మూడునాళ్ల ముచ్చటలాగా మూడు సంవత్సరాలకే వంద సంవత్సరాలు గడిచిపోయాయి, లోపభూయిష్టమైన ఆ చట్టాన్ని ప్రక్షాళన చేసి, ఈనాడు 2024 చట్టాన్ని తీసుకొని వచ్చిన చట్టం వల్ల పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా, గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రతి రైతన్నకు అండగా ఉండే విధంగా, ప్రజల చట్టంగా ఈ భూ భారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అధ్యక్షా.

అదే విధంగా, పదే పదే గౌరవ బీజేపీ ఫ్లోర్ లీడర్ గారు మీకు నిజాయితీ లేదు, మీకు నిజాయితీ లేదు అని, పదే, పదే అని గుడ్డ కాల్చి వేస్తున్నారో....., సభలో ఉన్న గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతితో, అదే రకంగా మా సహచర మంత్రుల అనుమతితో, ఈ సభలో ఉన్న సభ్యులందరి అనుమతితో ఫోరెన్సిక్ ఆడిట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అధ్యక్షా.

(బీఆర్ఎస్ నేతలు ఇంకనూ నిరసనలు తెలుపుతున్నారు.)

ధరణి పేరుతో జరిగిన ఆర్థిక పరమైన అవకతవకలు, ఆనాటి ప్రభుత్వం ధరణి పేరుతో పేదవారికి చెందిన ఆస్తులు కొల్లగొట్టిన వాటన్నింటిని కూలంకషంగా పరిశీలించి ఆనాటి దొరలు వారి స్వార్థం కోసం ఈ ధరణి కాన్సెప్ట్‌ను తీసుకొని వచ్చి, ప్రజలను మోసం చేసి....., ఆ ఆస్తులన్నింటిని తిరిగి పేదవారికి ఇచ్చే కార్యక్రమాన్ని ఈనాడు చేపట్టడం జరుగుతోంది అధ్యక్షా.

అదే విధంగా వీటితోపాటు మరొక రెండు విషయాలను కూడా మీ నోటీసులోకి తీసుకురావలసిన అవసరం ఉంది అధ్యక్షా. నిన్న గౌరవ మాజీ మంత్రి హరీష్‌రావు గారు సభను తప్పు దారి పట్టించే విధంగా పదే, పదే ఓఆర్ఆర్‌ని రద్దు చేయండి, రద్దు చేయండి, రద్దు చేయండని అంటున్నారు. వారితోపాటు వారి బామ్మర్ది కేటీఆర్ గారు కూడా ఓఆర్ఆర్‌ని రద్దు చేయండి, రద్దు చేయండని అన్నారు. ఆ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారితోబాటు మేమందరం కూడా ఉన్నాము. వారి సూచనల మేరకు, వారి ఆలోచనలకు అనుగుణంగా, దేనిగురించి అయితే వారు ఉబలాట పడుతున్నారో, ఒక అగ్రిమెంటును రద్దు చేయాలంటే దాని మీద ముందుగా విచారణ జరగాలి. దీనిని దృష్టిలో పెట్టుకొని నిన్న జరిగిన దాని మీద గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు 'సిట్' ను కూడా ఆదేశించడం జరిగింది.

1.40 మ. అంటే ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క నిజాయితీ ఏమిటో ఒకసారి ఆ ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోవాలి. ఇంకొక విషయం తమరి దృష్టికి తేవాలి. అబద్ధాలతో కాలం గడపాలని ప్రతిపక్ష నేత కనిపించరు, సభకు రారు, ప్రతిపక్షనేత ప్రతిపక్ష పాత్ర పోషించరు. ఈ సభలో ఉన్నవాళ్లను ఉదయం నుండి చూస్తున్నాము. నిన్న, మొన్న చూశాము. రోజుకొక వేషంతో, రోజుకొక డ్రామా చేస్తూ, ఈ సభను ఆ పది సంవత్సరాలు అబద్ధాలతో ఎలా పరిపాలించారో, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే రకమైన అబద్ధాలతో జనాలను మభ్య పెట్టాలని

చూస్తున్నారు. ఒకటి మాత్రం నిజం. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడు సభకు రాడు. కొంత మందిని ఇక్కడికి పంపిస్తాడు. రౌడీల్లా, గుండాల్లా ఈ సభలో ప్రవర్తిస్తుంటారు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు '420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే నాయకుల మీద అక్రమ కేసులా', 'ఈ-ఫార్ములా కేసు కక్షసాధింపు', 'కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకుల మీద కేసులా' ప్లకార్డులు పట్టుకొని నినదిస్తూ, ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు.)

అలాగే వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏలను పెట్టి రికార్డులు తయారు చేస్తామన్నారు. సంతోషం. తయారు చేసే లిస్టులో వ్యవసాయ భూములకు ఒక లిస్టు ఉండాలి, వ్యవసాయేతర భూములకు ఒక లిస్టు ఉండాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఎందుకంటే ఒక కోటి అరవై మూడు లక్షల ఎకరాలు మొత్తం ఉంటే అందులో ఒక 45 లక్షల ఎకరాలు నాన్ అగ్రికల్చరల్ భూములు ఉన్నాయి. ఈ 45 లక్షల ఎకరాలు మొన్నటి వరకు ఎంజాయ్ చేశారు. ఇప్పుడు ఆ నాన్ అగ్రికల్చరల్ భూములకు మీరు రైతు భరోసా ఇవ్వవలసిన అవసరం ఉండదు. ప్రభుత్వానికి చాలా లాభం జరుగుతుందని నేను కోరుతున్నాను.

అదేవిధంగా గిరిజన గ్రామాలల్లో గిరిజనులకు రిజిస్ట్రేషన్ జరగడం లేదు. అది ఎలా చేయాలో మీరు ఒక్కసారి ఆలోచన చేయండి. సీతక్కగారికి కూడా ఇది తెలుసు. గిరిజన గ్రామాలల్లో కూడా గిరిజనులకి రిజిస్ట్రేషన్ జరగడం లేదు. పోడు భూములు రిజిస్ట్రేషన్ చేయాలి. 1970వ సంవత్సరానికి పూర్వం రిజిస్టరు కాని గిరిజనేతర రైతులైనా సరే వారి సాదాబైనామాలను అంగీకరించవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

అలాగే పి.ఓ.టి పేరుతో దాదాపు 18 లక్షల ఎకరాల భూములు మీరు బయటకి తీసుకొస్తామన్నారు. సంతోషం. అందులో భాగంగా మన పాల్వంచలో సర్వే నెం. 999, 817, 727, 444, 445, ఈ నెంబర్ల క్రింద దాదాపు వేల ఎకరాలు ఈ పదేళ్ళ నుంచీ రిజిస్ట్రేషను లేకుండా ఆ ఊరంతా కూడా నాశనం అయింది. మీరు కూడా ఆ హామీ ఇచ్చారు. దాన్ని కూడా మీరు బయటకు తీసుకురావాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఎల్.ఆర్.ఎస్, బి.ఆర్.ఎస్‌లు త్వరితగతంగా అప్రూవల్ అయ్యే విధంగా చేయాలని కోరుతున్నాను. ఈ సర్వేకి సంబంధించి ఇంతకు ముందు అక్బరుగారు చెప్పినట్లుగా మన సర్వే ఎప్పుడో 1940వ సంవత్సరంలో జరిగింది అధ్యక్షా. ఆనాడు నిజాం నవాబుల కాలంలో జరిగింది. అప్పటినుంచి ఇంతవరకు సర్వే జరగలేదు. మీరు డ్రోన్ ద్వారా సర్వే చేస్తామన్నారు. సంతోషం. నిజామాబాద్‌లో శాటిలైట్ ద్వారా చేశారు. అధి ఫెయిల్ అయింది అని అంటున్నారు. అందువల్ల డ్రోన్ ద్వారా చేయించండి, మాన్యువల్‌గా కూడా సర్వే చేయించండి. మాన్యువల్‌గా ఈ సర్వే అంతా చేయాలంటే చాలా సమయం పడుతుంది. ఇప్పటికే చాలా అక్రమాలు జరిగి ఉన్నాయి. చాలా సమయం పడుతుంది కాబట్టి 2014వ సంవత్సరానికి ముందున్న పుస్తకాలను యదావిధంగా అలౌ చేసి, ఇప్పుడు ఈ క్రొత్త సర్వే ప్రకారం ఏదైనా జరిగి ఉంటే దాని ప్రకారంగా సరిచేయమని నేను కోరుతున్నాను. ఇదంతా అయ్యేవరకి ఎంత కాలం పడుతుందో కూడా మీకు తెలవదు. అందువల్ల అదొకటి గమనించమని నేను కోరుతున్నాను.

అలాగే కౌలు రైతుల చట్టం 2011 గురించి పొందుపరచలేదు. ఇది ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వమే తెచ్చిన చట్టం. 2011 చట్టాన్ని గత కాంగ్రెసు ప్రభుత్వం తీసుకువచ్చింది. దాన్ని పొందుపరచి కౌలు రైతులకు కూడా హక్కు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నేను మిమ్మలని కోరుతున్నాను. అంటే పట్టేదారులకు ఇబ్బంది ఉండొద్దు. కౌలు రైతులు చాలా మంది మేధావులు ఉన్నారు. కోదండరెడ్డి వాళ్ళందరికీ కూడా అది తెలుసు. వాళ్ళని పిలిచి వీళ్ళకు కూడా పంటలు పోయినా, లేదా ఇంకొకటి జరిగినా నష్టపరిహారం ఇచ్చే విధంగా చేయాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. అదేవిధంగా 2018వ సంవత్సరానికి ముందు ఉన్న అస్సైన్డ్ భూములకు సంబంధించి క్రయవిక్రయాలను రెగ్యులరైజ్ చేయాలని ఇంతకుముందు కూడా చెప్పాను.

అలాగే వి.ఆర్.ఓ లకు పరీక్షలు పెట్టాలి అంటున్నారు. వాళ్ళు చాలా ఏళ్ళుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు పరీక్ష అంటే మళ్ళీ కష్టం అవుతుంది. వి.ఆర్.ఓలకి చాలా అనుభవం ఉంది. వి.ఆర్.ఓలంటే మీకు తెలుసు. పాత పట్వారీలు, వాళ్ళు.

అందువల్ల వాళ్ళని సర్వీసులో ఉపయోగించుకోమని నేను కోరుతున్నాను. వి.ఆర్.ఏలు 61 సంవత్సరాలు దాటిన పేరుతో తీసేయడం, వాళ్ళ పిల్లలకు ఎవరికీ ఉద్యోగాలు లేకపోవడం వల్ల దాదాపు 3700 మంది రోడ్డున పడ్డారు. వారికి కూడా అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

ఎలక్షను అయిన వెంటనే, మామూలుగా ఎలక్షన్ ట్రాన్స్‌ఫర్లు ఉంటాయి. ఈ విషయం మీ దృష్టికి కూడా తీసుకువచ్చాము అన్నారు. దాదాపు 14 నెలలు అయింది. ఎం.ఆర్.ఓలు, ఎం.డి.ఓలు ఎక్కడివాళ్ళు అక్కడే ఉన్నారు తప్పితే యదాతథ స్థానాలకి వెళ్ళలేదు. అదొకటి చూడవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా బంచరాయి, సీలింగు అటవీ ప్రభుత్వ భూములు, అస్సైన్డ్ భూములు వీటన్నిటినీ అంచనా వేసి పట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఎందుకంటే వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి కాలంలో ఏడు లక్షల ఎకరాలకు ఆరు విడతలుగా పట్టాలిచ్చారు. ఏడు లక్షల ఎకరాలకి... మళ్ళీ ఇప్పుడు మీరు.. ఈ పదేళ్ళ కాలంలో ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదు. అందువల్ల మరొక్కసారి చెపుతున్నాను. బంచరాయి, సీలింగు, అటవీ ప్రభుత్వ భూములు ఇవి ఎవరి క్రింద ఉంటే వాళ్లకి పేదవాళ్ళకి మీరు పట్టాలు ఇవ్వాలని అధ్యక్షుల ద్వారా మిమ్మల్ని కోరుతున్నాను.

అదేవిధంగా కోనేరు రంగారావు కమిటీ సిఫారసులని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్టుగా ఏమీ మెన్షను చేయలేదు. కోనేరు రంగారావు సిఫారసులలో కూడా చాలా వాల్యుబుల్ సిఫారసులు ఉన్నాయి. వాటిని కూడా మీరు కవర్ చేయాలని నేను కోరుతున్నాను.

2.50 మ. అధ్యక్షా, ఖమ్మం జిల్లా ఐదు మండలాలు, ఇప్పుడు ఆ 7 మండలాలను ఎటూ వెనక్కు తీసుకురాలేరు. ఆ ఐదు గ్రామాల గురించి మా జిల్లా రెవెన్యూ మంత్రిగారికి తెలుసు, నేను ఎక్కువ సమయం తీసుకోను. కన్నాయిగూడెం, ఎటపాక, గుండాల, పిచుకలపాడు, పురుషోత్తం పట్నం ఉన్నాయి. వాటి వలన ఎక్కడా ముంపు లేదు, ఎవరికీ ఇబ్బంది లేదు, కాకపోతే ఒకేచోట ఉండి, వేరే రాష్ట్రం లాగా అయిపోయింది. దాని వలన ఒక దారి వస్తుంది. ఈ ఐదు గ్రామాలకి మధ్యన ఆంధ్ర గ్రామాలు అడ్డు వచ్చినాయి. మన ముఖ్యమంత్రిగారు ఆ రాష్ట్రముఖ్యమంత్రిగారితో మాట్లాడి, దాన్ని సెటిల్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను. కచ్చితంగా వారు కూడా ఒప్పుకుంటారని నేను భావిస్తున్నాను.

అదే విధంగా భూమిలేని, ఇల్లు లేని నిరుపేదలు ఈ రాష్ట్రంలో ఎంతోమంది. నిన్న శ్రీధర్‌బాబు గారు కూడా చెప్పారు. అంజయ్య నగర్, జనార్థన్‌రెడ్డి నగర్, మక్దుం నగర్ అని ఆ పేరు, ఈ పేరుతో కొన్ని వందల కాలనీలు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు కావడం జరిగింది. మన సిటీలో, వరంగల్, చేవెళ్లలో, మేడ్చెల్‌లో ఇలా ఒక చోట కాదు, రాష్ట్రంలో అన్ని చోట్లా ఎం.ఎల్. పార్టీ వాళ్లు, సిపిఎం పార్టీ వాళ్లు ఇందులో భాగం పంచుకున్నారు. ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా, మీకు పైసా ఖర్చు లేకుండా వాళ్లు ఉంటున్న వాటికి హక్కు కల్పించండి. ఆల్‌రెడి 58,59 ఏదో ఉంది. ప్రస్తుతం దాన్ని హోల్డ్‌లో పెట్టారు. మళ్లీ ఈ జీ.ఓ.59ని re-open చేసి ఎవరు ఉంటున్నారో చూసి, వారికి అప్పగించండి. ఒకవేళ దేవాలయ భూములుంటే ఈ పాటికి ఎవరో మింగేసేవారు, వీళ్లు లేకపోతే. అలాగే చెరువులో ఉన్న నిరుపయోగమైన భూములున్నాయి. ఇవన్నీ కూడా మీరు ఆలోచన చేసి, వాళ్లందరికి కూడా పట్టాలు ఇప్పించి సాధ్యమైతే ఇందిరమ్మ ఇళ్ల క్రింద వారికి ఇళ్లు కట్టిస్తే, మీ హయాంలో, ఎందుకంటే కొన్ని లక్షల మంది ఉన్నారు. ఇప్పుడు నేను చెప్పిన అంశాలన్నీ కూడా మీకు విడివిడిగా రాసిస్తాను ముఖ్యమంత్రిగారికి. ఆ విధంగా చెయ్యండి. చాలా మంచి పేరొస్తుందని తెలియజేస్తూ, నేను హడావుడిలో ఎక్కువ చెప్పలేకపోయాను, చెప్పాలనుకున్నవి. ఎందుకంటే మీ సమయం దృష్టిలో పెట్టుకుని . ఏదేమైనా సరే, మీ ఓపిక్కి నా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ ఓపిక, సహనం, ఇక చాలు. ఆ స్థానంలో మీరు స్పీకర్‌గా ప్రవర్తించండి. ప్రవర్తించి, తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే విధంగా ఎవరు అక్రమంగా, అన్యాయంగా అల్లరి చేసినా సరే.. ఏం ఫ్యాషనా ఇది? విద్యార్థులా వాళ్లు? కాగితాలు

వేయడం ఏంటి అధ్యక్షా? చూస్తుంటేనే బాధేస్తుంది. కాగితాలు చించుడేంటి, మీదేయటం ఏంటి? మీ మీద వేయడానికి ప్రయత్నం చేయడం ఏంటి? అటు నుండి వచ్చి మంత్రిగారి మీద దాడి చేయడానికి ప్రయత్నం చేయడమేంటి? హరీష్‌రావు గారు సందులు, సందులు దాటి .. అప్పుడేదో తెలంగాణ ఉద్యమం అప్పుడు చూశాం. ఇప్పుడు పరాయి పాలన ఉందా ఏమిటి?ఈ అన్యాయమైన పద్ధతులు, I am totally fed up Sir. మీరు kindly ఇక నుండి జాగ్రత్తగా ఉండమని కోరుతూ, సభకు నమస్కారాలు.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి – పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతి భద్రతలు మరియు ఇతర కేటాయించబడని శాఖలు):– ధన్యవాదాలు అధ్యక్షా. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ప్రవేశపెట్టిన తెలంగాణ భూ భారతి(భూమిపై హక్కుల రికార్డు) చట్టం– 2024ను సంపూర్ణంగా సమర్థిస్తూ, దీనికి సంబంధించిన చర్చను తమరు ఓపికతో, ఇది ప్రజలకు సంబంధించిన సమస్య కాబట్టి కొంతమంది సభ్యులు, గతంలో వాళ్లు ఒక అద్భుతమని ప్రవేశపెట్టిన ధరణి చట్టాన్ని రీప్లేస్ చేస్తూ, ఈ కొత్త చట్టం ప్రవేశపెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా యాజమాన్యపు హక్కులున్న 1 కోటి 52 లక్షల ఎకరాల భూములకు సంబంధించిన వివరాలను భద్రపరచడమే కాకుండా, అర్హులైన ప్రతి భూ యజమాని యొక్క హక్కులను కాపాడడానికి ఈ చట్టాన్ని సమర్థవంతంగా ఈ సభలో ప్రవేశపెట్టి, ఈ సభలో దీనిపై చర్చ జరగడం ద్వారా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ఈ ప్రభుత్వం ఒక సమర్థవంతమైన ఈ తెలంగాణ రైతాంగానికి పూర్తి స్థాయిలో ఉపయోగపడే చట్టాన్ని తీసుకువచ్చిందని ఒక భావన కల్పించి, ఒక నమ్మకం, ఒక విశ్వాసం కల్పించడానికి మీరు శాయశక్తులా ప్రయత్నం చేశారు.

ప్రధాన ప్రతిపక్ష పార్టీ అహంభావంతో, అహంకారంతో సభా మర్యాదలను ఉల్లంఘించి సభాపతి పైనే దాడి చేస్తామన్న ధోరణిలో చర్చను అడ్డుకోవాలనే ప్రయత్నం చేశారు. సహజంగా మిత్రులు సాంబశివరావు గారు చెప్పినట్లు ఎవరికైనా కుర్చీలో కూర్చుంటే సహనానికి ఒక హద్దుంటుంది. మీరు సహనం కోల్పోయి, చర్యలకు ఉపక్రమించే పరిస్థితులు వాళ్లు కల్పించినా, మీరు చాలా ఓపికతో, వారు ఎలాంటి ప్రయత్నాలు చేసినా, రెచ్చగొట్టడం ద్వారా ఈ చర్చను తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేసినా, మీరు ఆ అవకాశం ఏ మాత్రం ఇవ్వకుండా వాళ్లంతట వాళ్లే సహనం చచ్చిపోయి, సహకరించవలసిన పరిస్థితిని కల్పించి ఈ సభను ముందుకు నడిపించి, ఇంత కీలకమైన, ముఖ్యమైన ఈ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు జరిగేవిధంగా ఈరోజు కొనసాగించినందుకు మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ తెలంగాణ సమాజం, ఈ ప్రాంతం ప్రతి సమస్య భూమి చుట్టూనే ముడిపడి ఉన్నది. ఆనాడు ప్రధానంగా కమ్యూనిస్టు సోదరులు రావి నారాయణరెడ్డి గారు కావచ్చు, ఆరుట్ల కమలాదేవి గారు కావచ్చు, మల్లు స్వరాజ్యం గారు కావచ్చు, బీంరెడ్డి నర్సింహారెడ్డి గారు కావచ్చు, ధర్మభిక్షంగారు కావచ్చు, బద్దం ఎల్లారెడ్డి గారు కావచ్చు, అలాగే మిత్రులు చాలామంది చెబుతున్నారు, చాకలి ఐలమ్మ వంటి వారు ఎందరో ఉన్నారు. అంటే చరిత్రలో వెనక్కుపోయిన కొద్దీ వాళ్ల పోరాటాలన్నీ కూడా, వాళ్లు ఈ పోరాటంలో అసువులు బాసింది ఈ భూమి కోసమే. ఈ భూమిని ఆత్మగౌరవంగా, ఈ భూమిని హక్కుగా భావించారు. దీని మీద కొంతమంది ఆధిపత్యం చెలాయించి అధికారంతో, అహంకారంతో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని రకరకాల దాడులు చేసి, వాళ్లని నియంత్రించి, నిర్బంధించి వాళ్లని భౌతికంగా అంతమొందించి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తే ఆనాడు దొడ్డి కొమురయ్య నుండి దుడ్డు కర్రల సంఘం పెట్టి ఈ భూమిని కాపాడుకునే ప్రయత్నంలో వాళ్లు విజయం సాధించిను. వాళ్లు అమరులై ఉండొచ్చుగాక. కాని తెలంగాణ సమాజంలో ఉన్న భూమి తమ హక్కు, ఆత్మగౌరవం అని భావించి, సాయుధ రైతాంగ పోరాటం చేసి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఆనాడు వీరోచితంగా పోరాటం చేసి ఆనాడు చెరబట్టిన రాజుల నుండి ఈ ప్రాంతానికి విముక్తి కలిగించారు. ఆ తరువాత ఎప్పుడు, ఏ ఉద్యమం వచ్చినా అది కమ్యూనిస్టు ఉద్యమాలు కావచ్చు, నక్సల్‌బరీ ఉద్యమాలు కావచ్చు, దళిత, గిరిజన సంఘాల తుడుం దెబ్బ కావచ్చు, ఆదివాసి సంఘాలు కావచ్చు వీళ్లందరి పోరాటాలు భూమి చుట్టూనే

పరిశ్రమించినాయి. ఈ భూమి కోసమే వాళ్లు సర్వం ఒడ్డి, ఈ భూమిని రక్షించుకునే దిశగా పోరాటలు చేసిను. పేద ప్రజల భూవయుల మీద కొద్దివుంది ఆధిపత్యం చెలాయించాలని చూడడంతోటే ఈ పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేయడం జరిగింది అధ్యక్షా.

అట్లాంటిది ఆర్వోఆర్ యాక్ట్ కావచ్చు, రకరకాలుగా ఏ భూ యజమాని అయితే ఉన్నాడో ఆ యజమానుల యొక్క హక్కులను కాపాడడానికి సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా మనం చట్టాలను చేసుకున్నాం. ఆ చట్టాల ద్వారా వాళ్ల హక్కులను కాపాడుతూ వచ్చాము. పి.వి. నరసింహారావు గారు, శ్రీమతి ఇందిరా గాంధీగారు ఉన్నప్పుడు Agriculture Ceiling Act తీసుకొచ్చి జాగీర్దార్ల దగ్గర, జమీందార్ల దగ్గర, భూస్వాముల దగ్గర వేలాది ఎకరాలు మూలుగుతుంటే, వాళ్ల దగ్గర నుండి లక్షలాది ఎకరాలను ప్రభుత్వం సేకరించి భూమి లేని నిరుపేదలకు, ముఖ్యంగా దళితులకు, గిరిజనులకు,ఆదివాసీలకు, బలహీన వర్గాలకు ఈ భూ పంపకాలను అసైన్‌మెంట్ పట్టాలు ఇవ్వడం ద్వారా వాళ్ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, ఆ భూమి మీద వాళ్లకు జీవించే హక్కును ఆనాటి ప్రభుత్వంలో శ్రీమతి ఇందిరా గాంధీగారు వారికి కల్పించారు. దీనికి కారణం, ప్రేరేపితం ఆనాడు భూముల కోసం కమ్యూనిస్టులు చేసిన పోరాటం అని ఈరోజు మనం చెప్పుకోక తప్పదు. ఈ పోరాటాల వల్ల, వాళ్లు లేవనెత్తిన సమస్యలను అక్కడ నుండి మొదలుపెట్టి కోనేరు రంగారావు కమిషన్ వరకు లేదా డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సలైట్లతో జరిపిన చర్చల్లో భాగంగా ఈ భూములకు సంబంధించిన దానిని ప్రధానమైన సమస్యగా లేవనెత్తడం జరిగింది.

3.00 సా. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వాలు వీలైనంత మేరకు ప్రజలకు మేలు జరిగే విధంగా చట్టాలను సవరించడం జరిగింది. ఇంతకు ముందు అక్బరుద్దీన్ ఓవైసీగారు చెప్పినట్లు ఆనాడు యుపీఏ ప్రభుత్వంలో భూ భారతి నిజామాబాద్ పైలట్ ప్రాజెక్టు క్రింద కేంద్ర ప్రభుత్వం మన్మోహన్‌సింగ్‌గారు, సోనియా గాంధీగారు, రికార్డ్స్‌ను డిజిటలైజేషన్ చేయడం గానీ, భద్రపరచడం గానీ, తప్పులు జరగకుండా సరిదిద్దడం గానీ ఈ కార్యక్రమాలన్నింటిని ఎప్పుడు తీసుకున్నా, నిజమైన భూ యజమాని హక్కులను కాపాడాలి లేకపోతే విద్య రాని పేదవారి భూవములను ఎవరైనా అన్యాక్రాంతంగా, అక్రమంగా ఆక్రమించుకుంటే వాటిని ఆ ఆక్రమణలు తొలగించడం ద్వారా వారి హక్కులను కాపాడడం కోసం అన్ని రకాల చట్టాలను తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు, తెలంగాణ రెవెన్యూ రికార్డ్స్ గానీ, గత పాలకులు పాటించిన విధానాలు గానీ, చేసిన చట్టాలు లోపభూయిష్టంగా ఉండి, ఇవి ఏ మాత్రం ప్రయోజనకరంగా లేవని చట్టాలన్నింటిని మార్చాలని దాని కోసం నా మెదడును అంతా రంగరించి 80 వేల పుస్తకాలు చదివి ఒక అద్భుతమైన సాంకేతిక నైపుణ్యాన్ని ఆవిష్కరిస్తున్నానని దాని పేరే ధరణి అని చంద్రశేఖర్ రావు గారు మనకు ఇదే సభలో మరియు వివిధ వేదికల మీద కూడా చెప్పడం జరిగింది. దీనికి సంబంధించిన కొన్ని అంశాలు నేను నిజంగానే ఇది ఒక మంచి చట్టం, ఒక మంచి ఆలోచన, ఒక సాంకేతిక నైపుణ్యాన్ని రంగరించి..., ఎందుకంటే ఐటీ రంగంలో విదేశాలలో చదువుకొని వచ్చిన నా అంత ఐటీ నిపుణుడే లేడని కల్వకుంట్ల తారక రామారావుగారు, తెలంగాణ ఉద్యమ కారుడిగా తెలంగాణ సమాజంలో ఉన్న సమస్యల్ని అన్నింటిని ఔపోసన పట్టిన ప్రతి భూ సమస్యకు నేను పరిష్కారం చూపిస్తానని మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు పదే పదే మాట్లాడుతూ, ప్రస్తావిస్తున్నప్పుడు, పర్వాలేదు మాజీ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలోనైనా మాజీ ఐటీ శాఖ మంత్రిగారు ఒక మంచి విధానాన్ని తీసుకొని వచ్చి ధరణి ద్వారా శాశ్వతమైన పరిష్కరిస్తారని, ఆ ధరణి నిజంగానే వీరు కొత్తగా కనిపెట్టారని నేను కూడా ఒక సందర్భంలో భ్రమకి లోనైనాను. ఈ సందర్భంగా మీద్వారా శాసన సభ రికార్డులలోకే కాకుండా తెలంగాణ సమాజానికి కొంత సమాచారాన్ని విశ్లేషణ ద్వారా నేను చెప్పాలనుకుంటున్నాను.

ఈ ధరణి అనే వెబ్‌సైట్ లేదా వారు చెబుతున్న ఈ సాంకేతిక ఈ అద్భుతము చంద్రశేఖర్ రావు గారు సొంతంగా కనిపెట్టింది లేదా చంద్రశేఖర్ రావు గారు సొంతంగా మన రాష్ట్రానికి అందించిన గొప్ప వరప్రదాయని ఏం కాదు అధ్యక్షా. 2010 సంవత్సరంలోనే మన ప్రక్కన నున్న ఒరిస్సా రాష్ట్రం ఈ- ధరణి పేరు మీద ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ధరణి మాడ్యూల్‌ని ఇంట్రడ్యూస్ చేసిన IL & FS సంస్థకు 2010 సంవత్సరంలోనే అక్కడ రిజిస్ట్రేషన్లు చేయడానికి, అక్కడ భూరికార్డులను పరిశీలించడానికి ఒరిస్సా ప్రభుత్వం నామినేషన్ బేసిస్ మీద వారికి టెండర్ ఇవ్వడం జరిగింది. 2019 సంవత్సరంలో చంద్రశేఖర్‌రావు గారు ఏ సంస్థకైతే కట్టబెట్టారో అదే సంస్థ అదే యజమానులకు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం 2010 సంవత్సరంలోనే ఈ ధరణి పేరు కూడా మార్చలేదు. నువ్వు ధరణి అన్నావు, వాళ్లు ఈ ధరణి అన్నారు. ఎందుకంటే ఎలక్ట్రానిక్ రిలేటడ్ ఇష్యూ కాబట్టి, ఈ ధరణి పేరు మీద 2010 సంవత్సరంలో ఒరిస్సా ప్రభుత్వం ఆ సంస్థకు అప్పచెబితే నాలుగు సంవత్సరాలు నిర్వహించిన తరువాత కాగ్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం 2014లో అసలు ఈ ధరణి, ఈ రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్ లోపాలను బయటపెట్టడమే కాకుండా, ఎలాంటి కాంపిటేటీవ్ బిడ్డింగ్ చేయకుండా వారికి నామినేషన్ బేసిస్ మీద ఇవ్వడం మీది తప్పు, వారికి ఇందులో ఎలాంటి అనుభవం లేదు, వారికి ఒరిస్సా ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి అప్పచెప్పిన బాధ్యత ఇచ్చినవారికి ఎలాంటి నైపుణ్యం లేదు, ఇలాంటి నైపుణ్యం లేని సంస్థకు లోపభూయిష్టంగా నిర్వహిస్తున్న సంస్థకు మీరు ఇవ్వడం నూటికి నూరు శాతం తప్పు పట్టడమే కాకుండా, కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఐసి ఇలాంటి సంస్థల్ని అసలు పక్కన పెట్టి, వారికి ఇవ్వకుండా మీరు వీరికి ఇవ్వడం తప్పు అని చెప్పి కాగ్ 2014లో నివేదిక ఇచ్చింది అధ్యక్షా.

తమరి ద్వారా తెలంగాణ ప్రజలకు నేను చెప్పదలుచుకున్నదేమంటే చంద్రశేఖర్ రావు గారు 2018-2019 ఆ తరువాత వివిధ సందర్భాలలో మాట్లాడిన మాటలు వారే వారి మెదడునంతా రంగరించి ఒక అద్భుతాన్ని, ఒక అమృతాన్ని తీసి, ఆ అమృతంలో నుండి వారి యొక్క ఆలోచన నుండి సృష్టించినదే ధరణి అని చెప్పారో అది శుద్ధ తప్పు. 2010 సంవత్సరంలోనే IL & FS కంపెనీ ఈ విధానాన్ని ఒరిస్సా ప్రభుత్వానికి చేరవేస్తే, ఒరిస్సా ప్రభుత్వం వారికి కాంట్రాక్ట్ ఇస్తే, వారు నాలుగు సంవత్సరాలు నిర్వహించిన తరువాత కాగ్ నివేదిక నూటికి నూరు శాతం తప్పు పట్టింది. ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడని ఈ లోపభూయిష్టమైన, ఈ సాంకేతిక నైపుణ్యాన్ని ఎందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజల నెత్తి మీద చంద్రశేఖర్ రావు గారు రుద్దారో ఇప్పుడు మనం ఆలోచన చేయాలి. అంటే ఒక రాష్ట్రం నాలుగు సంవత్సరాలు ఈ ప్రయోగం చేసి, ప్రయోగం ద్వారా సత్ఫలితాలు సాధించకపోవడం, దీని వల్ల ప్రయోజనం లేదని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాగ్ తప్పు పట్టిన తరువాత కూడా, చంద్రశేఖర్ రావు గారు దీనిని ఎందుకు తెలంగాణ ప్రజల మీద రుద్దారో తెలంగాణ ప్రజలకు తెలపవలసిన, చెప్పవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా మీద ఉంది అధ్యక్షా.

అధ్యక్షా. ఈ IL & FS కంపెనీ గురించి కొంచెం చర్చించుకోవాలంటే కొంచెం వెనక్కి అంటే 2011కి వెళ్లాలి. 2011లో సత్యం కంప్యూటర్స్, రిలేటెడ్ మేటాస్ అనే సంస్థ.. సత్యం రామలింగరాజు గారు ఆనాడు దేశాన్నే కాదు ప్రపంచాన్నే తప్పు దోవపట్టించి ప్రపంచం ముందు భారతదేశం యొక్క సంస్థలు మోసాలు చేస్తాయనే కేసు వచ్చిందో 2011 సంవత్సరంలో మన పరువు, ప్రతిష్టను మంట గలిపిన సత్యం కంప్యూటర్స్, మేటాస్ ఈ సంస్థలన్ని కూడా ఆరోజు రామలింగరాజు కేసులో ఇరుక్కొని జైలుకు పోయి, ఆ సంస్థలన్నింటిని కూడా దివాళా తీసే పరిస్థితిలో నుండి, ఈ మేటాస్ అనే సంస్థను IL & FS సేకరించింది అధ్యక్షా. సత్యం రామలింగరాజుకు సంబంధించిన సంస్థల్ని IL & FS అనే సంస్థ 2011 సంవత్సరంలో క్రిమినల్ కేసులలో ఇరుక్కొని అందులో ఉన్న సంస్థల్ని IL & FS అనే సంస్థ సేకరించింది. సత్యం రామలింగరాజు, సత్యం రామలింగరాజు

కుమారుడు తేజరాజు గారికి సంబంధించిన సంస్థలు IL & FS సేకరించి ఆరోజు వారిద్దరికీ ఒక బంధము, అనుబంధము ఏర్పడింది. ఆ బంధము, అనుబంధములో కొనసాగింపులో భాగంగా 2018వ సంవత్సరంలో IL & FS సంస్థ గాదె శ్రీధర్ రాజుకు సంబంధించిన ఇంకొక సంస్థ వీళ్లందరూ జాయింట్ వెంచర్ క్రింద తెలంగాణ రాష్ట్రం ఇద్దామనుకున్న ధరణి పోర్టల్ టెండర్‌లో భాగస్వామ్యం తీసుకున్నారు అధ్యక్షా. 2018సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం Portal Development and Maintenance and Control కోసం 2018లో టెండర్ పిలిచింది. ఈ టెండర్ ప్రక్రియలో భాగంగా IL & FS అదే విధంగా, గాదె శ్రీధర్ రాజుకు చెందిన Eccentric, vision Info-Tech కంపెనీలు సంయుక్తంగా కాంట్రాక్ట్ సాధించుకున్నాయి. యువరాజుకు అత్యంత సన్నిహితులు ఎవరో మీకు తెలుసు అధ్యక్షా. యువరాజు వెనకాల ఉండి ముందు గాదే శ్రీధర్ రాజును, ఈయన వెనకాల సత్యం లేదా మేటాస్ కంపెనీలను చేపట్టిన IL & FS సంస్థను ముందర పెట్టి టెండర్‌లో భాగస్వామ్యం చేసి ఆ పని తగ్గించుకున్నారు. ఈ 2017సంవత్సరంలో IL & FS సంస్థ దివాళా తీయడమే కాకుండా క్రిమినల్ కేసులలో వీరు కూడా ఇరుక్కున్నారు అధ్యక్షా. 2011లో సత్యం కంప్యూటర్స్ గానీ, మేటా సంస్థలు గానీ, క్రిమినల్ కేసులలో ఇరుక్కొని జైలుకు పోయిన తరువాత ఆ సంస్థల్ని సేకరించిన IL & FS కూడా 2017లో ఇదే రకమైన కుంభకోణంలో ఇరుక్కొని ఆ కంపెనీకి సంబంధించిన ఎండి రమేష్‌భవ జైలుకు పోయిండు, వైస్ ఛైర్మన్ హరిశంకరన్ జైలుకు పోయిండు, మాజీ ఛైర్మన్ రవి పార్థసారథి జైలుకు పోయిండు. డైరెక్టర్ రామ్‌చంద్ కరుణాకర్.. వీరందరూ కూడా వేలాది కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి ఆ కుంభకోణాలలో దొరికిపోయి వీరందరూ జైలుకు వెళ్ళి పోయారు. 2017వ సంవత్సరంలోనే ఇదంతా జరిగిపోయింది అధ్యక్షా.

3.10 సా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైన ఒక సంస్థ క్రిమినల్, ఆర్థిక నేరాలలో పాల్గొని జైలు శిక్షలు లేదా ఆ సంస్థల మీద ఆరోపణలు ఉన్నప్పుడు, ఆ సంస్థలను టెండర్లలో పాల్గొనకుండా నిషేధించే విధానం మన రాష్ట్రంలో, దేశంలో కొనసాగుతుంది. అయినా, చంద్రశేఖర్ రావు గారి తెలంగాణ ప్రభుత్వం IL & FS ను కూడా Eccentric and Vision Info Tech ఏదైతే ఉందో జాయింట్ వెంచర్‌తో టెండర్ వేసిన వారిని నిషేధించలేదు. వీరికి టెండర్ కట్టపెట్టి, తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఒక కోటి యాభై లక్షల ఎకరాలకు సంబంధించిన లక్షలాది మంది రైతుల భూముల వివరాలను రిజిస్ట్రేషన్లు చేయడం, డాక్యుమెంట్లు చేయడం, రికార్డులు మెయిన్‌టైన్ చేయడం వంటివి అన్ని రకాల బాధ్యతలను పూర్తిగా ఈ సంస్థకు అప్పజెప్పారు. ఇక్కడి నుండి అసలు స్టోరీ మొదలైంది అధ్యక్షా. టెండర్ దక్కించుకున్న IL & FS సంస్థ పేరును టెండర్ అగ్రిమెంట్ అయిన తరువాత మార్చారు. TerraCIS Technologies Ltd subsidiary unit క్రిందికి అగ్రిమెంట్ తీసుకొచ్చారు. టెండర్‌లో పాల్గొన్నప్పుడు ఒక పేరు మీద ఉండి, టెండర్‌లో కాంట్రాక్ట్ వచ్చిన తరువాత దాని పేరు మార్చారు. ఒకవేళ పేరు మార్చాలనుకున్నా మనుషులకు కూడా చట్టంలో ప్రొవిజన్ ఉంది. మన పేరు నచ్చకపోతే ఒక గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి మార్చుకునే విధానం ఉంది. కంపెనీల యాక్ట్‌లో కూడా ఒకవేళ అదే రకమైన కంపెనీ పేరు మార్చుకున్నా తప్పులేదు. ఇక్కడ పేరు మార్చుకున్న తరువాతే తతంగమంతా మొదలైంది. ఈ TerraCIS Technologies Ltd అనే IL & FS subsidiary unit పేరు మారిన తరువాత ఇందులో Falcon SZ అనే ఒక ఫిలిప్పీన్స్ కంపెనీ ఒకసారి 52 శాతం, 28.10.2021 తేదీన 99 శాతం షేర్స్ మొత్తాన్ని ఈ కంపెనీ కొనేసింది. ఈ కంపెనీ కొన్న తరువాత ఎక్కడా కూడా ఆగలేదు. Falcon SZ Falcon Investment అనే సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చింది. Falcon SZ 99 శాతం ఉన్న షేర్‌ని Falcon Investment సింగపూర్ అనే కంపెనీ ఇందులోకి వచ్చింది. మిగిలిపోయిన One percent ను గాదె శ్రీధర్ రాజు కొన్నాడు. ఇతను ఈ కంపెనీకి సీఈఓగా మారారు. అంటే యువరాజు గారి మిత్రులు ఏ విధంగా తెరవెనక నుండి లోపలికి వచ్చి, మొత్తం తమ చేతుల్లోకి

గాదరి శ్రీధర్ రాజు గారిని Falcon Investment Companyకి సీఈఓను చేసి వ్యవహారం మొత్తం వారికి అప్పజెప్పారు. ఇది అంతటితో ఆగలేదు. Falcon Investment Company 99 శాతం షేర్లని 100 శాతం క్రింద వారికున్న మొత్తాన్ని మళ్ళీ అమ్మడం జరిగింది. Sparrow Investments, JW Sky Pvt Ltd, Hillbrook investments దీనికి Rahul Goswamy, Anand Kumar వీరు యాజమానులు. ఈ మూడు కంపెనీలు Hillbrook investmentల నుండి కొనుకున్న కంపెనీ Gateway Fund 2 LP అనే ఇంకొక సంస్థ వచ్చింది. దానిలో నుండి Sparrow investmentల నుండి కొనుకున్న దానిలో నుండి Gateway Fund 2 LP ఇందులోకి వచ్చింది. అంటే, అల్లిబిల్లి కంపెనీలను పెట్టుకుంటూ, ఈ కంపెనీల అన్నింటి ద్వారా చివరికి వారు ఎక్కడికి చేరారంటే, Gateway Fund 2 LP ఈ లొకేషన్స్ అన్ని Rahul Goswamy, Anand Kumar ఉండే కంపెనీ Kame Island అధ్యక్షా. రెండో కంపెనీ Gateway Fund 2 LP British virgin Islands. ఈ కంపెనీల గురించి మీకు చెప్పాలంటే, ఏదైనా ఈ ప్రపంచంలో ఆర్థిక నేరాలు చేయడానికి tax heaven countries అంటారు. ప్రపంచంలో ఏ దేశంలో అయినా, ఏ ప్రాంతంలో అయినా, ఆర్థిక నేరాలకు పాల్పడే కంపెనీలు ఆ దేశానికి full proof ఉంటుంది. ఆ దేశానికి పోయి ఏ నేరం చేసినా, ఆ దేశంతో ఎలాంటి ఒప్పందాలు ఉండవు. అతన్ని పట్టించరు, ఆ కంపెనీ వివరాలు చెప్పరు. దానికి సంబంధించి ఏమి చెప్పరు. అదే విధంగా ఇందులో గాదె శ్రీధర్ రాజు గారి రిలేటెడ్ కంపెనీలు Paradigm Innovations LLC అదే విధంగా Quantella INC ఈ రెండు అమెరికా కంపెనీలు వచ్చాయి. So, ఎక్కడైతే TerraCIS techology Ltd బయలుదేరినా, మన స్టేట్ అగ్రిమెంట్ ఫిలిప్పీన్ దేశం నుండి సింగపూర్‌కు, సింగపూర్ నుండి Cayman Islands కు, అక్కడి నుండి Virgin Islands పోయింది. అమెరికా దేశంలో ఉండే రెండు కంపెనీలు చివరికి ఈ కంపెనీలు, ఈ సంస్థలను నిర్వహించే వాళ్ళు Cayman Islands లో Virgin Islands లో తేలారు. ఈ రెండు దేశాలు ఎలాంటివంటే, ప్రపంచంలో ఏ ఆర్థిక నేరం జరిగినా, ఆర్థిక మూలాలు Panama links ఈ ప్రపంచంలో జరిగినా ఏ పెద్ద ఆర్థిక నేరాలను వెతికినా సంబంధించిన కంపెనీలు ఈ రెండు దేశాల్లో ఉంటాయి. ఆ రెండు దేశాల్లో ఉన్న కంపెనీలు టెరాసిస్.. ధరణి ఏదైతే ఉందో మొత్తం ఆ దేశానికి వెళ్ళిపోయింది. Falcon Investments Private Ltd లో ఉన్న ఓనరు Rahul Goswamy Singapore citizen, Anand Kumar Singapore citizen, Latika Devi Amma Daughter of Radhakrishna Pillai Singapore citizen, Sparrow Investments Private Limited Company అనే కంపెనీ కూడా సింగపూర్ సంస్థలు. అదే విధంగా GWS Sky Private Limited... అనే సంస్థ కూడా సింగపూర్‌దే అధ్యక్షా. అదే విధంగా JWS Sky Private Limited అనే సంస్థ కూడా సింగపూర్‌దే. Paradigm Innovations LLC అమెరికన్ కంపెనీ అధ్యక్షా. అదే విధంగా Hillbrook Investments Limited అనే కంపెనీ పేరు చెప్పిన కదా British Virgin Islands. అదే విధంగా Quantella INC అని చెప్పిన అమెరిక కంపెనీ. Gateway partners II Ltd అనేది Cayman Island ది అధ్యక్షా. అంటే, ఈ మొత్తం కంపెనీలు ఈ రోజు నిర్వహిస్తున్న గాదె శ్రీధర్ రాజుతో సహా వీళ్ళెవ్వరూ ఈ దేశ పౌరులు కారు. ఈ రాష్ట్ర పౌరులే కాదు. ఈ దేశంలో పక్క రాష్ట్ర పౌరులైనా పర్వాలేదు. ఎవ్వరైనా కూడా ఈ రోజు ఈ ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న టెరాసిస్ కంపెనీ పేరు మీద మొదలై, పేర్లు, సంస్థలు మారుకుంటూ, దేశాలు మారుకుంటూ ఈ రోజు Cayman Island కు British virgin Islands ఎక్కడికైతే చేరిందో, ప్రపంచంలో ఆర్థిక నేరాలకు సంబంధించిన tax heaven countries.. ఆ దేశంలో నేరం చేసినవారిని ఎవరూ పట్టుకోలేరు. ఆ దేశం ఎవరికీ వివరాలు ఇవ్వదు. ఈ రోజు మన ధరణి పోర్టల్ అనేది ఆ దేశానికి, ఆర్థిక నేరాలకు పాల్పడే దేశంలో ఉన్న సంస్థ చేతిలోకి మన తెలంగాణ రాష్ట్రరైతాంగం యొక్క సంపూర్ణమైన వివరాలు ఈ రోజు అక్కడికి వెళ్ళిపోయాయి. ఘనత వహించిన 80 వేల పుస్తకాలు చదివి, తన మెదడంత రంగరించి తయారు చేసినా, అమెరికా నుండి

ఐ.టి కంపెనీలో లక్షల కోట్ల రూపాయలు సంపాదించే ఉద్యోగాన్ని వదులుకొని తెలంగాణను ఉద్ధరిద్దామని వచ్చేసిన the great IT Minister కల్వకుంట్ల తారక రామారావు గారి నేతృత్వంలో పిలిచిన ఈ టెండర్‌ను ఏ సంస్థ పిలిచింది. టీఎస్‌టీఎస్ సంస్థ పిలిచింది. ఇది ఐ.టి. మినిస్టర్ ఆధ్వర్యంలో ఉంటుంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వ్యవస్థను నిర్వహించేందుకు టెండర్ పిలవడానికి టీఎస్‌టీఎస్‌కి ఇస్తే, ఈ సంస్థ టెండర్ పిలిచి, ఆ శాఖా మంత్రి కేటీఆర్ గారు గాదె శ్రీధర్ రాజు, రాహుల్ గోస్వామి, ఆనంద్ కుమార్, ఇటువంటి విదేశీ పౌరులు, విదేశీ సంస్థల చేతుల్లో ఉన్న కంపెనీలో ధరణి పోర్టల్ పెట్టడంతో పూర్తిగా భద్రంగా ఎవరికి తెలియకుండా ఇదొక కాంట్రాక్చువల్ అగ్రిమెంట్ అధ్యక్షా. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు భూ యజమాని అయినా నాకు మా ఇద్దరికీ సంబంధించిన వ్యవహారం. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో సీసీఎల్ఏ దగ్గర నా వివరాలు ఉండాలి.

3.20 సా. నాకూ, రెవిన్యూ శాఖకు మాత్రమే సంబంధం ఉండాలి. నాకిచ్చే పాస్ బుక్కు అయినా, ఏ కాగితం అయినా, పహణీ అయినా ఏదైనా రెవెన్యూ శాఖలో నిర్వహించే, రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రభుత్వ అధికారులకు నాకు మధ్యలో ఉండే ఒప్పందాన్ని ఈ రోజు ఒక డిజిటల్ వెబ్‌సైట్‌ను నిర్వహించే నెపం మీద ఈ రాష్ట్రంలో ఉన్న అందరి సమాచారాన్ని తీసుకెళ్ళి..., అక్టోబర్ 2020 లో వీరు ధరణిని మొదలు పెట్టింది నా నియోజకవర్గంలోనే అధ్యక్షా. ఈ ధరణి పోర్టల్‌ని ఆనాడు నేను పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యత మోస్తున్న మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని మూడుచింతల పల్లిలో అక్టోబర్ 29, 2020 నాడు మొట్ట మొదటి సారి చంద్రశేఖర రావు గారు ప్రారంభించారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఈ ధరణికి సంబంధించిన వివరాలను, ధరణి పోర్టల్ నిర్వహణ, మన భూములు, మన లావాదేవీలు, మన భూములకు సంబంధించిన సంపూర్ణ సమాచారం ఈ రోజు ట్యాక్స్ హెవెన్ కంట్రీస్‌లో ఉన్న వ్యక్తులు, ఈ దేశపౌరులు కాని గాదె శ్రీధర్ రాజు చేతిలో, రాహుల్ గోస్వామి చేతిలో, ఆనంద్ కుమార్ చేతిలో, లక్షిత దేవమ్మ చేతిలోకి వెళ్ళిపోయింది. అధ్యక్షా, నేను మిమ్మల్ని అడుగుతున్నాను, రెవెన్యూ శాఖకు, నాకు సంబంధించి మా ఇద్దరి మధ్య ఉండాల్సిన సమాచారం అంతా తీసుకెళ్ళి ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరక్కపోయిన కంపెనీలు IL&FS గానీ, లేదంటే సత్యం కంప్యూటర్స్‌తో ఉన్న రిలేషన్ కానీ, ఆ కంపెనీల్లో ఉన్న ఎం.డిలు, వైస్ ఛైర్మన్‌లు, డైరక్టర్లందరూ 2017లోనే ఆర్థిక నేరాలకు పాల్పడి వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి జైళ్ళలో ఉన్న సంస్థకు చంద్రశేఖర రావు గారు అప్పజెప్పి, ఈ తెలంగాణ రైతాంగ సంపూర్ణ సమాచారాన్ని దేశాలు దాటించారు. ఈ రోజు డేటా ఎంత విలువైందో మీకు తెలుసు కదా అధ్యక్షా. ఒక రిజిస్ట్రేషన్ చేయాలంటే నా ఆధార్ కార్డ్ నెంబర్ ఇవ్వాలి, నా బ్యాంకు ఖాతా ఇవ్వాలి, నా టెలిఫోన్ నెంబరు వంటివన్నీ ఇవ్వాలి. ఈ రోజు ఇవన్నీ కూడా ఎన్‌క్రిప్షన్ అంటే ఒక సీక్రెట్ కోడ్‌లో ఉండాలి. ఆ వెబ్‌సైట్ నిర్వహించే వాళ్ళు కూడా చూడాలనుకున్నా కూడా కనిపించకూడదు. కానీ క్లియర్‌గా వాళ్ళ దగ్గర డేటా కనిపిస్తుంది. ఈ రోజు ఈ నిర్వహణలో, ఈ రాష్ట్రంలో 2020 నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రతి ట్రాన్సక్షన్‌కు సంబంధించి ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా నెంబర్, టెలిఫోన్ నెంబరు అన్నీ వివరాలు పూర్తిగా క్రిస్టల్ క్లియర్‌గా వాళ్ళ చేతుల్లోకి వెళ్ళిపోయి, ఇతర దేశాల సరిహద్దులు దాటిపోయి, ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న దేశాలకు మన రాష్ట్రంలో ఉన్న సంపూర్ణమైన రెవెన్యూ సమాచారం అంతా వెళ్ళిపోయింది. ఇది ఎంత తీవ్రమైన నేరమంటే, ఈ నేరానికి శిక్ష అనేది ఏ స్థాయిలో విధించాలో చట్టాలన్నింటిని కూడా చదవాల్సిన పరిస్థితి ఈ రోజు ఈ రాష్ట్రంలో చంద్రశేఖర రావు గారు కల్పించారు. అధ్యక్షా, ఈ రోజు ఒక ప్రభుత్వం మీద ఇంత నమ్మకంగా ఉండి ప్రజలు తమ సంపూర్ణమైన సమాచారాన్ని ప్రభుత్వం వద్ద పెడితే ఆ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు వారి నమ్మకాన్ని వమ్ము చేసి తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసి, మోసం చేసి క్రిమినల్స్ చేతుల్లో, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న కంపెనీల చేతుల్లోకి సంపూర్ణ సమాచారాన్ని బదిలీ చేశారంటే దీని మీద ఏ రకమైన

విచారణ చేయాలో తెలంగాణ సమాజం మరియు ప్రతిపక్షాలు కూడా ఆలోచించాలి.

అధ్యక్షా, ఈ కంపెనీల్లో ఏ ఒక్క కంపెనీ కూడా ఈ దేశానిది కాదు. ఈ రోజు ఈ సాంకేతిక నైపుణ్యం ధరణి, ఈ-ధరణినో, ఐఎల్ఎఫ్ఎస్ కాదు అధ్యక్షా. తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ దేశంలోనే NIC Webland అనే ఒక వెబ్‌సైట్‌లో, కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న ఇలాంటి డిజిటల్ వ్యవస్థైన ఎన్ఐసి దగ్గర సంపూర్ణంగా ఉంది. ఈ రోజు Good Governance మన దగ్గర ఉంది. మన రాష్ట్రాల్లో, దేశంలో మనం పరీక్షలు మనం నిర్వహిస్తున్నాము అధ్యక్షా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో అద్భుతమైన సాంకేతిక నైపుణ్యం ఉన్న వ్యవస్థ మొత్తం మన ప్రభుత్వంలో ఉంది అధ్యక్షా. మనమే ఇతర దేశాలకు, రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేటట్లు మనం తీసుకున్న నిర్ణయాలను ఈ రోజు పక్క దోవ పట్టించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థైన ఎన్ఐసికి కూడా ఇవ్వకుండా గాదె శ్రీధర్ రాజుకు అప్పజెప్పడం ద్వారా సంపూర్ణమైన సమాచారాన్ని ఇతర దేశాలకు పంపించారు. అందుకే నేను అడుగుతున్నాను అధ్యక్షా, Terracis మొదలైన ఈ లావాదేవి, టెండర్లో సక్సెస్ అయిన IL & FS సంస్థ నుంచి Falcon AC అనే సింగపూర్ కంపెనీకి ఎట్లా పోయింది, Philippines company ఎట్లా పోయింది, అక్కడి నుంచి Falcon Investments ఎట్లా పోయింది, అక్కడి నుంచి Sparrow investments ఎట్లా పోయింది, అక్కడి నుంచి JW Sky Private Limited ఎట్లా పోయింది, అక్కడి నుంచి Gateway Fund II LP కి ఎట్లా పోయింది, అదే విధంగా Hillbrook Investments సంస్థకి ఎట్లా పోయింది, అదే విధంగా, Paradigm Innovations LLC కి ఎట్లా పోయింది, అదే విధంగా, Quantel Inc. కి ఎట్లా పోయింది? ఇవన్నీ సంస్థలు ట్యాక్స్ హెవెన్ కంట్రీస్ అయిన Cayman Islands కానీ, British Islandsకి కానీ ఈ సమాచారం చేరిన తరువాత..... ఇంకా అద్భుతం ఏంటంటే ఎన్నికల ముందు చంద్రశేఖర రావు గారు వాదించడమే కాకుండా మేము దీన్ని మారుస్తాము, మార్పు తీసుకువస్తాము అని చెబితే మమ్మల్నందరిని కూడా బంగాళాఖాతంలో వేయ్యమని వారు తిట్టారు అధ్యక్షా. అసలు వారు ఒంటి కాలు మీద ఎగురుతున్నప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఎన్నికల సమయంలో ఆయన మేనిఫెస్టో చెప్పుకున్నారు, ఆయన ప్రజలకు ఏమైనా చెప్పుకుంటారు. మా ఎలక్షన్‌కు మేము విధి విధానాలతో ప్రజలకు ఒక మంచి పారదర్శకమైన పరిపాలన అందిస్తామని చెప్పాము. మా మీద కోపము, కారణము, ఆవేశము, వారు ఆవేశంతో ఊగిపోతుంటే ఉపన్యాసాల్లో నాకు కొంత అర్థం కాలేదు అధ్యక్షా. ఈ రోజు ప్రభుత్వంలోకి వచ్చి పరిశీలించిన తరువాత ఎన్ని ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు కావచ్చు, లేకపోతే భూదాన్ భూములు కావచ్చు, లేకపోతే ప్రైవేట్ భూముల యజమానుల పేర్లు మార్చే విషయంలో కావచ్చు వాళ్ళు చేసిన అరాచకం, దురాగతం, దుర్మార్గం ఏ స్థాయిలో ఉందంటే మనం చెప్పలేనంత స్థాయికి ఈ రోజు ఇది చేరింది. అందుకే దానికి ఉదాహరణ క్రింద నేను రెండు మూడు ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. ఏ చట్టమైతే..., ఈ టెండర్ అగ్రిమెంట్ ప్రకారం అధ్యక్షా, E-Dharani TerraCIS Contract Agreement 9.20 అగ్రిమెంట్ క్లాజ్‌లో ఉన్నది. The IA (Implementing Agency) should to be the best of its efforts avoid any change in the organization or structure proposed for execution of this contract or replacement of any manpower resource appointed. If the same is however unavoidable, IA shall promptly inform the purchaser in writing, and the same shall require subsequent approval by the purchaser.

ఇందులో ఏలాంటి మార్పులు చేర్పులు చేయలన్నా, యజమానులు మారాలన్నా, పని చేసే స్థలం మారాలన్నా ప్రభుత్వం ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టంగా ఈ అగ్రిమెంట్ 9.20 క్లాజులో ఉంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఈ రకంగా ట్యాక్స్ హెవెన్ కంట్రీస్‌లో ఉండే ఈ సంస్థలకి, ఇతర దేశాలకు సంబంధించిన కంపెనీలకు మన సమాచారం వెళ్ళింది అధ్యక్షా.

అదే విధంగా, In 9.20. Sub-clause 4, all manpower resources are deployed by the IA (Implementing Agency) for execution of this contract must strictly adhere to the attendance, reporting procedures and make their services available as agreed upon for the entire reporting period at the purchasers office location ఇక్కడ పర్చేజర్ అంటే రెవెన్యూ డిపార్టుమెంట్, సిసిఎల్ఏ. ఐఏ అంటె ఈ రోజు ఫాల్కాన్ ఇన్వెస్ట్‌మెంట్స్ లేకపోతే టెరాసిస్ ఏదైతే ఉన్నదో అది Implementing Agency అధ్యక్షా. Implementing Agency తరఫున గాదె శ్రీధర్ రాజు రెప్రజెంట్ చేస్తారు, పర్చేజర్ క్రింద సిసిఎల్ఏ కమిషనర్ యాక్ట్ చేస్తారు. వీళ్ళు ఎవరినన్న ఇందులోకి తేవాలన్న పర్చేజర్ దగ్గర మొదట అనుమతి తీసుకోవాలి. వీళ్ళు ఈ సాఫ్ట్‌వేర్‌లో ఏ పని చేసినా, జరుగుతున్న ట్రాన్సాక్షన్స్, రిజిస్ట్రేషన్, మెయిన్‌టేన్ చేస్తున్న రెవెన్యూ రికార్డ్సు అన్నీ కూడా ప్రభుత్వ అగ్రిమెంట్ ప్రకారం పర్చేజర్ లోకేషన్ అంటే ప్రభుత్వ ఆఫీస్‌లో ఉండి పని చేయాలి. కానీ అదే కాకుండా 9.20.6... The IA shall provide and deploy to the purchaser's office location for carrying out the work.

3.30 సా. ఈ రెండు సెక్షన్‌ల ప్రకారం వారు నిర్వహిస్తున్న ఈ టెరాసిస్ అనే సంస్థ రెవెన్యూ శాఖకు సంబంధించిన సిసిఎల్ఏ ఆఫీసులో కూర్చోని పని చేయాలి. కానీ ఈ రోజు నాకు అధికారుల నుండి నాకు అందుతున్న సమాచారం.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయం బయట ఉన్నది పక్క రాష్ట్రంలో విజయవాడలో ఉంది, పక్క రాష్ట్రంలో బెంగుళూరులో ఉంది, పక్క రాష్ట్రంలో ఢిల్లీలో ఉన్న గుర్గావ్‌లో ఉంది, పక్క రాష్ట్రంలో నార్త్ ఈస్టన్ స్టేట్స్....., ఈశాన్య రాష్ట్రాలలో కూడా మన తెలంగాణ రాష్ట్ర ధరణి పోర్టల్‌కు సంబంధించి లోపటికి రావడం, బయటికి పోవడం ఏం కావాలన్నా, ఈ రాష్ట్రాలతోబాటు విదేశాల నుండి కూడా ఉందేమోనని ఈరోజు పరిశీలించవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో టెండర్ ఒప్పందంలో ప్రభుత్వ కార్యాలయం నుండే ఈ ధరణి పోర్టల్ నిర్వహించాలన్న కండిషన్ ఉల్లంఘించి, పోనీ తెలంగాణ రాష్ట్రంలోనే ఏదో ఒక ఆఫీసులో నుండి నిర్వహించారా అంటే లేదు అధ్యక్షా. విజయవాడ నుండి నిర్వహించారు, బెంగుళూరు నుండి, ఢిల్లీలో ఉన్న గుర్గావ్ నుండి నిర్వహించారు, ఈశాన్య రాష్ట్రాల నుండి నిర్వహించారు, ఇన్ని ప్రాంతాల నుండి ఈ రోజు భద్రంగా ఉండవలసిన నాయొక్క సంపూర్ణమైన సమాచారం, నాకు ఈ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతోటి నా భూములకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం దగ్గర పెడితే, ఆ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి సంపూర్ణ సమాచారాన్ని ఆ నాటి ప్రైవేటు వ్యక్తులకు, ఈ రాష్ట్రంలో కాని వాళ్లను, ఈ దేశంలో కాని వాళ్లను, ఈ దేశంలో లేని కంపెనీలకు, దేశ పౌరులు కాని వారికి అప్పజెప్పి ఈరోజు ఈ రాష్ట్ర ప్రజల యొక్క నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఖూనీ చేయడమే కాకుండా ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడు. దాని కోసం ఎంత కఠినంగానైనా వీళ్ల పట్ల ప్రభుత్వాలు వ్యవహరించాల్సిన అవసరమున్నది. ఇంత విలువైన సమాచారం, ఇతర దేశాలకు ఇంత విలువైన సమాచారాన్ని చేరవేస్తూ... ఇవ్వాళ మనం దీనిని ఎలాగైనా సవరించుకొని దీనిని ఎలాగైనా బాగు చేసుకోవాలని మా సమాచారాన్ని బయట ఎవరికైనా ఇస్తే కేంద్ర ప్రభుత్వం సవరించిన డేటా ప్రొటెక్షన్ యాక్టు, 2023 ప్రకారం దేశ పౌరుల వ్యక్తిగత, ఇతర సమాచారం ఏదైనా ఆ వ్యక్తి యొక్క అనుమతి లేకుండా సేకరించడం నేరం, చట్ట విరుద్ధం. అలా సేకరించిన డేటాను చట్టబద్ధంగా ఆ చట్టంలో చెప్పిన వ్యక్తి ప్రకారమే వినియోగించాలి. ప్రభుత్వానికి ప్రజల మధ్య ఉండాల్సిన విశ్వసనీయత లేకుండా నిబంధనలను ఉల్లంఘించారు. Violation of fiduciary relation between Government and citizen. కేంద్ర ప్రభుత్వం వ్యక్తుల సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, వ్యక్తుల సమాచారాన్ని ప్రభుత్వం ఏదైనా పథకం కోసం గాని ఏదైనా అంశంలో సేకరించినప్పుడు ఆ వ్యక్తి అనుమతి లేకుండా ఆ వ్యక్తికి తెలియకుండా ఎవ్వరికి ఇవ్వకూడదని మన చట్టాలు

చెబుతున్నాయి. మరి ఈరోజు లక్షలాది మంది, కోట్లాది మంది చేసుకున్న రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్లు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతాలు, టెలిఫోన్ నంబర్లను టోటల్‌గా చంద్రశేఖర్‌రావు గారు, కల్వకుంట్ల తారక రామారావు గారు మరియు వారి అనుంగు సహచరులైన గాదె శ్రీధర్‌రాజు చేతి ద్వారా రాహుల్ గోస్వామి నుంచి మొదలు పెడితే ఈ రక, రకాల వ్యక్తుల చేతులకు, ఇతర దేశాలకు ఈ సమాచారాన్నంతా పంపించారు. మేము సంవత్సరం మొత్తం సాంకేతిక నిపుణులతో, రాజకీయ పార్టీలతో, రైతు కూలీ సంఘాలతో ప్రతి ఒక్కరితో ఎందుకు చర్చించాము? ఇంత తీవ్రమైన నేరం జరిగినా, నేరం జరగడానికి అవకాశం కలిగించిన ధరణి.........చంద్రశేఖర్‌రావు, తారక రామారావు గారి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్లాలని మా రెవెన్యూ శాఖ మంత్రిగారు కొన్ని వందల మీటింగులు పెట్టడం జరిగింది తప్ప ఆషామాషీగా ఈ చట్టం సభ ముందుకు రాలేదు. ఈ చట్టం ఈరోజు ఈ సభ ముందుకు వచ్చిందంటే ఎన్నో నిద్రలేని రాత్రులు, కొన్ని వందల గంటలు అధికారులు, మేమందరం....నా పాత్ర పరిమితమైనా వాళ్లు చేస్తున్న పనిని ప్రోత్సహించడం ఒక ముఖ్యమంత్రిగా నేను చేసిన పని గాని ఇక్కడ కూర్చున్న అధికారులు గాని కమిటి గాని, రిటైర్డ్ అధికారులు గాని సంబంధిత మంత్రి గాని, వాళ్లు కొన్ని వందల గంటలు రోజుల కొద్దీ దీని మీద చర్చించి దీనిని క్షుణ్ణంగా పరిశీలించి ఈ "భూ భారతి–2024" చట్టాన్ని ఈ సభలోకి తీసుకొచ్చి దీని పట్ల ఒక మంచి చర్చ జరగడం ద్వారా మేం అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్ల కాంట్రాక్టు పూర్తి చేసి ఎన్ఐసికి నిన్న, మొన్ననే బదిలీ చేశాము. వాళ్లకు టెండర్ అగ్రిమెంటు ఉండి బదిలీ చేయలేని పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థకు ఈ సమాచారాన్ని ఒక నెల క్రితం బదిలీ చేయడం జరిగింది. ఇవ్వాళ టెరాసిస్ అనే సంస్థకు చెందిన గాదె శ్రీధర్‌రాజు ఎన్ఐసికి సహకరించడం లేదు. ఎందుకంటే ఈ డేటా మొత్తం ట్రాన్స్‌ఫర్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ రంగ సంస్థను నిర్వహించాలంటే తన దగ్గర ఉన్న సమాచారాన్ని మొత్తం ఈ కేంద్ర ప్రభుత్వ సంస్థకు బదిలీ చేస్తే తప్ప ఈరోజు అది నిర్వహించలేని పరిస్థితి ఉన్నది. ఎందుకు మేం కొంత కాలం మౌనంగా ఉన్నామంటే ఇప్పుడు ఏ మాత్రం ఇందులో ఏ కేసులో ఇంకేదో విచారణకు ఆదేశిస్తే, ఒక్క కేమాన్ ఐలాండ్స్, వర్జీనియా, బ్రిటిష్ వర్జీనియా వంటి దేశాల నుంచి ఒక్క క్లిక్ కొడితే మన దగ్గరున్న సమాచారం మొత్తం క్రాష్ అయిపోతుంది. మన దగ్గర ఉండే సర్వర్లన్నింటిని డౌన్ చేస్తే వాటిని రిపేర్ చేసుకోవడానికి, రెస్టోర్ చేసుకోవడానికి లేదా భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి రోజులు పట్టొచ్చు, నెలలు కూడా పట్టొచ్చు.

ఇంత కుట్రపూరితంగా ఒక వ్యక్తి చేతిలో, యువరాజుగారిని ఆ రాజులు ఇంప్రెస్ చేసి ఉండవచ్చు. ఏ రాజుగారికి ఆ రాజులు అత్యంత సన్నిహితులు కుడిభుజం,ఎడమ భుజమై ఉండవచ్చు. కానీ మనందరి సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాలను ఒక వ్యక్తి చేతిలో పెట్టి రాష్ట్రాలను దేశాల సరిహద్దులను దాటించి ఏ దేశంలోనైతే ఎలాంటి శిక్షలు వేయడానికి, నేరగాళ్లను మనం పట్టుకోవడానికి ఒప్పందంలేని దేశాలకు పంపించారు. నేను ఈ రోజు మీకు చెబుతున్నాను. పార్లమెంటు సభ్యుడిగా కొన్ని వందల లెటర్లు రాస్తే ఆ దేశాలకు నేను మనుషులను పంపించాను. డేటా సేకరించడానికి డబ్బులు కట్టి అయినా తీసుకొని రండని యు.ఎస్ నుంచి నా మిత్రులను ఆ దేశానికి పంపించాను. వాళ్లు ఇవ్వలేదు. నేను దీని మీద రీసర్చ్ చేసినప్పుడు నా దగ్గర చాలా వివరాలు ఉన్నాయి. వాళ్లు ఎన్ని రకాల..... రిజిస్ట్రేషన్స్ అనేవి డే టైమ్‌లో జరుగుతాయి. మనం స్లాట్ బుక్ చేసుకుంటాము. నార్మల్‌గా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అవసరమనుకుంటే రాత్రి 8.00గంటల వరకు రిజిస్ట్రేషన్స్ అవుతాయి. రాత్రి 9గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు రిజిస్ట్రేషన్లు జరిగిన డాక్యుమెంట్లు ఉన్నాయి. అర్ధరాత్రిపూట ఏ ప్రభుత్వ అధికారి డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్లు చేశారు? అర్ధరాత్రి డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసే వ్యవస్థ మన రాష్ట్రంలో ఉందా? ఏ చట్టం ప్రకారం అర్ధరాత్రి పూట డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ అయ్యాయని నేడు మనం విచారణ చేయాల్సిన అవసరం లేదా? ఎందుకు ఈరోజు

వాళ్ళు అక్కడ నిల్చొని చర్చ జరగనివ్వకుండా, భూభారతి-2024 మీద చర్చనే జరగవద్దు, ససేమిరా జరగొద్దు, ముఖ్యమంత్రిగారు ఒకవేళ మాట్లాడితే ఈ బండారం బయటపడుతుంది ఎలాగైనా అడ్డుకోవాలని ఎన్ని రకాల ప్రయత్నాలు చేశారనేది మీరు చూశారు కదా?

ధరణి వెబ్‌సైట్ వచ్చిన తర్వాత కొన్ని డాక్యుమెంట్లు నేను చెప్పదల్చుకున్నాను. మిత్రుడు మహేశ్వరరెడ్డిగారు కూడా సభలో ఉన్నారు వారు కూడా వినాలి. కిషన్‌రెడ్డిగారు ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు ఆయన సొంత గ్రామమైన తిమ్మాపూర్‌లో భూదాన్ భూములకు సంబంధించి కంప్లైంట్ చేశారు. వందఎకరాల భూదాన్ భూమిని డాక్యుమెంట్లు మార్చే పరిస్థితి ఉన్నది, వాటిని కాపాడండి అని కంప్లైంట్ చేశారు. ఈరోజు కిషన్‌రెడ్డిగారు కేంద్రమంత్రిగా ఉన్నారు. గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి. కందుకూరు మండలం, తిమ్మాపూర్ గ్రామంలోని భూదాన్ భూములకు సంబంధించి కిషన్‌రెడ్డిగారు ఫిర్యాదు చేసినా, కిషన్‌రెడ్డిగారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడే ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీద ప్రైవేటు భూముల పేర్ల మీద భూదాన్ భూములను మార్చి భూములను అమ్మివేసి దాన్ని వెనకాల ఉన్నదెవరో తేలాలి. నేను వచ్చిన తర్వాత ఎఫ్ఐఆర్ చేయించాను. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత కిషన్‌రెడ్డిగారి ఫిర్యాదును.. ఒక కేంద్ర మంత్రి అనే భయం లేకుండా .. గతంలో ఆయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయన స్వంత గ్రామంలో వంద ఎకరాల భూదాన్ భూముల గురించి కిషన్‌రెడ్డిగారు ఫిర్యాదు చేస్తే కిషన్‌రెడ్డిగారి ఫిర్యాదును కూడా లెక్కచేయకుండా భూములను ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీద మార్చివేశారు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే నేను కేసు వేయించాను. పోకల్‌వాడలో ప్రభుత్వ భూములను ప్రైవేటుకు ధరణి పోర్టల్ ద్వారా.. రెండు ఉదాహరణలు చెబుతున్నాను. కొన్ని వందల వేలు ఉన్నాయి. రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ లాంటి జిల్లాలే కాదు ఇతర ప్రాంతాలలో కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను యజమానుల పేర్లను మార్చడమే కాదు కొత్తకొత్తవన్నీ తయారు చేసి వాటన్నింటిని కూడా, సిద్దిపేట రకరకాలుగా ఒక్కదగ్గరని కాదు, నాగారం ఒక ప్లేస్ అని కాదు. నేను ఎందుకు కిషన్‌రెడ్డిగారిది ప్రస్తావిస్తున్నానంటే నేడు ఆయన యూనియన్ కేబినేట్ మినిస్టర్, ఆయన స్వంత గ్రామంలోని భూములకు సంబంధించి ఆయన ఫిర్యాదు చేస్తే కూడా భయం లేకుండా భూదాన్ భూములను బదిలీ చేసి ప్రైవేటు వ్యక్తులకు పట్టా భూముల క్రింద రిజిస్ట్రేషన్లు చేశారు, నేను వచ్చిన తర్వాత కిషన్‌రెడ్డిగారు కూడా ఫిర్యాదు చేస్తే దీని మీద చర్యలు తీసుకోకపోతే ఎట్లా అని నేను ఎంక్వైరీకి ఆర్డర్ ప్లేస్ చేసి క్రిమినల్ కేసు బుక్ చేశాను. ఈ విధంగా ప్రతిదగ్గర ఒక్కొక్కటికాదు పోకల్‌వాడలో కానీ ఇతర ప్రాంతాలలో కానీ చాలా ప్లేస్‌లు చాలా ఎఫ్ఐఆర్‌లు కొన్ని మనం పెట్టాము. గంధంగూడ గ్రామం కానీ నేను వచ్చిన తర్వాత నా దృష్టికి వచ్చిన వాటిని ఈ క్రిమినల్ కేసులను .. ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములను.. ఈ వెబ్‌సైట్ ఓనర్‌కి ఎంత స్వేచ్ఛ ఉందంటే ఎక్కడైనా కూర్చోవచ్చు. ఎప్పుడైనా ఏమి కావాలన్నా ధరణి పోర్టల్‌కి వెళ్లిపోయి మహేశ్వరరెడ్డిగారి పేరు మీద ఉన్న భూమిని శంకర్‌గారి పేరు మీదకు మార్చవచ్చు. శంకర్‌గారి పేరు మీద ఉన్న భూమి రేవంత్‌రెడ్డి పేరు మీద మార్చవచ్చు. 30ఎకరాలు ఉన్న భూమిని మూడెకరాలు చేయవచ్చు. మూడెకరాలు ఉన్న భూమిని మూడు గుంటలు చేయవచ్చు. ఏమి కావాలన్నా స్వైరవిహారం చేసే అధికారం ఆ ప్రైవేటు ఏజెన్సీ వాళ్లకు ఇచ్చి .. నేడు పూర్తిగా రాష్ట్రంలో ఉండే భూమి అంటేనే భయపడేటట్లు, భూమి అంటేనే మాకు ఉంటుందో ఉండదో అని అభద్రత భావంలోకి నెట్టేసే ధరణి చట్టాన్ని తీసుకొచ్చి ఈరోజు మొత్తం లోపభూయిష్టంగా వీటిని తయారు చేస్తే గత సంవత్సరం నుంచి చాలా సార్లు ఇంకెప్పుడు మీరు కొత్త చట్టం తెస్తారయ్యా అని చాలామంది మమ్మల్ని అన్నారు. అవగాహన చేసుకోవడానికి కూడా సమయం కావాలి.

3.40 సా. ఇంకెప్పుడు తెస్తారయ్యా మీరు. అని చాలాసార్లు చాలామంది మమ్మల్ని అడిగారు. ఇంకెప్పుడు కొత్త చట్టం తెస్తారని అడిగారు. అవగాహన చేసుకోవడానికైనా సమయం కావాలి అధ్యక్షా. ఈరోజు ఇంత కీలకమైన, ఇంత

ప్రతిష్టాత్మకమైన భూ భారతీ-2024 చట్టం సభలోకి వచ్చినప్పుడు ప్రధాన ప్రతిపక్షం బాధ్యత ఏమిటీ అధ్యక్షా? నిజంగా ధరణి అద్భుతవే అయితే, భూ భారతీ లోపభూయిష్టమో, లేకపోతే రాజకీయ కారణాలతో ఈ ప్రభుత్వం ప్రవేశపెడితే మమ్మల్నీ అడగాలి, మమ్మల్నీ కడగాలి, మమ్మల్నీ అన్ని రకాలుగా నిలదీయాలి కదా అధ్యక్షా. ప్రతిపక్ష నాయకుడిగా వారు సభలోకి రావాలి కదా. ఎందుకంటే, మా అందరికంటే ఉద్యమకారుడిగా వారికి ఎక్కువ అవగాహన ఉంది. 80వేల పుస్తకాలు చదివిన అనుభవం ఉందని వారు పదే, పదే చెప్పినప్పుడు, ఆ 80వేల పుస్తకాల సారాంశాన్ని రంగరించి వారి మెదడును కూడా కరిగించి, వారు సృష్టించిన అద్భుతం, అమృతం ఆ ధరణి గురించి వారు వచ్చి, లేదా వారి పార్టీ తరపున సంపూర్ణంగా మాట్లాడి ఉంటే బాగుండేది కదా. మాట్లాడితే, ఈ భూ భారతీ మీద చర్చ జరిగితే వాళ్ల భూ భాగోతం బయట పడుతుంది, వాళ్ల బండారం బయట పడుతుంది, మళ్లీ ఇంకొక కొత్త విచారణలను, కేసులను ఎదుర్కొని జైళ్లకు వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లో దీనిపై చర్చ జరగవద్దని ఒక తొండి పంచాయితీ తీసుకొచ్చి పెట్టారు.

అధ్యక్షా, తమరి నాయకత్వంలో బిజినెస్ అడ్వజరీ కమిటి సమావేశం జరిగింది. మేము అందరం కూడా వచ్చాము. ఆరోజు గంటల కొద్దీ మాట్లాడాము. తొమ్మిది అంశాలతో కూడుకున్న రిప్రజెంటేషన్ తీసుకువచ్చి వాళ్లు మీకు ఇచ్చారు. ఈ, ఈ అంశాల మీద మేము చర్చించాలని అనుకుంటున్నాము. వీటిని తీసుకోవాలని. తొమ్మిదిలో ఈ ఈ-కార్ రేస్ గురించి అడిగారా అధ్యక్షా? ప్రస్తావనైనా తీసుకువచ్చారా? పోనీ వారు ఈరోజు ఏం వాదన తెస్తున్నారు. ఎఫ్ఐఆర్ రెండు రోజుల కింద అయింది. కాబట్టి, మాకు ముందు తెలియదని.

అధ్యక్షా, 2023 డిసెంబర్ నుండి, డిసెంబర్ ఏడు తారీఖు, మా ప్రభుత్వం ఏర్పాటు చేసి నేను బాధ్యత తీసుకున్న రోజు. మూడు, నాలుగు రోజుల తరువాత ఆ ఎఫ్ఈఓకు సంబంధించిన ప్రతినిధి నా దగ్గరకు వచ్చి గతంలో మేము కెటిఆర్ గారితో ఈ రకమైన ఒప్పందం చేసుకున్నాం. మాకు లావాదేవీలున్నాయి, మాకు వ్యవహారం ఉంది. దీనిని కొనసాగించాలని నా దగ్గరకు వచ్చాడు. ఇప్పటిదాకా అక్కడ ఫోటో ప్రదర్శిస్తున్నారు. అఫీషియల్‌గా చీఫ్ మినిస్టర్‌గా నేను అపాయింట్‌మెంట్ ఇచ్చాను. ఏ సంస్థ అయినా, ఏ వ్యక్తి అయినా ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి ఉంటే, ఈ రాష్ట్రంలో ఏదైనా అంశాన్ని ప్రస్తావించదలచుకుంటే.., ఫ్రీగా ప్రజలకు ప్రజా దర్బార్ నిర్వహించాం. ధూల్‌పేటలో గుడుంబా అమ్ముకునే వారు కావచ్చు, లేదా ఇంకా ఎక్కడైనా ఏదైనా నేరంలో ఇరుక్కొని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కావచ్చు. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు వచ్చి చెప్పుకునే స్వేచ్ఛ ఇచ్చాను. అతను ఎదుర్కొంటున్నది నిజమైన ఆరోపణనేనా, నిజమా? కాదా. వాస్తవమా? అవాస్తవమా, ఎవరు వచ్చినా చెప్పుకునే స్వేచ్ఛ ఇచ్చాను. నా ఇంటి దగ్గర నేను ప్రతిరోజు వందలాది మందిని కలుస్తాను. సచివాలయంలో కలుస్తాను, మీకు తెలుసు. నాలుగు కానీ, ఎనిమిది గానీ, తొమ్మిది గానీ వందల మంది వచ్చినా ప్రతి ఒక్కరినీ కలుస్తాను. ప్రతి ఒక్కరితో ఫోటో దిగుతాను. ఈ ఎఫ్ఈఓకు సంబంధించిన ప్రతినిధి ఈ-కార్ రేస్‌ల గురించి చర్చించాలంటే నేను అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఎందుకు ఉంటా అధ్యక్షా? ఏముంది అధ్యక్షా? ఆ ఫోటో నేనే దిగాను. నేను వాళ్లని పిలిచాను. వాళ్లు వచ్చి కలుస్తామంటే రమ్మన్నాను. వచ్చి కలిశారు. కలిసిన తరువాత ఈ విషయం ప్రస్తావించారు. ఈ విషయం ప్రస్తావిస్తే నేను అడిగాను. నాకేమి సంబంధమయ్యా, మాకేమి సంబంధం దీంట్లో, ప్రభుత్వం ఎందుకు డబ్బులు ఇస్తదని. లేదు సార్, కేటీఆర్ మేం చీకట్లో మాట్లాడుకున్నాం. మాదంతా సెట్ అయిపోయింది సార్. జర్రా మీరు ఊ అంటే ఇగ ఏసేసుకొని వెళ్లిపోతాం సార్ ఒక రూ.600కోట్లు. జర ఊ అనరాదు సార్ అని వచ్చారు.

ఊ అనేముందల ఫస్ట్ అయితే అధికారులను అడుగుదామని చెప్పి, ఆయన చెప్పిన తరువాతనే దీని వెనకాల ఉన్న వ్యవహారం ఏందీ అనేది నేను అధికారులను

పిలిచి అడిగాను. ఆ ప్రతినిధి వచ్చి నన్ను కలిసి నువ్వు ఊ అని అనమని అడుగకపోతే నా దృష్టికి ఇంత తొందరగా వస్తుండెనో, రాకపోతుండెనో నాకు తెలువదు. పూర్తి వివరాలు నేను ఎందుకు ఇక్కడ చర్చిస్తలేను అంటే, ఒకటి – ఏసీబీ విచారణ చేస్తోంది, కేసు అయింది. రెండు – హైకోర్టుకి కేటీఆర్ గారు వెళ్లారు. ఈ రెండు శాఖలు నా దగ్గరనే ఉన్నాయి. ఎంఏయుడి-హెచ్ఎండిఏ ఒక శాఖ నా దగ్గరనే ఉంది. పోలీస్ శాఖ నా దగ్గరనే ఉంది. విచారణ చేసే శాఖ కూడా నా దగ్గరనే ఉంది. ముఖ్యమంత్రిగా నేను సభలో ఎక్కువ, తక్కువ వివరాలు మాట్లాడితే విచారణ అధికారులు దీని ప్రభావితానికి లోనై నామీద కక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని తారక రామారావు గారు ఈ అంశాన్ని కోర్టులో అడ్వాంటేజీగా వాడుకుంటడు అని చెప్పి నేను ఎక్కువ వివరాలు మాట్లాడటం లేదు.

నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. 2023 డిసెంబర్.. నాకు తారీఖు సరిగ్గా గుర్తు లేదు. నేను ఆ డేట్స్ అన్నీ తీసి ఇస్తాను. 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్, ఏసీబీ ఎఫ్ఐఆర్ చేసే వరకు క్రానలాజికల్‌గా, జరిగిన అన్ని వివరాలను తొందరలోనే నేను ప్రజలందరికీ వివరిస్తా. ఆ సంస్థకు సంబంధించిన ప్రతినిధి నన్ను కలిసి, నాకు వాళ్లతో జరిగిన లోపాయికారి ఒప్పందాల గురించి చెప్పి, దీనిని నువ్వు సహకరించాలని చెప్పి అడిగినప్పుడు, శాఖ నుండి సమాచారాన్ని తెప్పించుకొని. ఇది తెలంగాణ రాష్ట్రప్రజలకు సంబంధించిన సొమ్ము, హైదరాబాద్ నగర అభివృద్ధి కోసమే వాడాలి. కొద్దిమంది దోచుకుంటే కుదరదు అని చెప్పి. దానికి సంబంధించి వివిధ సందర్భాలలో అధికారుల నుండి సమాచారం తెప్పించి, అధికారులకు పై అధికారులు నోటీసులిచ్చి, వాళ్లు ఇచ్చిన రిప్లైల ఆధారంగా దానిని విచారణ చేపట్టాలని ఈరోజు ఫిర్యాదు చేశాము. సంవత్సరం నుండి నానుతున్న సబ్జెక్ట్. సంవత్సరం నుండి పత్రికల్లో వ్రాస్తున్న సబ్జెక్ట్. సంవత్సరం నుండి టి.వి.ల్లో, పేపర్లల్లో చర్చ జరుగుతున్న సబ్జెక్ట్. నాలుగు సమావేశాలు జరిగినాయి అధ్యక్షా. మన ప్రభుత్వం వచ్చాకా తమరి నేతృత్వంలోనే. తమరు స్పీకర్ అయిన తరువాత ఈ శాసనసభ సమావేశం ఒక్కసారి కాదు, నాలుగుసార్లు జరిగింది. ఇది నాలుగవ సమావేశం. నాలుగు సమావేశాల్లో ఏరోజైనా ఫార్ములా ఈ-రేస్ గురించి బిఆర్ఎస్ ఎప్పుడైనా మాట్లాడిందా అధ్యక్షా? ప్రపంచంలో, చంద్ర మండలంలో ఉండే ధూళి-దుమ్ము గురించి, అనకాపల్లి నుండి అమలాపురం వరకు, అమెరికా వరకు కేటీఆర్ గారు అన్ని విషయాలు మాట్లాడిండు. ట్విట్టర్ పిట్ట రోజు విషయాలను ప్రస్తావించారు. ఏ రోజైనా ఈ ట్విట్టర్ పిట్ట ఈ ఫార్ములా ఈ-రేసు గురించి ఎప్పుడైనా మాట్లాడారా అధ్యక్షా?

నిన్న సాయంత్రం నుంచి ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరగాల్సిందే, ఈ సభను నడవనీయం.. ఏంది అధ్యక్షా ఈ దురహంకారం? 2023 డిసెంబర్‌లో ఓడించి అధికారంలోంచి దించారు. ఇంకా వాళ్ల అహంభావం తగ్గలేదని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు గుంజుకున్నారు. అయినా ఇంకా వీళ్ల అధికారం పోయినా మారలేదు. డిపాజిట్లు పోయినా మారలేదు. ఈరోజు మెదడు కూడా పోయినట్లు ఉంది అధ్యక్షా, వాళ్లు చేస్తున్న అల్లరి, చిల్లర పనులు చూస్తుంటే. అధ్యక్షా, మనం బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులం. ఇంత కీలకమైన సమస్యపై చర్చ జరుగుతున్నప్పుడు. ఈ చర్చను కొనసాగించి, చర్చ పూర్తయిన తరువాత చర్చ తీసుకోమని అడిగేదుండే.

తమరు అనుమతిస్తే ఏదైనా.. ఈయాల నేను ఎందుకు ఇక్కడ మొత్తం వివరాలు చెప్పలేకపోతున్నాను అంటే, ఒక పక్కన ఏసీబీ విచారణ చేస్తోంది. రెండవ పక్కన కోర్టులో అతను వాదనలు వినిపిస్తున్నాడు. నేను ఏ సమాచారం, అవసరానికి మించి వాస్తవాలను ఏది మాట్లాడినా, ముఖ్యమంత్రిగా ఈ రెండు శాఖలు నా పరిధిలోనే ఉన్నాయి. కాబట్టి, ఆ శాఖలను ప్రభావితం చేస్తానని చెప్పి ఏదైనా అనుకునే అవకాశం ఉంటది. కాబట్టి, నేను ఆ వివరాల జోలికి వెళ్లడం లేదు.

మీద్వారా ఇన్ని వివరాలు చెప్పిన నేను ఒకటే కోరుకుంటున్నాను. ఫార్ములా ఈ-రేస్‌కు సంబంధించి వారు

పట్టుపడుతున్నారు. ఒకసారి అధికారులతో, ఒకసారి కోర్టులను అంచనా వేసుకున్నాక. మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఇక్కడైనా, ఎక్కడైనా. శాసనసభలో చర్చించడానికి ఒకవేళ వారికి ఏమైనా ఇబ్బందులుంటే, వాళ్ల పార్టీ ఆఫీసుకైనా వస్తాము. మాకేమి అభ్యంతరం లేదు.

వందల కోట్లు, ప్రభుత్వం సొమ్ము కొల్లగొట్టి ఇతర దేశాలకు తరలించి మేము పట్టుకున్నాకా ఇక్కడ నుండి అక్కడికి పోయింది తెలిసిందే కదా అంటాడు. అధ్యక్షా, మీ ఖాతాలో ఉన్న పైసలు సైబర్ క్రైం వాడు వేరే ఖాతాలోకి మార్చుకొని, వాడు ఎక్కడనో కొండమీద కూర్చొని ప్రసాద్ గారి ఖాతాలో ఉన్న సొమ్మంతా నా ఖాతాలోకి వచ్చింది. నన్నేంది పట్టుకునేది అంటే ఏమైనా అర్థం ఉందా? అధ్యక్షా. హెచ్ఎండిఏ ఖాతాలో ఉండాల్సిన కోట్ల రూపాయలు లండన్‌లో ఏదో కంపెనీకి మార్చి, ఆ లండన్ కంపెనీ వెనకాల నీకేమి లాలూచీ ఉందో చెప్పకుండా. ముందు ట్రైపార్టీ అగ్రిమెంట్ ఉన్నదానిని, బైపార్టీ అగ్రిమెంట్ చేసి, బైపార్టీ అగ్రిమెంట్‌లో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి, రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలను ఉల్లంఘించి. అన్ని రకాలుగా... కోట్ల రూపాయలు అధ్యక్షా. రూ.55కోట్లు అంటుండు. అధ్యక్షా, వీళ్లు చేసుకున్న రూ.600కోట్లు ఈయలే ఈయనికి. రూ.55కోట్లు ఇవ్వంగానే నేను పట్టుకున్నాను. రూ.55కోట్లు ఇవ్వంగానే నేను పట్టుకున్నాను కాబట్టి, దాదాపు రూ.500కోట్లు మిగిలిపోయాయి. లేకపోతే, నేను చెప్పిన కదా అధ్యక్షా. జర్ర ఊ అను ఇక అయిపోతదని. జర్ర ఊ అంటే, రూ.600కోట్లు పోతుండేవి. రూ.55కోట్లు ప్రజలవి చిన్న అమౌంటా అధ్యక్షా? ఈరోజు ఆసుపత్రులల్లో యాభై వేలు, లక్ష రూపాయలు ఆసుపత్రి ఖర్చులకు లేకపోతే ప్రాణాలు పోతున్నాయి. ప్రభుత్వ సొమ్ముకు జవాబుదారీ తనంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు. రూ.55కోట్లు పోతే ఏమైందీ? ఈయాళ్ల ఈ-రేస్‌లు అంటడు. ఫార్ములా రేసులంటడు, ఎల్లుండి రేసు గుర్రాలతో కూడా ప్రతిష్ట వస్తుందంటే, ఆ తరువాత జువ్వా కూడా. ఆ తరువాత గుట్కాకూడా అంటడు. ఆ తరువాత డ్రగ్స్ కూడా అంటడు. ఇవన్నీ కూడా ఏదో రకంగా పాపులారిటీ తెచ్చేటివే కదా.

ఫాంహౌజ్‌లో డ్రగ్స్ దొరుకుతాయా? మేము పండుగపూట దావత్ చేసుకోవద్దా అంటాడు. ఏంది అధ్యక్షా ఈ దబాయింపు? దీపావళి పండుగ పూట మనం పండుగ చేసుకుంటే చిచ్చుబుడ్లు కాల్చుకుంటాం అధ్యక్షా, సారాబుడ్లు పెట్టుకుంటామా అధ్యక్షా? డైరెక్ట్‌గా డ్రగ్స్, కొకైన్ కన్‌జ్యూమ్ చేసిన వ్యక్తి ఆ ఇంట్లో పట్టుబడితే బయటకు వచ్చి దబాయిస్తాడు. అవును, నా బావమరిది గృహ ప్రవేశం చేసుకుంటే కనీసం కొకైనా తీసుకోమా మేము అంటాడు, ఏ సంస్కృతిలో, ఏ సాంప్రదాయంలో ఉంది? మీరు చూడండి వారు ఏం మాట్లాడుతున్నారో. సరే వీళ్లు ఇట్లా మాట్లాడిరి. నిన్నటికి నిన్న మీరే చూశారు కదా అధ్యక్షా. పెద్దలు శ్రీనివాస్ రెడ్డి గారు కూడా చెప్పారు. అవుటర్ రింగురోడ్డు విషయంలో నీవు క్యాన్సిల్ చేసేయ్. ఈయన కాదు, వెనకాల ఉండి మైకుల నుంచి ఆయన కూడా అన్నాడు. క్యాన్సిల్ చేయాలంటే, ఎట్ల చేయాలి అధ్యక్షా. విచారణ చేయకుండా unilateral cancellation, oneside cancellation జరుగుద్దా? అధ్యక్షా..

3.50 సా. ఏదైనా ఒక ఒప్పందము, నగదు బదిలీ అయిన తరువాత, ఆ నగదు బదిలీ చేసి ఈ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందము ఏదైనా రద్దు చేయాలంటే, విచారణ జరగాలి, విచారణలో తప్పు జరిగిందని నిరూపించాలి. తప్పు జరిగిందని నిరూపించిన తరువాతనే చట్ట ప్రకారం రద్దు చేయడానికి అవకాశముంటుంది. అడిగింది వాళ్ళే, డిమాండ్ చేసింది వాళ్ళే, నేను లేచి నుంచోని ప్రకటించిన తరువాత మళ్ళీ హరీష్‌రావు గారు అభినందించిండు, మేము స్వాగతిస్తున్నాం మీ విచారణను అన్నారు. ఇవాళంటాడు, నామీద కక్షతోని విచారణకు ఆదేశించిండని.

అంటే, ఔటర్ రింగ్ రోడ్డు అమ్ముకున్నా ఏమనొద్దు. హెచ్ఎండీఏలో వందల కోట్లు విదేశాలకు తరలించి, ఆ విదేశాలలో మీరు ఎట్లెట్లా పంచుకుంటున్నారో, ఈడనుంచి నువ్వు ఎఫ్.ఈ.ఓ. ఖాతాలోకి పోయిందే చూపిస్తున్నావు. ఎఫ్.ఈ.ఓ. ఖాతాలోనుంచి లండన్‌లో అవతల ఎవరి ఖాతాలోకి పోయినయో ఎవరు తేల్చాలి అధ్యక్షా? విచారణ లేకుండా, తేల్తదా అధ్యక్షా.

నోట్లు పంపలే, అధ్యక్షా. పౌండ్స్... ప్రభుత్వం పౌండ్స్ కొనాలంటే ఆర్.బి.ఐ. అనుమతి తీసుకోవాలి. ఫారెన్ కరెన్సీ పర్చేజ్ చేయాలంటే, ఏ ట్రాన్సాక్షన్ చేయాలన్నా రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఎట్లాపడితే అట్లా నా దగ్గర నోట్లున్నాయి, నోట్లిచ్చి డాలర్లు కొంటా, డాలర్లిచ్చి పౌండ్స్ కొంటా, లేదంటే రూబీలు కొంటా అని లేదు అధ్యక్షా. భారత దేశము రాజ్యాంగం పరిధిలో రిజర్వ్ బ్యాంకుకు కొన్ని నిబంధనలున్నాయి. పౌండ్స్ కొనాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతివ్వాలి. హెచ్ఎండిఏ ఖాతాలో ఉండాల్సిన పైసల్ని, సీదా సీదా బ్యాంకుకు పోయి పౌండ్స్ కింద మార్చి, ప్రక్క దేశాలకు పంపించి, పంపించినందుకు ఇన్‌కమ్‌ట్యాక్స్ నీ మీద ఫైన్ వేస్తే, దానికొక ఎనిమిదున్నర కోట్లు కట్టి, ఇవాళ మొత్తానికి మొత్తం రూ.600 కోట్లు మీరు లూటీ చేయాలని పథకమేసుకొని రూ.55 కోట్లు కొట్టేశాక పట్టుబడి, దానిమీద విచారణకు సంవత్సరం నుంచి చర్చ జరుగుతుంటే, దాని మీద విచారణ ఈరోజేదో కొత్తగా వచ్చినట్టు, ధరణి మీద చర్చ వద్దు, దాని మీద చర్చ చేయండని అంటున్నారు.

ఏమి అధ్యక్షా? రేపు, ఎల్లుండి, అవతలెల్లుండి ఎట్లాగూ కోర్టులో విచారణ జరుగుతుంది, ఏసీబీలో విచారణ జరుగుతుంది, మళ్ళీ హౌస్ వస్తూనే ఉంది, నాలుగు సమావేశాలలో వాళ్ళు అడగలేదు. ఇవాళ ధరణి వచ్చినప్పుడే, ఈ ధరణికి సంబంధించిన లోపాలను, ఘోరాలను, నేరాలను ఈరోజు ఈ ప్రభుత్వం బయటపెడుతుందని, "భూ భారతి" చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆమోదింపజేయనీయ కూడదు. "భూ భారతి" చట్టం ఆమోదించి, ఫోరెన్సిక్ ఆడిట్..., ఏదైతే మా ఉపముఖ్యమంత్రి గారు, రెవిన్యూ శాఖ మంత్రి గారు డెఫినెట్‌గా ఈ మొత్తం ట్రాన్సాక్షన్స్ మీద ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టి, ప్రభుత్వ భూవములు అన్యాక్రాంతం ఎట్లా అయిపోయినయి, ప్రైవేటులో జరిగిన గోల్‌మాల్ ఏంటో నిగ్గుతేలుస్తామనే ఒక నిర్ణయానికి వస్తే, ఆ విషయాన్ని పసిగట్టి, ఈరోజు సభ నడవకుండా, సభలో ఆ చెత్తంతా... ఇదీ పరిస్థితి అధ్యక్షా.

అధ్యక్షా, నేనెప్పుడైనా చర్చలకు వెనకకి పోతానా అధ్యక్షా? మీరు నన్ను చాలా సంవత్సరాల నుంచి చూస్తూనే ఉన్నారు కదా! రాజకీయాలలో లేనప్పటి నుండి కూడా... చర్చల్లో ఏమైనా వెనకకి పోయేటోడినా? మీకు తెల్వదా! ఏదైనా విషయంలో ఎప్పుడైనా వెనకడుగేసేది ఎప్పుడైనా జరిగిందా? అంటే, ఈరోజు మీరు తప్పించుకోవడానికి, మీరు చేసిన నేరాలను కప్పిపుచ్చుకోవడానికి, ఈ రకంగా సభను అవమానించి, తమరిని కించపరిచే విధంగా మాట్లాడి, సభ గౌరవాన్ని, ఆ కుర్చీ మర్యాదను మంటగలిపి, చర్చలే జరగొద్దు, బిల్లే పాస్ కావద్దు, ఈ భూములు, ప్రజలు, రైతులు బాగు పడొద్దు అని ఒక కుట్ర పూరితమైన, నేర పూరితమైన ఆలోచనతోటి, ఈరోజు వాళ్ళందరూ ఆటవికంగా వ్యవహరించడాన్ని...

మమ్మల్ని వదిలేయండి అధ్యక్షా, మేము పాలకపక్షం, వాళ్ళు ప్రతిపక్షం ఉండచ్చు. కమ్యూనిస్టు సోదరులు ఎప్పుడూ కూడా... మీరు గతంలో కూడా చూడండి. చాడా వెంకటరెడ్డి గారుండొచ్చు, లేకపోతే నోముల నర్సింహయ్య గారుండొచ్చు, లేదా అంతకంటే వెనక్కి వెళ్ళినా కూడా.., వాళ్ళు ఎప్పుడూ కూడా ప్రభుత్వానికి ప్రతిపక్షానికి పాలకపక్షానికి చర్చలలో ఒక డెడ్‌లాక్ వస్తే, ఎక్కడిదక్కడ ఆగిపోతే, వాటిని వాళ్ళు సమన్వయం చేసి చర్చలకు ముందుకు తీసుకెళ్ళేవాళ్ళు అధ్యక్షా. వాళ్ళెప్పుడూ కూడా ఈ సభలో ప్రజల సమస్యల మీద చర్చలు జరిగితేనే పరిష్కారం చూపిస్తారని నమ్మే కమ్యూనిస్టులు, దాదాపుగా ఉమ్మడి రాష్ట్రంలో, అటు తెలుగుదేశమున్నా, ఇటు కాంగ్రెస్ ఉన్నా, లేకపోతే కాంగ్రెస్ అధికారంలో ఉండి తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా.... ఒక ప్రతిష్ఠంభన వచ్చినప్పుడు కమ్యూనిస్టులు కీలకమైన బాధ్యత తీసుకుని, ఎంఐఎం కీలకమైన బాధ్యత తీసుకుని, సభను నడిపించడానికి, సాంప్రదాయాలను కొనసాగించడానికి ఒక సమన్వయం చేసేది. ఇవాళ ఏదీ లేదు. ఎవ్వరి మాటా వినడం లేదు. ఇవాళ ఎంఐఎం, లేకపోతే బీజేపి, లేదా కమ్యూనిస్టులు... మా పార్టీ సభ్యులేమీ కాదు. వాళ్ళందరూ, చర్చ జరగనీయండి, ఇది అత్యంత కీలకమైన చర్చ, మేము కొన్ని అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాం, చర్చిస్తున్న

చట్టంలో కూడా ఏదైనా లోపాలో, లేకపోతే ఏదైనా సూచనలు చేయాలని వాళ్ళడుగుతుంటే, మేము ఎవ్వరినీ మాట్లాడనీయము, మా ఇష్టారాజ్యంగా మేము వ్యవహరిస్తాము.... ఇది తెలంగాణకు గౌరవాన్ని తెచ్చిపెట్టదు.

అధ్యక్షా, ఈ సభలో అట్లా వ్యవహరించే వారి పట్ల తమరు నిశితంగా ఆలోచన చేసి, ఒక మంచి నిర్ణయం తీసుకోవలసిన సమయం వచ్చేసింది. ఒక సంవత్సరం పూర్తయిపోయింది. ఇంకా మనం చిల్లరమల్లర వేషాలేసుకుంటా, 10 సంవత్సరాలలో వంద సంవత్సరాలకు కావలసినంత దోచుకొని, విధ్వంసం చేసి, చర్చనే జరగొద్దు, చట్టమే మారొద్దు, చట్టం మా ఇష్టప్రకారమే నడవాలి, మీ ఇష్ట ప్రకారం వద్దు అని... 2023 డిసెంబరులో అధికారం కోల్పోయారు, 2024 మే, జూన్‌లలో డిపాజిట్‌లు కోల్పోయారు, 2024 డిసెంబరులో వాళ్ళు మెదడు కూడా కోల్పోయినట్లు నాకు అనిపిస్తోంది.

కాబట్టి, ఇట్లాంటి వ్యవహారాలను తమరు గట్టిగా, అప్పుడప్పుడూ మీరు కూడా కొంచెం గట్టిగా కొరడా ఝుళిపించాల్సిన పరిస్థితులొచ్చినట్లు నాకనిపిస్తోంది. తమరు ఏ ఆదేశమిచ్చినా మేము పాటిస్తాం. ప్రభుత్వం వైపు నుండి ఫార్ములా ఈ-రేస్ మీద మీరు అనుమతిస్తే, పూర్తిస్థాయి వివరాలను తీసుకొచ్చి, కూర్చొని సభద్వారా తెలంగాణ సమాజానికి వివరించడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు.

వాళ్ళు ప్రదర్శిస్తున్న ఫోటో నాదే. ఆ ప్రక్కన వాళ్ళు చూపించినాయన ఎఫ్.ఈ.ఓ. ప్రతినిధే. ఆ ప్రతినిధి వచ్చి నాకు చెప్పిన తరువాతనే ఈ బండారం బయటబడ్డది. ఈ దోపిడీకి వేసిన దారి..., ట్రైపార్టీ అగ్రిమెంట్ నుంచి బై పార్టీ కావడం, బై పార్టీ అయిన ఆ అగ్రిమెంట్ ఎలక్షన్ కోడ్ వచ్చినా కూడా ఎవ్వరికీ చెప్పా పెట్టకుండా, ఒప్పందాలు లేకుండానే కోట్ల రూపాయలు దేశాన్ని దాటి తరలించడం, ఆ తరువాత ఒప్పందాలు చేసుకోవడం, ఆ తరువాత మిగతా సొమ్మును కూడా లాగడానికి వాళ్ళు ప్రయత్నం చేయడం.. ఇవన్నీ వేగంగా ఒకదాని వెనకాల ఒకటి జరిగాయి. ఎవ్వరికీ ఎలాంటి అనుమానం లేదు. ఎఫ్.ఈ.ఓ. ప్రతినిధులు నన్ను కలిశారు. నన్ను కలిసి, వాళ్ళ భాగోతం చెప్పినాకనే నేను దానిని కనిపెట్టి, అధికారుల నుంచి సమాచారం సేకరించి, విచారణకు ఆదేశించినా. విచారణలో ఏవిధంగా ముందుకెళ్ళాలో కూడా మేము న్యాయ నిపుణులైన అందరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయం మేరకే గవర్నరు గారికి ఒక లేఖ రాశాం. గవర్నరు గారు కూడా న్యాయ నిపుణులను సంప్రదించిన తరువాతే, విచారణకు అనుమతించారు.

ఈ ప్రాసెస్ మొత్తం, ఇన్ని సంస్థలు ఇన్ని వ్యవస్థలు ప్రాసెస్ చేసిన దానిని, ఇప్పటికిప్పుడు అన్ని బిజినెస్‌లను సస్పెండ్ చేసి సభలో చర్చకు తీసుకోవాలని వాళ్ళు మొండిపట్టు పట్టడం, మంకుపట్టు పట్టడం... నేను అర్థం చేసుకుంటా హరీష్‌రావు గారూ... ఎందుకంటే, హరీష్‌రావుగారు ఇక్కడ అల్లరి చేసి, చొక్కాలు చించుకోకపోతే, ఇంటికి పోతే కొరడా దెబ్బలుంటాయి. కోదండం ఉంటుంది. నాకు తెలుసు. ఏంచేస్తున్నావ్ నువ్వు అని ఆయనడుగుతాడు. ఇట్లాంటివి జరిగినప్పుడు, కొడుకు విషయంలో ఏమి చేసినా కూడా కాపాడాలని, హరీష్‌రావు గారిని కొరడాతో కొడతాడు అధ్యక్షా. కొన్నిసార్లు ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాల్సి వస్తుంది. నువ్వు మరీ శీలాన్ని నిరూపించుకోవడానికి, లేకపోతే నేను బాగా వీరోచితంగా కొట్లాడినా అని, లేకపోతే నిన్న నువ్వు అడిగితేనే ఔటర్ రింగ్ రోడ్డులో మేమేసిన విచారణకు కావాలనే నువ్వు తారక రామారావుని ఇరికించినావని నీ కుటుంబంలో పంచాయితీ ఉండొచ్చు, అధ్యక్షా. సహజంగా కుటుంబం అన్న తరువాత చిన్న చిన్న సమస్యలుంటాయి. మీకు తెల్వదా? ఇప్పుడూ ఉద్దేశమేముందో నాకు తెల్వదు. డిమాండ్ చేసింది హరీష్‌రావు గారే. వారు డిమాండ్ చేసిన్రు కాబట్టి, అనుమతించిన్రు. ఈరోజు మహేశ్వర్ రెడ్డిగారు ఒక డిమాండ్ చేసిన్రు. శ్రీనివాస రెడ్డి గారు దానిని అనుమతించిన్రు.

అధ్యక్షా, సీనియర్ సభ్యులు అడిగినప్పుడు, వాళ్ళడిగిన దాంట్లో సహేతుకత ఉండి, వాళ్ళ వాదనలో గానీ, వాళ్ళ విషయంలో గానీ కొంత బలముంటే..., ప్రభుత్వానికేముంది? అధ్యక్షా. నిన్న హరీష్‌రావు గారు అడిగిన ఔటర్ రింగ్ రోడ్డు

విచారణ అయినా, నేడు బీజేపీ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు చేసిన డిమాండ్ అయినా, సహేతుకమైనదని ప్రభుత్వం భావించింది కాబట్టి, విచారణలకు ఆదేశించింది. కాబట్టి, దయచేసి ఈ సభ... నాకు రాష్ట్రపతి గారి కార్యక్రమమున్నది. అక్కడ రాష్ట్రపతి గారి ప్రోగ్రామ్‌కు వెళ్ళేదున్నది. ఈ సభను... ఈ బిల్లు ఒక అద్భుతం. ఇందులో ఏమైనా చిన్న చిన్న సూచనలున్నా, ఎక్జిక్యూటివ్ ఆర్డర్స్‌లో ఏమైనా కావాలంటే కూడా మనం కరెక్షన్స్ చేసుకుందాం. ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉన్నది. ప్రభుత్వానికి ఎలాంటి హిడెన్ అజెండా లేదు. ఒక మంచి చట్టం తెస్తే, మాకే పేరొస్తది.

ఈ భూమితో ముడిపడి ఉన్న ప్రాంతం, తెలంగాణ. ఈ భూమే సర్వం. ఈ భూమే తెలంగాణకు సార్వభౌమాధికారాన్ని తెచ్చిపెట్టింది. ఈ భూమి కోసం అసువులు బాసినవాళ్ళున్నారు. వాళ్ళందరికీ కూడా న్యాయం చేయాలని... సాదాబైనామాలు కావచ్చు, రెవిన్యూ రికార్డులు కావచ్చు, లేకపోతే పోడు భూముల పట్టాలు కావచ్చు, అసైన్‌మెంట్ పట్టాలు కావచ్చు... ఏదైనా భూమి రిలేటెడ్ ఇష్యూ, భూమి అంటే, 'భూ భారతి' అంటే అది ఇందిరమ్మ, కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే, అసైన్డ్ భూములిచ్చింది గానీ, పోడు భూముల పట్టాలిచ్చింది గానీ, పేదలకు ఇళ్ళ పట్టాలిచ్చింది గానీ, ప్రతి వాడికీ భూ పంపకాలు చేయడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ ప్రజలల్లో ఈరోజుకూ.., 140 సంవత్సరాల నుంచి ఉన్న పార్టీ. ఇంకా ప్రజలలో ప్రేమ, అభిమానం ఉంది. ఇందిరమ్మ పేరు తలచుకుంటున్నారంటే, ఈ భూమి యొక్కహక్కులను పేదవాళ్ళ కోసం కాపాడడం వల్లనే.

4.00 సా.

అట్లాంటి హక్కులను కాపాడడానికి భూ భారతి, 2024 చట్టాన్ని మా రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగారేదైతే సభలో ప్రవేశపెట్టారో, సభ్యులందరూ వీలైనంత మేరకు చర్చించారు. Writtenలో ఎవరైనా ఇచ్చినా కూడా వాటిని కూడా మనం పరిగణనలోకి తీసుకుందాం. అన్ని రకాలుగా ఒక మంచి చట్టం చేసుకుందాం. ఈ మంచి చట్టంలో... ఇప్పటికీ కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నా... ఇవాళసాయంత్రం వరకు బీఆర్ఎస్ సభ్యులు ఏదైనా written document సబ్మిట్ చేసినా కూడా తమరు అనుమతివ్వండి. ఒక వేళ అసెంబ్లీ సెక్రెటరీగారికి వారేదైనా పంపించినా, అందులో ఏదైనా విలువైన సూచన ఉంటే అధికార్లకు, మంత్రిగారిని అడుగుతున్నా, ఒక వేళ ఏదైనా ఉన్నా కూడా executive orderను, చట్టంలో amendment చేసుకోవడానికి ప్రొవిజన్ లేకపోయి ఉండవచ్చు. వాళ్ళు ఎంత అల్లరి చేసినా, ఏదీ చేసినా, వారు ఏదైనా విలువైన సూచనలు చేస్తే మాత్రం మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ చట్టానికి మీ అందరూ పెద్దయెత్తున మద్దతు పలికి ఆమోదించవలసిందిగా నేను కోరుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- చాలా సంతోషం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ తెలంగాణ భూ భారతి ROR, 2024 చట్టం గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో గడచిన సంవత్సరం నుంచి ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల గురించి యావత్తు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలనుద్దేశించి దేవాలయం లాంటి ఈ పవిత్రమైన అసెంబ్లీలో, దేవుడు లాంటి మీ సమక్షంలో చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. ఏదైనా ఒక చట్టం చేసినా, ఒక జి.ఓ. ఇచ్చినా, ఒక మెమో ఇచ్చినా అది మన స్వార్థం కోసం ఉండొద్దు. ఏ చట్టమైనా తెస్తే.. ఆనాడు 2020 చట్టం కానివ్వండి, ధరణి కానివ్వండి గ్రామీణ ప్రాంతాలలో ఉండే కోట్లాది మంది రైతులు, చిన్న చిన్న కమతాలున్న భూస్వాములు ఎలా ఇబ్బంది పడ్డారో, ఆనాడు మనం ప్రత్యక్షంగా చూశాం. దాంట్లో ఈ సభలో ఉన్న వాళ్ళు కాదు, ఆ సభలో ఉన్నవాళ్ళు కాదు, ప్రతిపక్ష నాయకులు కాదు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కాదు, మా శాసన సభ పక్ష మంత్రిగా శ్రీధర్‌బాబు గారు కాదు, చివరికి రెవెన్యూ మంత్రిగా నేనూ కాదు, తమరూ కాదు, అందరం ఈ ధరణితో, 2020 చట్టంతో పడ్డ బాధల నుండి విముక్తి కోసం ఒక అద్భుతమైన, ప్రజలు హర్షించే, ప్రజల సూచనలకు అనుగుణంగా, కొద్దిగా లేటైనప్పటికీ అన్న మాట ప్రకారం, ఆనాడు ఎన్నికలకు ముందు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆనాటి

శ్రీధర్ బాబుగారు ఒక అంశాన్ని చేర్చారు. అది భూ మాతగా, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత దీనిని మారుస్తామని చెప్పారు. ఆ భూ మాతే ఈ భూ భారతి. ఈ భూ భారతి పేరుని యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ఉండే కోట్లాది మంది ఈనాడు హర్షిస్తున్నారు. మొన్నటి నుంచి నేను చూస్తున్నాను. సుమారు నాకు వేలాదిగా ఫోన్లు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో పండగ వాతావరణముంది. అంటే ధరణి ఎప్పుడైతే పోయిందో, 2020 చట్టం ఎప్పుడైతే భూ స్థాపితం చేసి దానిని బంగాళాఖాతంలో వేసామో, పూర్తి ప్రక్షాళన చేసి ప్రజలకి సంబంధించి, ప్రజలు ఆమోదించదగ్గ ఈ చట్టంతో ప్రజలు ఈనాడు సంతోషపడుతున్నారు.

దీని మీద ప్రతిపక్ష నాయకులు... ప్రధాన ప్రతిపక్ష నాయకులంటే ఎలాగూ రాలేదు. ఇందాక తమరికి విన్నవించుకున్నాను, ఈ సభకి చెప్పాను. యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల మందికి వ్యక్తిగతంగా నా కోరికే కాదు, ఒక రెవెన్యూ మంత్రిగా నా కోరికే కాదు, నాలుగు కోట్ల మంది ప్రతిపక్ష నాయకునిగా పెద్దలు కేసీఆర్‌గారు తన సూచనలివ్వడానికి వస్తాడని అనుకున్నాను. రాలేదు. రాకపోవడానికి రెండు, మూడు కారణాలుండొచ్చు. మొదటి కారణం ఆరోగ్యం బాగులేకుండకపోవచ్చు. ఎందుకంటే, ఎప్పుడైతే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందో, అప్పటి నుంచి మొదటిసారి కాళ్ళకి దెబ్బ తగిలిందన్నారు. అదెలా తగిలిందో, ఎందుకు తగిలిందో ఆ వివరాలలోకి వెళ్ళను. తరువాత కూడా ఎప్పుడైనా ఈ సభలో మిగతా చర్చలకు వస్తారేమోనని ఆశించాను. రాలేదు. చివరికి, ఒక అద్భుతమైన చర్చ జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పినట్లు వారి సూచనలు, సలహాలు కూడా తీసుకుందాం అనుకున్నాం అధ్యక్షా. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాకపోయినా, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా detailed గా వివరించారు. ప్రధాన ప్రతిపక్షసభ్యులు ఏ రకమైన అలజడి, అరాచకం, దౌర్జన్యం ఎలా చేశారో అక్కడున్న కాగితాలు గానీ, అంతకు ముందు మీ మీద విసిరేసిన పుస్తకాలు గానీ, నన్ను మ్యాన్‌హ్యాండ్లింగ్ చేయటానికి వచ్చిన సందర్భం కానీ ప్రత్యక్షంగా ప్రతిదీ చూశాం అధ్యక్షా. ఈ ROR చట్టం, 2024 అప్రూవల్ అయితే కేవలం ధరణిలో భాగోతాలెక్కడ బయట పడుతాయోనని, అవి బయట పడితే తెలంగాణ ప్రజలు ఏ అరాచకం చేశారో, ఈ తెలంగాణ ప్రజలు భవిష్యత్తులో ఆ దొరల్ని ఈ రాష్ట్రంలో ఉండనివ్వరని ఏకైక భయంతో ఈ చట్టాన్ని.. ఒక మహోద్భుతమైన చట్టాన్ని ఈ సభలో అప్రూవ్ చేయకుండా ఉండే విధంగానే ఆ అరాచకం జరిగిందని, యావత్తు తెలంగాణ ప్రజలు కూడా ప్రత్యక్షంగా చూశారు.

బీజేపీ పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డిగారు మొత్తం 22 క్లాజుల్లో, కొన్ని క్లాజులు సవరణలు చేయాలని చెప్పారు. అదే రకంగా, బీజేపీకి సంబంధించిన శంకరన్న కూడా లిఖితపూర్వకంగా కొన్ని సూచనలు తమరికి నిన్న ఇచ్చారు. చాలా వివరంగా, విపులంగా MIM ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ భాయిగారు చాలా స్పష్టంగా దీనికి సంబంధించిన అనేక అంశాలని వివరించడమే కాకుండా, వారూ కొన్ని సూచనలు, సలహాలిచ్చారు.

అదే రకంగా సీపీఐ నాయకులు ఉద్యమాలకు బాట పట్టే నాయకులు సాంబశివరావుగారు కొన్ని సూచనలిచ్చారు. ఈ సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ప్రజలకు మంచి జరిగే సూచనలేవైతే ఇచ్చారో, క్లాజ్ వైజ్ ప్రతి దాన్ని రేపు రూల్స్ ఫార్మ్ చేసేటప్పుడు వాటన్నింటినీ సైలెంటుగా ఎక్కడైతే ఉందని వారనుకుంటున్నారో వాటిని ఈ ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం చాలా స్పష్టంగా మీరు చెప్పిన ప్రతి అంశాలని చట్టంతోబాటు తప్పకుండా దీంట్లో చేర్చడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకి తెలియజేస్తున్నాను.

ఒకటి, రెండు విషయాలు చెప్పి నేను ముగిస్తాను. ప్రధానంగా నిన్న ఉదయం క్వశ్చన్ అవర్‌లో ఈ RDO వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ మీద నాకొక క్వశ్చన్ వచ్చింది. అప్పుడు ధరణి, 2020 చట్టం ఎలా తప్పులు తడకలతో ఉందో ఈ RDOలు, MROలు, కలెక్టరేట్ల వ్యవస్థ కూడా తప్పుల తడకగా ఉన్నదనడానికి నిదర్శనమే వారి సభ్యులు రాజేశ్వర్ రెడ్డిగారు కానీవ్వండి, మగతా సభ్యులు కానీయండి, ఎప్పుడైతే నేనా

ప్రశ్నకు సమాధానం చెప్పడానికి లెగిసినప్పుడు నా నియోజకవర్గం మూడు మండలాలు, 3 జిల్లాల్లో ఉన్నాయి, 1,2 మండలాలు ఒక జిల్లాలో ఉన్నాయి, నా నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో ఉంది. అధికార్లతో నా సమస్యలు చెప్పుకోటానికి ఇబ్బంది ఉన్నదని ఇక్కడున్న చాలా మంది సభ్యులు వారి ఆవేదన వెల్లబుచ్చారు. ఈ చట్టం కానీయండి, ఆ నిర్ణయాలు కానీయండి ప్రజలకు ఆమోదయోగ్యమ యేందుకు కాదు, దొరల పాలనకు నిదర్శనంగా ఉన్నది. ఏ ఒక్క శాసన సభ్యుడు కూడా ఆ శాసన సభకు సంబంధించిన పరిధిలో పూర్తిగా తన పరిధిలో తన పరిపాలన జరగవద్దు, పూర్తి అవగాహన ఆ శాసన సభ్యునికి ఉండొద్దనే ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసి నాలుగైదు జిల్లాల్లో ఆనాడు ఆ మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రిగారు పెట్టారు.

4.10 సా. అంటే దానికి నిదర్శనమే ఈ చట్టం కానీ ఆనాడు ఎం.ఆర్.ఒలు, ఆర్.డి.ఒలు, కలెక్టరేట్లు గానీ. ఇక రెండవ విషయానికొస్తే అధ్యక్షా, గౌరవ హరీశ్‌రావుగారు.. ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పదేపదే ఈ గడచిన ఐదారు రోజుల నుంచి పచ్చి అబద్ధాలని నిజాలుగా చిత్రీకరించే దాంట్లో, ఇందాక మహేశ్వర రెడ్డిగారు సహచర శాసన సభ్యుడు చెప్పినట్లు వారు మాట్లాడుతుంటే వేలు పెట్టి బెదిరిస్తున్నారు. నిజం, నేను కూడా ఇక్కడ నుంచి చూశాను. అంటే వారి ప్రవర్తన, వారి ఆలోచన, ఏది చేసినా ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి దాంట్లో నెట్టుకుపోతదనే ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రజలని తప్పుద్రోవ పట్టించే ఆలోచనతో వారు ఏదైతే చేస్తున్నారో.. ఈరోజు చేసిన దాడి, నేనే కాదు రాష్ట్రప్రజలంతా కూడా ప్రతీదీ ప్రత్యక్షంగా గమనిస్తున్నారు. గతంలో రెండు సార్లు బుద్ధి చెప్పారు. మళ్ళీ అటువంటి పరిస్థితి కాకుండా ఒక ప్రధాన ప్రతిపక్షంగా మీరు ఏ సూచనలు ఇచ్చినా మంచి వైతే ప్రజలకు ఉపయోగుడమైతే, ఈ ప్రభుత్వం స్వీకరిస్తుందని మనస్ఫూర్తిగా అందరికీ తెలియజేస్తుకుంటూ, ఇంత మంచి అద్భుతమైన అవకాశాన్ని ఇస్తూ, ఇంకా కొన్ని నిమిషాలలో ఈ చట్టాన్ని ఆమోదించబోతున్నందుకు నిజంగా నాకు చాలా ఆనంద భాష్పాలు వస్తున్నాయి అధ్యక్షా. అంటే నాకు తెలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీయండి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక్క సారి 2020–చట్టం తప్ప నాకు తెలిసి ఇదే సభలో నేను మూడవ వాడిని అనుకుంటా. ఒక మంచి అవకాశం ఆ చట్టం కూడా ప్రజలు ఆశించే చట్టం. ప్రజాప్రభుత్వంలో, ఇందిరమ్మ రాజ్యంలో ఒక అద్భుతమైన చట్టాన్ని ఈ సభకు సమర్పించే అవకాశం నాకు వచ్చి, నా జన్మ ధన్యమైనందుకు మరొక్కసారి మీకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

MR.SPEAKER:- The discussion is over. The question is :

"That the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 be taken into consideration."

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

VOTING ON CLAUSES:

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are 25 Non-Official Amendment to Clauses 2,3,4,5,6,7,8,10,13,14,16,20,22 and New clause given notice of by Sri Thanneeru Harish Rao, Sri Payal Shanker, Sri Akbaruddin Owaisi and Sri Kunamneni Sambasiva Rao are before the House.

CLAUSE 2

MR.SPEAKER:- There is 3 Non-Official amendments to Clause 2 given notice by Sri Thanneeru Harish Rao.

Clause -2

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:-

"**Amend** the following as Sub Clause (16) in Clause 2:

"Owner" means a person who has permanent and heritable rights of possession over the land, which can be alienable, land includes the owner of patta issued to them as a landless poor person".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the following as Sub Clause (16) in Clause 2:

"Owner" means a person who has permanent and heritable rights of possession over the land, which can be alienable, and includes the owner of patta issued to them as a landless poor person".

"Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the following in Sub-clause (26) in Clause 2:

"Marginal Farmer: Wet 1.25 Acres, Dry 2.50 Acres."

MR.SPEAKER:- The question is:

"**Amend** the following in Sub-clause (26) in Clause 2:

"Marginal Farmer: Wet 1.25 Acres, Dry 2.50 Acres."

Those who are for the amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is negatived and the Amendment is lost.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"**Amend** the following as Sub Clause (10) in Clause 2:

"Land means all lands, irrespective of its usage, including Agricultural land, Non Agricultural land, Abadi or Gramakantam, or Endowment or land, etc."

MR.SPEAKER:- The question is:

"**Amend** the following as Sub Clause (10) in Clause 2:

"Land means all lands, irrespective of its usage, including Agricultural land, Non Agricultural land, Abadi or Gramakantam, or Endowment or land, etc."

Those who are for the amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 2 do stand part of the Bill",

Those who are for Clause 2, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 2 was added to the Bill.

<u>CLAUSE 3</u>

MR.SPEAKER:- There are 2 Non-Official amendments to Clause 3 given notice of by Sri Akbaruddin Owaisi.

Clause -3

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"**Amend** the following as Sub Clause (1) in Clause 3:

"Nothing in this Act shall apply to lands belonging to the State Government, Central Government or Endowments or Wakfs".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the following as Sub Clause (1) in Clause 3:

"Nothing in this Act shall apply to lands belonging to the State Government, Central Government or Endowments or Wakfs".

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Speaker Sir, I beg to move:

"Amend the Sub-Clause (2) of Clause 3:

"To issue patta to the actual cultivator. To issue land rights to the lands which are under cultivation after abolition Estates (Abolition) Act, 1948. To enter the names of those who are cultivating Endowments lands, Wakf Lands and Government lands in the "Kastu" column, to issue Pass Books and also Loan identity Cards to them".

MR.SPEAKER:- The question is:

"Amend the Sub-Clause (2) of Clause 3:

"To issue patta to the actual cultivator. To issue land rights to the lands which are under cultivation after abolition Estates (Abolition) Act, 1948. To enter the names of those who are cultivating Endowments lands, Wakf Lands and Government lands in the "Kastu" column, to issue Pass Books and also Loan identity Cards to them".

Those who are for the amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 3 do stand part of the Bill",

Those who are for Clause 3, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 3 was added to the Bill.

CLAUSE 4

MR.SPEAKER:- There are 3 Non-Official amendments to Clause 4 given notice by Sri Thanneeru Harish Rao

Clause-4:

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"Amend the Sub Clause (6) in Clause 4 with "prescribe time limit".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

Amend the Sub Clause (6) in Clause 4 with "prescribe time limit".

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"Amend the Sub-Clause (4) in Clause 4 to bring clarity in this sub clause."

MR.SPEAKER:- The question is:

Amend the Sub Clause (4) in Clause 4 with "prescribe time limit".

Those who are for the amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Speaker Sir, I beg to move:

"Amend the following as Sub Clause (1) (A) in Clause 4:

"To create a Special Column to register the names of cultivators to safeguard their rights".

MR.SPEAKER:- The question is:

"Amend the following as Sub Clause (1) (A) in Clause 4:

"To create a Special Column to register the names of cultivators to safeguard their rights".

Those who are for the amendment, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 4 do stand part of the Bill",

Those who are for Clause 4, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 4 was added to the Bill.

<u>CLAUSE 5</u>

MR.SPEAKER:- There are 2 Non-Official amendments to Clause 5 given notice by Sri Thanneeru Harish Rao

Clause -5

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the following in Sub Clause (3) in Clause 5:

"Surveyor is not entitled with power to sub-divide the survey number".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the following in Sub Clause (3) in Clause 5:

"Surveyor is not entitled with power to sub-divide the survey number".

"Those who are for the Non-official amendment, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"Amend the following in Sub-Clause (5) in Clause 5:

"Making appeal provision to the aggrieved party."

MR.SPEAKER:- The question is:

Amend the following in Sub-Clause (5) in Clause 5:

"Making appeal provision to the aggrieved party."

Those who are for the amendment, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 5 do stand part of the Bill",

Those who are for Clause 5, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 5 was added to the Bill.

CLAUSE 6

MR.SPEAKER:- There are 3 Non-Official amendments to Clause 6 given notice by Sri Thanneeru Harish Rao.

Clause-6:

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the following as Sub Clause (2) in Clause 6:

"Lands taken under the Urban Land Ceiling/ Act, 1976, should be excluded because the Urban Land Ceiling Act has been repealed. Amend as Tahsildar for regularization of Sada Bainama without fee".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the following as Sub Clause (2) in Clause 6:

"Lands taken under the Urban Land Ceiling/ Act, 1976, should be excluded because the Urban Land Ceiling Act has been repealed. Amend as Tahsildar for regularization of Sada Bainama without fee".

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"Delete the sub – clause (1) in Clause 6."

MR.SPEAKER:- The question is:

"Delete the sub – clause (1) in Clause 6."

Those who are for the amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Speaker Sir, I beg to move:

"Amend the following as sub clause (1) in Clause 6:

"To accept all the applications of Sada Bainamas received up to 9.12.2023 on which the Congress came into power"

MR.SPEAKER:- The question is:

Amend the following as sub clause (1) in Clause 6:

"To accept all the applications of Sada Bainamas received up to 9.12.2023 on which the Congress came into power"

Those who are for the amendment, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 6 do stand part of the Bill",

Those who are for Clause 6, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 6 was added to the Bill.

CLAUSE 7

MR.SPEAKER:- There is 1 Non-Official amendments to Clause 7 given notice by Sri Thanneeru Harish Rao.

Clause -7:

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the Sub Clause (2) in Clause 7:

"Prescribing the time limit."

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the Sub Clause (2) in Clause 7:

"Prescribing the time limit."

"Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 7 do stand part of the Bill",

Those who are for Clause 7, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 7 was added to the Bill.

CLAUSE 8

MR.SPEAKER:- There is One Non-Official amendments to Clause 8 given notice by Sri Thanneeru Harish Rao.

Clause -8

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

Amend the following as Sub Clause (2) in Clause 8:

"The record of rights is deemed to have been amended if no order is passed within the prescribed time."

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

Amend the following as Sub Clause (2) in Clause 8:

"The record of rights is deemed to have been amended if no order is passed within the prescribed time."

"Those who are for the Non-official amendment, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR.SPEAKER:-The question is:

"That Clause 8 do stand part of the Bill",

Those who are for Clause 8, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 8 was added to the Bill.

CLAUSE -9:

MR.SPEAKER:- There are no amendments to Clause 9 and they are before the House.

The question is that:

Those who are for Clause 9, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 9 was added to the Bill.

CLAUSE 10

MR.SPEAKER:- There are 2 Non Official amendments to Clause 10 given notice by Sri Thanneeru Harish Rao.

Clause -10

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the following as sub clause (4) in Clause 10:

"Carry forward the changes made in the Patttdar Passbook-cum-title Deed to the relevant records as well.

Incorporate a provision for issuing Duplicate Pattadar Passbook-cum-Title Deeds under Section 22 of the Act."

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Amend** the following as sub clause (4) in Clause 10:

"Carry forward the changes made in the Patttdar Passbook-cum-title Deed to the relevant records as well.

Incorporate a provision for issuing Duplicate Pattadar Passbook-cum-Title Deeds under Section 22 of the Act."

"Those who are for the Non-official amendment, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Speaker Sir, I beg to move:

"**Amend** the following as sub clause (1) in Clause 10:

"To revive Section 26 of ROR Act, 1971 and to issue Pass Book on the lines prior to 2014 to the unregistered cultivators who have purchased the lands and cultivating since 1948.

To amend Assignment Act and to provide land rights to the SC, ST, and BC Farmers who have purchased assigned lands upto 31.12.2017 possessing below five acres.

To reconcile the records and to register agriculture and non agriculture lands separately at the village level by appointing VROs and VRAs in every village since there are 1 crore 63 lakh acres of land."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

Amend the following as sub clause (1) in Clause 10:

"**To** revive Section 26 of ROR Act, 1971 and to issue Pass Book on the lines prior to 2014 to the unregistered cultivators who have purchased the lands and cultivating since 1948.

To amend Assignment Act and to provide land rights to the SC, ST, and BC Farmers who have purchased assigned lands upto 31.12.2017 possessing below five acres.

To reconcile the records and to register agriculture and non agriculture lands separately at the village level by appointing VROs and VRAs in every village since there are 1 crore 63 lakh acres of land.

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER:- The question is:

"That Clause 10 do stand part of the Bill",

Those who are for Clause 10, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 10 was added to the Bill.

CLAUSE -11-12

MR. SPEAKER :- There are no amendments to Clauses 11 and 12 and they are before the House.

The question is that:

Those who are for Clauses 11 and 12, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clauses 11 and 12 were added to the Bill.

CLAUSE 13

MR. SPEAKER:- There is 1 Non-Official amendments to Clause 13 given notice by Sri Thanneeru Harish Rao.

Clause -13

SRI THANNEERU HARISH RAO:- Speaker Sir, I beg to move:

"To amend Sub Clause (1) in Clause 13 as the same is contrary to Survey and Boundaries Act, 1923."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To amend Sub Clause (1) in Clause 13 as the same is contrary to Survey and Boundaries Act, 1923."

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER:- The question is:

"That Clause 13 do stand part of the Bill",

Those who are for Clause 13, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 13 was added to the Bill.

CLAUSE 14

MR. SPEAKER:- There are 2 Non-Official amendments to Clause 14 given notice by Sri Payal Shanker.

Clause -14:

SRI PAYAL SHANKER:- Speaker Sir, I beg to move:

"To **Delete** the proviso to Clause 14

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To Delete the proviso to Clause 14"

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"To Amend the Clause 14 to bring clarity in this Clause."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To Amend the Clause 14 to bring clarity in this Clause."

Those who are for the Non-official amendment, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER:- The question is:

"That Clause 14 do stand part of the Bill",

Those who are for Clause 14, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 14 was added to the Bill.

CLAUSE -15

MR. SPEAKER:- There are no amendments to Clause 15 and they are before the House.

The question is that:

Those who are for Clause 15, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 15 was added to the Bill.

CLAUSE 16

MR. SPEAKER:- There are 2 Non-Official amendments to Clause 16 given notice by Sri Payal Shanker.

Clause -16

SRI PAYAL SHANKER:- Speaker Sir, I beg to move:

"To **Substitute** the word "Commissioner" with "Collector" in Clause 16."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To Substitute the word "Commissioner" with "Collector" in Clause 16."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I beg to move:

"To amend the Clause 16 to bring clarity in this Clause."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To amend the Clause 16 to bring clarity in this Clause."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER:- The question is:

"That Clause 16 do stand part of the Bill",

Those who are for Clause 16, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 16 was added to the Bill.

CLAUSE -17 to 19

MR. SPEAKER:- There are no amendments to Clause 9 and they are before the House.

The question is that:

Those who are for Clauses 17 to 19, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clauses 17 to 19 were added to the Bill.

CLAUSE 20

MR.SPEAKER: There is 1 Non-Official amendments to Clause 20 given notice by Sri Akbaruddin Owiais.

Clause -20

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I beg to move:

"To Amend the following as sub clause (3) in Clause 20:

"Whoever being a public servant tampers with record of rights or passes an order which is fraudulent, in respect of lands belonging to State or Central Government land or Endowment or Wakf, shall be liable for the penalty of removal or dismissal from service, besides criminal proceedings under any other applicable laws."

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To Amend the following as sub clause (3) in Clause 20:

"Whoever being a public servant tampers with record of rights or pases an order which is fraudulent, in respect of lands belonging to State or Central Government land or Endowment or Wakf, shall be liable for the penalty of removal or dismissal from service, besides criminal proceedings under any other applicable laws."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER:- The question is:

"That Clause 20 do stand part of the Bill",

Those who are for Clause 20, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 20 was added to the Bill.

CLAUSE -21:

MR.SPEAKER:- There are no amendments to Clause 21 and they are before the House.

The question is that:

Those who are for Clause 21, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 21 was added to the Bill.

CLAUSE 22

MR. SPEAKER:- There is 1 Non-Official amendments to Clause 22 given notice by Sri Payal Shanker.

Clause -22"

SRI PAYAL SHANKER :- Speaker Sir, I beg to move:

"In Clause 22: "Not to make changes through GO's."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"In Clause 22: "Not to make changes through GO's."

Those who are for the Non-official amendment, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR. SPEAKER::-The question is:

"That Clause 22 do stand part of the Bill",

Those who are for Clause 22, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 22 was added to the Bill.

NEW CLAUSE

MR. SPEAKER:- There is 1 Non-Official amendments to incorporate New Clause given notice by Sri Kunamneni Sambasiva Rao.

New Clause:

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Speaker Sir, I beg to move:

"To register agricultural and non agricultural lands separately in the village by appointing VROs and VRAs.."

MR. SPEAKER:- Non Official Amendment moved. The question is:

"To register agricultural and non agricultural lands separately in the Village by appointing VROs and VRAs.."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

CAUSES 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clause1,Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I request the Minister for Revenue to move the Motion for passing the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024.

SRI PONGULETI SRINIVAS REDDY (MINISTER FOR REVENUE AND HOUSING, INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 be passed."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

మిస్టర్ స్పీకర్:- వాయిదా ప్రతిపాదనలు.

వాయిదా ప్రతిపాదనలు

1. శ్రీ తన్నీరు హరీష్‌రావు గారు మరియు ఇతరులు – హైద్రాబాదులో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి మరియు పాయల్ శంకర్ గార్లు – రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3. శ్రీ కూనంనేని సాంబశివరావు గారు – కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యావిధానం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

MR.SPEAKER:- Now the House stands adjourned to meet again on Saturday, the 21st December, 2024, at 10.A.M.

(The House then adjourned at 4.15. P.M. to meet again at 10.00 AM on Saturday, the 21st December, 2024.)

" Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."